


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక


news9telengana@gmail.com www.news9-india.com






సంపుటి : 19 | సంచిక : 176 | వెల : 4 | బుధవారం 11 జూన్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# మోడీ పాలనలో పేదరికం 11.28 శాతానికి తగ్గింది

- దేశంలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు
- నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనే
- పన్ను చెల్లింపుదారుల్లో 127 శాతం పెరుగుదల
- భారత రక్షణ వ్యవస్థ సత్తా ప్రపంచ దేశాలకు తెలిసింది
- విజయవాడలో మీడియాతో మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



విజయవాడ,జూన్10: దేశంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఏ పాలనలో 2013.-14లో పేదరికం 29.17 శాతం ఉండగా, 2022.-23 నాటికి 11.28 శాతానికి తగ్గి ఏకంగా 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. స్వతంత్ర భారతదేశంలో స్వర్ణయుగానికి అడుగులు పడి 11 ఏళ్లు పూర్తవుతోందని అన్నారు. 2014లో ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ


మిగతావి 2లో


# ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్



- మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు
- కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ
- కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సిఎం మంతనాలు
- పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,జూన్10: తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమ య్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుం టాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయం కు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు


మిగతావి 2లో




# నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

- మరోమారు కెసిఆర్‌తో హరీష్ సుదీర్ఘ మంతనాలు
- చర్చనీయంశాలపై ఇరువురు నేతల మల్లగుల్లాలు
- భారీ కాన్వాయ్‌తో కెసిఆర్ హాజరయ్యేలా ప్లాన్

/గజ్వేల్,జూన్10: కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా భారీగా జనసమీకరణతో రావాలని పార్టీలో చర్చించారు. కెసిఆర్ వెంట భారీ కాన్వాయ్‌తో వచ్చి హల్‌చల్ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇదిలావుంటే మాజీ మంత్రి


మిగతావి 2లో


# బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

- తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి
- రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ
- ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు
- ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి




హైదరాబాద్,జూన్10: తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని


మిగతావి 2లో


# అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

- ఈ మేరకు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలి
- మంత్రివర్గ ఉపసంఘం ఆదేశాలు



హైదరాబాద్,జూన్10: హైదరాబాద్‌ను అంతర్జాతీయ సినీ సిటీగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన సమగ్ర ప్రాజెక్టు రిపోర్టు డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను మంత్రివర్గ ఉపసంఘం ఆదేశించింది. నగరంలో మరింతగా సినీరంగం అభివృద్ధి చెందాలని ఆశించారు. ఇందుకు తగుచర్యలు అవసరమని అభిప్రాయ పడింది. సినీరంగంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి.శ్రీధర్ బాబుతో కూడిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. జాతీయ, అంతర్జాతీయ సినీ పరిశ్రమలను ఆకర్షించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని కేబినెట్ సబ్ కమిటీ- పేర్కొంది. సినిమా షూటింగ్‌లకు పోలీసు, ఫైర్, మున్సిపాలిటీ- తదితర శాఖల అనుమతులన్నీ సింగిల్ విండో పద్ధతిలో అందేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అనుమతులు పొందేందుకు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో


మిగతావి 2లో


# ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

- శాఖల మధ్య సమన్వయంతో ముందుకు సాగాలి
- హైదరాబాద్‌కు పేరు తెచ్చేలా బోనాల నిర్వహణ
- అధికారులతో మంత్రులు పొన్నం, కొండా సురేఖల సమీక్ష



హైదరాబాద్,జూన్10: నగరంలో ప్రసిద్ధి చెందిన ఆషాఢ పండుగ బోనాల ఉత్సవాలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో బోనాల ఉత్సవాలపై మంగళవారం అన్ని విభాగాల అధికారులతో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ల్‌ఉ సమీక్షించారు. బోనాల పండుగ కోసం ప్రభుత్వం రూ. 20 కోట్లు కేటాయించిందని మంత్రి తెలిపారు. ఎటు వంటి ఇబ్బంది లేకుండా గత ఏడాది బోనాల పండుగ జరుపుకున్నామని, ఒకటి రెండు చోట్ల ఇబ్బందులు తలెత్తాయని.. ఈ సారి ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించాలని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వీఐపీ మూమెంట్‌లో తొక్కిసలాటలు జరుగుతున్నాయని, అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు- చెప్పారు. జోగినీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. గతంలో జరిగిన దానికంటే ఇంకా మంచిగా బోనాల ఉత్సవాలు జరపాలని అనుకుంటున్నామని మంత్రి కొండా సురేఖ చెప్పారు. సరస్వతి పుష్కరాలు కూడా అద్భుతంగా నిర్వహించామని.. పక్క రాష్ట్రాల భక్తులు కూడా ఎంతో అభినందించారని అన్నారు. అధికారులు సమన్వయంతో ఉండి డ్యూటీ చేయాలని.. సంయమనం పాటించాలని కోరు తున్నామన్నారు. భక్తులతో దురుసుగా


మిగతావి 2లో




# హైకోర్టులో హరీష్ రావుకు ఊరట

- ఎన్నికల పిటిషన్‌ను కొట్టేసిన కోర్టు

హైదరాబాద్,జూన్10: హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై వేసిన ఎన్నికల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఎన్నికల అఫిడ విట్‌లో హరీశ్‌రావు సరైన వివరాలు ఇవ్వలేదని గతంలో చక్రధర్ గౌడ్ వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేటలో బీఆర్‌ఎస్ నుంచి హరీశ్‌రావు, కాంగ్రెస్ నుంచి హరికృష్ణ, బీఎస్పీ నుంచి చక్రధర్ గౌడ్ పోటీ చేశారు. అయితే ఈ ఎన్నికల్లో గెలిచిన హరీశ్‌రావు అఫిడవిట్‌లో పూర్తి సమాచారం వెల్లడించకుండా రహస్యంగా ఉంచారని చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు. తన కుమారుడి వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు.. దాన్ని కొట్టివేసింది. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై కాంగ్రెస్


మిగతావి 2లో


## పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను

# అవమానించిన అమిత్ షా

- జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమంలో పిసిసి చీఫ్



/హైదరాబాద్,జూన్10: పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించారని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి ప్రయత్నిస్తోందని ఆయన పేర్కొన్నారు. షాద్‌నగర్‌లో నిరసన కాలర్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగం పరిరక్షణే ధ్యేయంగా 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. దేశ సమగ్రతకు తూట్లు- పొడిచే విధంగా ప్రధాని, అమిత్ షాలు వ్యవహారిస్తున్నారని ఆయన మండిపడ్డారు. అధికారమే పరమావధిగా అధికారం లేకుంటే బ్రతకలేమన్న విధంగా బిజెపి నేతలు వ్యవహారిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ స్వలాభం కోసం బిజెపి నేతలు కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని విచ్చినం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దేశ విచ్చిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకు ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పిలుపు మేరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్టు- ఆయన తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉండి కూడా చేసిన అభివృద్ధి గురించి చెప్పుకోలేని స్థితిలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. 400 సీట్లు- వస్తాయని నమ్మి బలికిన బిజెపి నేతలకు ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెపారని అయినా వారిలో మార్పు రాలేదని ఆయన ఎద్దేవా చేశారు. పిసిసి కార్యవర్గంలో 70 శాతం మేరకు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చోటు- కల్పించి సామాజిక న్యాయానికి, మహిళలకు పెద్దపీట వేశామన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## అంతర్జాతీయ సినీ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. థియేటర్లలో తినుబండారాల ధరలను నియంత్రించాలని అధికారులకు ఉపముఖ్య మంత్రి, మంత్రులు స్పష్టం చేశారు. అధిక ధరలకు విక్రయించడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫిలిం డెవలప్మె ంట్ కార్పొరేషన్‌కు గతంలో ప్రభుత్వం కేటాయి ంచిన 50 ఎకరాల్లో ప్రస్తుతం నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలపాలని కేబినెట్ సబ్ కమిటీ- ఆదేశించింది. సినీ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీపై ఏర్పాటు చేసిన కమిటీని తదుపరి సమావేశానికి పిలిపించాలని తెలిపారు. ఈనెల 14న గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ- సీఎం దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు, కమిషనర్ హరీష్, డైరెక్టర్ కిశోర్ బాబు, హోం శాఖ ప్రత్యేక సీఎస్ రవి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులో హరీష్ రావుకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ, రేవంత్ రెడ్డి కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితవుపలికారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిసారించాలని సూచించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని.. ప్రజాక్షేత్రం లో కాంగ్రెస్ నయవంచనను ఎండగట్టి తీరుతామని హెచ్చరిం చారు. ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

## బస్ పాస్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలి

**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు**

**హైదరాబాద్,జూన్10:** సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపును వెంటనే ఉపసంహరించు కోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాస్ రావు, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆర్‌టిసి సంస్థ సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20 శాతం పెంపు వల్ల పేద ప్రజలపై పెను భారం పడుతుందని తక్కలపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసి బస్ పాస్ చార్జీలు పెంచి ఒక్కో ప్రయాణికుడిపై ప్రతి నెల రూ. 200 వందల నుంచి రూ. 300 భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌టిసి బస్సుల్లో పేద మధ్య తరగతి ప్రజలు మాత్రమే ప్రయాణి స్తారని వారికి రాయితీలను ఇవ్వాల్సింది పోయి వారిపై భారం పెంచేలా చార్జీలు పెంచారని విమర్శించారు. కార్పొ రేట్లకు రాయితీలు ఇస్తూ ప్రజలపై చార్జీల భారం మోపుతు న్నరని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచితంగా ఆర్‌టిసి బస్సుల్లో కోట్లాది మందికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పుకుంటూ ఆర్‌టిసిపై జీవన ప్రయాణం కొనసాగించే వారికి ఆర్థిక భారం మోపుతూ చార్జీలు పెంచిందని అన్నారు. చార్జీల పెంపుపై ప్రభుత్వం, ఆర్‌టిసి సంస్థ పునరాలోచించాలని, పెంచిన చార్జీలను తగ్గించాలని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఆర్‌టిసిలో విద్యార్థులకు ఉచిత బస్ పాసులు ఇవ్వాలని శ్రీనివాస్ రావు, మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

## 14న గద్దర్ అవార్డుల వేడుక

**- ముస్తాబవుతున్న హైటెక్స్ వేదిక**

**హైదరాబాద్,జూన్10:** జూన్ 14న గద్దర్ అవార్డుల వేడుకను అంగరంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దాదాపు కొంత విరామం తరువాత ప్రభుత్వ అందిస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు అందుకో నుండడం పట్ల అవార్డుల విజేత లు, తెలుగు సినిమా ప్రముఖులు, తెలుగు సినిమా ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రతిభను గుర్తించి తగు రీతిలో సత్కరించబోతున్న తెలంగాణ ప్రభుత్వం మీద ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ఈ వేడుకను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి వెంకటరెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు అత్యంత ఘనంగా జరిపించడానికి తగు ఏర్పాట్లు- చేయిస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకకు తెలుగు తారాలోకమంతా తరలి రాబోతు న్నారు. కొంత విరామం తరువాత సినిమా నటీనటులను, సాంకేతిక నిపుణుల ప్రతిభను ప్రోత్సాహించే సంప్రదాయ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్‌ను ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు వాటిలో నటించి ఉత్తమ ప్రతిభను చూపిన నటీనటులకు, సాంకేతిక నిపుణులతో పాటు- 2014 జూన్ నుండి 2024 డిసెంబర్ 31 వరకు సెన్సారు జరుపుకున్న చిత్రాల్లో కూడా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ఇందులో భాగంగా అవార్డ్ ఇవ్వనున్నారు.

## ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు. ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు- తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుధీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు- తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు- తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు- సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు- జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు-.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు- కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు- సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు- కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

## మోడీ పాలనలో పేదరికం 11.28 శాతానికి తగ్గింది

(మొదటి పేజీ తరువాయి)

బాధ్యతలు చేపట్టిన తర్వాత దేశంలోని అన్ని రంగాల్లో సమాన అభివృద్ధికి బాటలు పడ్డాయని తెలిపారు. కేంద్రంలోని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలన 11 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా విజయవాడలో మంగళవారం జరిగిన సమావేశంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఈ 11 ఏళ్లలో మోడీ నేతృత్వంలో జరిగిన పురోగతి కారణంగా జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించామని పేర్కొన్నారు. **నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనే...** ప్రణాళికా సంఘం స్థానంలో నీతి ఆయోగ్‌ను తీసుకొచ్చి రాష్ట్రాల సమస్యలకు శాస్త్రీయమైన పరిష్కారం అందించేందుకు సమగ్రమైన వ్యవస్థతో నీతి ఆయోగ్ రూపకల్పన మోడీ ఆలోచనేనని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశంలో పన్నుల వ్యవస్థలో సంస్కరణల విషయంలో మోడీ ప్రత్యేక చొరవ తీసుకున్నారని గుర్తు చేశారు. అందుకే 2014కు ముందు 32 శాతంగా ఉన్న రాష్ట్రాల పన్నుల వాటాను 42 శాతానికి పెంచిన ఘనత కేంద్రంలోని ఎన్డీయే సర్కారుదేనని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం నల్లధనంపై యుద్ధం ప్రకటించి, దీనిలో భాగంగా పెద్ద నోట్ల రద్దు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలిపారు. 2014లో 6.91 కోట్ల మంది పన్ను చెల్లిస్తుండగా, 2024-.25 నాటికి ఈ సంఖ్య 15.66 కోట్లకు పెరగడంతో పాటు మంది పన్ను చెల్లిస్తున్న వారి సంఖ్య 127 శాతం పెరిగిందని వెల్లడించారు. పీఎం కిసాన్ పథకం ప్రారంభించినప్పటి నుంచి 11 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.3.7 లక్షల కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో 19వ విడత కిసాన్ సమ్మాన్ నిధి కింద 9.8 కోట్ల మంది రైతులకు రూ.22 వేల కోట్ల నిధులు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏకంగా 3,310 లక్షల టన్నులకు పెరిగిందని చెప్పారు. **ప్రపంచ దేశాలకు రక్షణ రంగంలో మన సత్తా చాటాం...** దేశ భద్రతకు మోడీ నేతృత్వంలో అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు శత్రుదేశాలతో పాటు, ప్రపంచ దేశాలకు రక్షణ రంగంలో మన సత్తాను చాటిచెప్పే విధంగా అభివృద్ధి చెందామని వివరించారు. 2016లో ఉరి క్యాంప్‌పై ఉగ్రదాడి జరిగిన తర్వాత మన సైన్యం పాక్ ఆక్రమిత కశ్మీర్ లోకి ప్రవేశించి సర్జికల్ స్ట్రయిక్స్ చేసి, పాక్‌కు ముచ్చెమటలు పట్టించిందని తెలిపారు. 2019లో పుల్వామా దాడికి ప్రతీకారంగా బాలాకోట్లో ఎయిర్ స్ట్రైక్ చేసి, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసిన సంగతి వెల్లడించారు. **ఆయుష్మాన్ భారత్ పథకంలో నాణ్యమైన వైద్య సేవలు** ఆయుష్మాన్ భారత్ పథకం కింద దేశంలోని 50 కోట్ల మంది పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని కిషన్‌రెడ్డి అన్నారు. 75 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ 'ఆయుష్మాన్ భారత్' పథకం పరిధిలోకి తీసుకొచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించాలని ప్రధానమంత్రి సంకల్పించారని చెప్పారు. దేశంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు, మరుగుదొడ్లు నిర్మించేందుకు, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ.95 వేల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. ఆడపిల్లల సంఖ్యను పెంచి వారికి విద్యను చేరువ చేయాలనే సంకల్పంతో 'బేటీ బచావో-బేటీ పఢావో' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని స్పష్టం చేశారు. ఇంకా ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలను మోడీ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు.

## నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్ రావు మరోసారి కెసిఆర్‌తో భేటీఅయ్యారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్, హరీశ్ రావు మధ్య కాళేశ్వరం కమిషన్ విచారణ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగింది. కాళేశ్వరం కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో ఇద్దరు నేతలు విచారణ అంశంపై చర్చించారు. బలప్రదర్శన ఏర్పాట్లపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్‌కి ఇచ్చేందుకు ఇప్పటికే కేసీఆర్ నివేదిక సిద్ధం చేశారు. అయితే హరీష్ రావును కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నల ఆధారంగా మరో నివేదిక కూడా సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. హరీష్ రావుతో పాటు- ఫామ్‌హౌస్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కూడా ఉన్నారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు హాజరయ్యారు. విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీశ్ రావు.. కేసీఆర్‌తో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ తీరుపై కేసీఆర్‌కు వివరించారు. వీరి భేటీ సుమారు 5 గంటల పాటు సాగింది. మంగళవారం మరోసారి హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు బుధవారం కేసీఆర్ హాజరుకావాల్సి ఉండడంతో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. విచారణ సందర్భంగా కమిషన్‌కు అందించాల్సిన డాక్యుమెంట్స్ ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరయ్యేందుకు కేసీఆర్ వెళ్లే సమయంలో ఆయనకు మద్దతుగా భారీ సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే ప్రణాళికలు రూపొందించినట్లు- సమాచారం. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డితో పాటు- చుట్టుపక్కల జిల్లాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగడం.. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో గతేడాది రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. ఇప్పటికే ఈటెల, హరీష్‌లతో విచారణ ముగిసింది.

## బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేశామని తెలిపారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్ అన్నారు. తెలంగాణకు వచ్చే పెట్టు-బడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్టర్బ్ చేయొద్దు. భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో పెట్టు-బడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

## రాహుల్ ఆశయాలను అనుసరిస్తున్న రేవంత్

**● ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**

**హైదరాబాద్,జూన్10:** కాంగ్రెస్ పార్టీలో హామీలు ఉండవని.. పనిచేసే వారికే పదవులు దక్కుతాయని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. అలాగే రాహుల్ విధానాలకు అనుగుణంగా సిఎం రేవంత్ పనితీరు ఉందన్నారు. ఆయన ఆలోచనలు ముందుకు తీసుకుని వెళు తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. హిమాయత్‌నగర్‌లో రూ.60లక్షలతో రోడ్డు పనులను దానం ప్రారంభించారు. అనంతరం ఆదర్శ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో 150 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. సామాజిక న్యాయం పాటిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ, బీసీలకు ప్రాధాన్యం కల్పించారు.

## ఆషాఢ బోనాలకు 20 కోట్లు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ దర్శనం చేయించాలన్నారు. గత ఏడాది బోనాల సమయంలో పొన్నం ప్రభాకర్ వీడియో వైరల్ అయిందని.. ఈసారి ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎవరి డ్యూటీ వారు సక్రమంగా చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి తొలి బోనంతో బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. గోల్కొండ జాతర, బల్కంపేట ఎల్లమ్మ తల్లి వార్షిక కల్యాణోత్సవం, లష్కర్, లాల్ దర్వాజ బోనాలు, అమ్మవారి అంబారి ఊరేగింపు, రంగం కార్యక్రమాలు అన్ని సక్రమంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ రెడీ చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈసారి బోనాలకు ప్రభుత్వం రూ. 20 కోట్లు- విడుదల చేసింద న్నారు. నూతన దేవాలయాలు యాడ్ అయ్యాయి కాబట్టి ఇంకో 10 శాతం ఫండ్స్ రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎండోన్మెంట్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్ చెక్కులు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్యూటీ లా కాకుండా ప్రతి ఒక్కరు అమ్మవారి ఆజ్ఞతో సేవ చేస్తున్నామని అనుకోవాలన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం జరగాలని కోరుకుంటు-న్నట్లు- మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ ఏడాది తొలి బోనం జూన్ 26న చారిత్రాత్మక గోల్కొండ కోటలో ప్రారంభం కానుందని మంత్రి పొన్నం ప్రభా కర్ వెల్లడించారు. తర్వాత వరుసగా బల్కంపేట ఎల్లమ్మ, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనా లు జరగనున్నాయి. బోనాల పండుగను రాష్ట్ర గౌరవానికి మారు పేరుగా మార్చేం దుకు ప్రభుత్వం ఇప్పటికే రూ. 20 కోట్లు- కేటాయించింది. పండుగకు ముందు దేవాలయాల అభివృ ద్ధికి ఇవ్వబోయే చెక్కులను రెవెన్యూ మరియు ఎండోమెంట్స్ శాఖలు సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ, బల్కంపేట ఎల్లమ్మ ఉత్సవాలపై 'ప్లాన్ ఆఫ్ యాక్షన్' సిద్ధం చేయాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వా దంతో బోనాల పండుగ విజయవంతంగా జరిగితే, ఇది హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకొస్తుంది అని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. అందరూ బాధ్యతగా తమ పనిని నిర్వహించి, నృత్యాలు, ఊరేగింపులు, సంప్రదాయ వేడుకలతో బోనాలను ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.

## విపత్తు నిర్వహణ హైడ్రాకు అప్పగింత

**హైదరాబాద్,జూన్10:** విపత్తు నిర్వహణ అంతా ఒకే గొడుగు కింద ఉండాలని ప్రభుత్వం ఆదేశించిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. వర్షాకాలం అత్యవసర బాధ్యతల అప్పగింతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు.

# హిందూ ధర్మాన్ని, సంస్కృతిని, సమాజాన్ని సంరక్షించిన వీరుడు చత్రపతి శివాజీ





-చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం
-రోజున హిందూ సామ్రాజ్య దినోత్సవం...
-నేటి దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న
-అనేకమంది నాయకులకు శివాజీయే ఆదర్శం
-ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస
-ప్రముక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి

**కరీంనగర్, జూన్ 10** హిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని , హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగన్యుడిగా పేరు గాంచిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని, క్షత్రియ రాజులందరికీ అధిపతిగా శివాజీ నీ కీర్తించారని , ఆ క్రమంలోనే చత్రపతి బిరుదులు ప్రధానం చేశారని , చక్రవర్తి అయిన శివాజీ మహారాజ్ పట్టాభి శక్తుడైన జేష్ఠ శుద్ధ త్రయోదశి నాడు హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముక్ జిన్నా సత్యనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరీంనగర్ నగర శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవన్లో హిందూ సామ్రాజ్య దినోత్సవం ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య వక్త హాజరైన ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక దినోత్సవాన్ని హిందూ సామ్రాజ్య దినోత్సవం గా ఎందుకు జరుపుకుంటున్నామో తెలుసుకోవాలంటే ప్రతి ఒక్కరికి శివాజీ పట్టాభిషేకానికి ముందు, తర్వాత చరిత్ర తెలియాలన్నారు. మొగలులు, నిజాములు, ఆదిల్ షా ల పాలన లో భారతీయులు , ప్రత్యేకించి హిందువులు మహిళల అత్యాచారాలు, భయంకరమైన ఊచకోతలను, విధ్వంసాలను చవిచూశారని తెలిపారు. బలవంతపు మతమార్పిడులు, వనరుల దోపి డి , భూముల ఆక్రమణ, దేవాలయాల ధ్వంసం , సాంస్కృతిక స్థలాల విధ్వంసం, ఇస్లామిక్ షారియా చట్టం అమలు అప్పటి భారత దేశంలో ఎక్కడ చూసినా సర్వసాధారణ మై పోయిన దృశ్యాలేనన్నారు. భారతదేశంలోని అత్యధిక భూభాగం దురాక్రమణదారుల చేతిలోకి వెళ్లిపోయి , హిందువులు సమస్తం కోల్పోయిన సందర్భమది . తమ సామర్థ్యం, తమ బలం , తమ ధర్మ మార్గం అన్నింటి పైన నమ్మకం కోల్పోయిన హిందువులలో ఆత్మస్థైర్యాన్ని నింపిన ఏకైక నాయకుడు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. హిందూ అస్తిత్వం తుడిచిపెట్టుకుపోతుందన్న దశలో శివాజీ నేతృత్వంలో మరాఠా సామ్రాజ్యం నిలబడిందన్నారు. బలమైన శత్రువులను సైతం ఓడించి హిందువు నిలబడగలడు చత్రపతిగా సామ్రాజ్యాన్ని , పరిపాలించగలడు అని శివాజీ నిరూపించారని తెలిపారు. ముస్లిం దురాక్రమణదారుల పాలనను అంతం చేసి , హిందూ సామ్రాజ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా శివాజీ మహారాజ్ స్థాపించిన సామ్రాజ్యపు లక్ష్యం కొనసాగిందన్నారు. భారత చరిత్రను ఇస్లామికరించే ప్రయత్నాన్ని తిరగరాసింది శివాజీ యే న న్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ హిందువుల ఆత్మగౌరావా న్ని, సంస్కృతిని పునరుద్ధరించారని తెలిపారు. ఏ దేశం నుంచైనా దాని సాంస్కృతిని, ధర్మాన్ని తొలగించడం సాధ్యం కాదని , ఆత్మగౌరవాన్ని తొలగించడం అసాధ్యమన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ మనకు నేర్పింది ఏమిటంటే. విదేశీ దురాక్రమ దారులు మన ఆత్మగౌరం మీద దాడి చేస్తే మనం కచ్చితంగా స్పందించాలి. బానిసత్వపు సంకెళ్లను తుడిచివేయాలి, మన ఆత్మ గౌరవాన్ని పునరుద్ధరించుకోవాలి. అందుకే శివాజీ మహారాజ్ మనకు ఆదర్శం, హిందూ ధర్మాన్ని పరిరక్షించడానికి తను చేసిన కృషి వల్లనే ఆయన మనకు ఎప్పుడూ గుర్తుండిపోతారని తెలిపారు. శివాజీ అంటే పరాక్రమం, వీరత్వం, యోజన, ధర్మబద్ధ పరిపాలన, సాహసం , దైర్యం, శక్తి , బుద్ధి, అసాధారణ నాయకత్వమన్నారు. శివాజీ తను జీవించి ఉన్న కాలం లోని అనేకమంది వీరులకు సాటి రాజులకు ప్రేరణ, అది నేటికీ కూడా అనేక దేశాల వారికి శివాజీ ఆదర్శం, అది వియత్నాం లాంటి దేశాలకు కావచ్చు లేదా ఇజ్రాయిల్ లాంటి దేశాలకు కావచ్చు అన్నారు. శివాజీ గొప్ప శిష్యుడుగా కూడా కనబడతారని, అతనికి మొదటి గురువు తన తల్లి అయిన జిజియా మాత, శారీరక రాజకీయ యుక్తులను నేర్చుకున్నవి దాదాబాయి కొండదేవ్ దగ్గర, ఆధ్యాత్మిక మైన విషయాలను సమర్థరామదాసు, భక్తతుకారం వద్ద నేర్చుకొని తన దైన శైలిలో హిందూ ధర్మానికి కొత్త జీవాన్ని ఇచ్చిన మహోన్నత వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. కష్టపడి రాజ్యాన్ని కేవలం ఒక ధర్మకర్తగా కాషాయ ధ్వజానికి ప్రతినిధిగా పరిపాలన కొనసాగించి తనకంటూ ఏమి ఆలోచించని స్వార్థం లేని గొప్ప మహా నాయకుడు చత్రపతి శివాజీ. అని సంపాదించుకున్న స్వరాజ్యాన్ని తన గురువైన సమర్ధ రామదాసు చరనాల వద్ద తృణప్రాయంగా సమర్పించిన గొప్ప త్యాగమూర్తి శివాజీ అన్నారు . ప్రధానంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రతి ఏటా జరిపే ఆరు విశిష్ట పండుగలలో హిందూ సామ్రాజ్య దినోత్సవం కూడా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు..ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పారా ఒలింపిక్ పతక విజేత జాతీయ అవార్డు గ్రహీత వన్నెల అంజనా రెడ్డి మాట్లాడుతూ నేటి దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్న అనేకమంది నాయకులకు శివాజీయే ఆదర్శమని, మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ వెనుక శివాజీ యుద్ధ రణ తంత్రమే దాగి ఉందన్నారు. ఈ ప్రోగ్రాం లో రాష్ట్రియ స్వయంసేవక్ సంఘ కరినగర్ విభాగ్ సహా సంఘచాలకులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, జిల్లా సంఘచాలక్. సిఏ దుర్శెట్టి నిరంజనాచారి, నగర కార్యవాహ చామ మహేశ్వర్ మరియు ఇతర కార్యకర్తలు, నగర పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# హొటళ్లు, రెస్టారెంట్లలో ఉచితంగా స్వచ్ఛమైన మంచి నీళ్లు ఇవ్వాలి

## జేసీ ని కలిసిన ఏపీ సిఆర్పిఓ ప్రతినిధులు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి :**-పల్నాడు జిల్లాలోని స్వీట్స్ షాపులు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హొటళ్లు, మరియు రెస్టారెంట్లలో ఆహార నాణ్యత, శుభ్రత, మరియు చట్ట విధుల పాటింపు లోపాలపై ఏంజెల్ ఫ్రైడ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు పిల్లి యజ్ఞనారాయణ మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కట్టెపోగు కిరణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగెండ్ల వెంకటేశ్వర్లు మంగళవారం జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. స్వీట్స్ మరియు చిరుతిండి పాకెట్లపై తయారీ తేదీ, గడువు ముగింపు తేదీలు పొందుపరచకుండా, లేదా గడువు ముగిసిన తేదీలను తొలగించి విక్రయిస్తున్నట్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో రంగులు, రసాయనాలు, టేస్టింగ్ సాల్ట్లను ఉపయోగించడంతో పాటు, నిల్వ చేసిన మాంసాన్ని వినియోగిస్తున్నారని, అనుమతి లేకుండా వాటర్ ప్లాంట్లను నడుపుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా హొటళ్లు మరియు రెస్టారెంట్లలో ఉచితంగా శుభ్రమైన తాగునీరు అందించాల్సి ఉండగా, ఈ నిబంధనను పాటించకుండా, వినియోగదారులను బలవంతంగా నీటి బాటిళు కొనుగోలు చేయించి లాభాలు ఆర్జిస్తున్నారని తెలిపారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్లకు బదులుగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను ఉపయోగిస్తుండటం వల్ల గ్యాస్ సరఫరాపై ప్రభావం పడుతోందని ఫిర్యాదులో వివరించారు. వినతిపత్రం స్వీకరించిన జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, హొటళ్లు, రెస్టారెంట్లలో స్వచ్ఛమైన తాగునీరు ఉచితంగా అందించేలా చర్యలు తీసుకుంటామని, అనుమతి లేని మినరల్ వాటర్ ప్లాంట్లను గుర్తించి వాటిపై కూడా తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సంస్థ ప్రతినిధులు కోరారు.

# కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్



**హైదరాబాద్, జూన్ 10, :** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుకు గుంటూరు జిల్లాలోని మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం ఆయన్ను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఏపీ రాజధాని అమరావతిని కించపరిచారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీస్ స్టేషన్లో ఆయనపై కేసు జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను జాతీయ డీజీపీకి ఎన్సీడబ్ల్యూ చైర్పర్సన్ విజయ రహత్కర్ లేఖ రాశారు. ఈ వ్యవహారంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.అసలేం జరిగిందంటే. .ఓ టీవీ ఛానల్లో నిర్వహించిన చర్చ సందర్భంగా అమరావతి రాజధానిపై జర్నలిస్టు కృష్ణంరాజు అసభ్య వ్యాఖ్యలు చేశారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలతో ఏపీవ్యాప్తంగా నిరసనలు చెలరేగాయి. ఈ క్రమంలో రాజధాని ఏపీ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డైరెక్టర్ కంభంపాటి కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు ఏపీ పోలీసులు కేసు కృష్ణంరాజు, సాక్షి టీవీ యాజమాన్యంపైనా కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం హైదరాబాద్ జర్నలిస్ట్ కాలనీలోని కొమ్మినేని నివాసానికి వెళ్లి ఆయన్ను ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఆస్ట్రియా స్కూల్లో కాల్పులు.. 8 మంది మృతి



**వియన్నా:** ఆస్ట్రియాలోని గ్రాజ్ సిటీలో ఉన్న లెండ్ ప్రాంతంలోని స్కూల్లో షూటింగ్ ఘటన చోటుచేసు కున్నది. ఆ కాల్పుల్లో ఎనిమిది మంది మృతిచెందారు. షూటింగ్ ఘటనకు ధీటుగా పోలీసులు స్పందిస్తున్నారు. ఆ ప్రాంతాన్ని సీజ్ చేశారు. బాధితుల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. కాల్పుల్లో అనేక మంది గాయపడ్డారు. దీంట్లో విద్యార్థులు, టీచర్లు ఉన్నట్లు కూడా తెలిసింది. ఓ వీధిలో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ మొదలు పెట్టారు. ఆ ప్రాంతంలో సెకండరీ స్కూల్ ఉన్నట్లు తెలుస్తోంది. అధికారులు దీనిపై పూర్తి వివరణ ఇవ్వలేదు.

## బాలికల నమోదు లక్ష్యంగా గ్రామాల్లో కొనసాగుతున్న బడిబాట




**బొంరాస్ పేట/కొడంగల్, జూన్ 10:** ప్రభుత్వ పాఠశాలలో బాలికల నమోదు లక్ష్యంగా గ్రామ గ్రామాన పర్యటిస్తుస్తూ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వికారాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయులు తిరుమలేశ్ తెలిపారు. మంగళవారం పట్టణ పరిధిలో బడిబాట కార్యక్రమంలో భాగంగా వినూత్నంగా పప్పెట్ షో ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సాయంత్రం రాగిజావ అందిస్తున్నామని తెలిపారు. భోజన సదుపాయంతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, నోట్ బుక్స్ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా అన్నింటా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉండటంవల్ల నాణ్యమైన విద్యాబోధన అందుకోవచ్చని తెలిపారు. విశాలమైన తరగతి గదులు, క్రీడా మైదానాలతోపాటు క్రీడా వస్తువులు, ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణం ఉంటుందని అన్నారు. కాబట్టి విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే చిన్నారులకు భవిష్యత్తును అందించాలని కోరారు.

## ప్రజాసంఘాల నాయకుల అరెస్టుపై దుద్యాలలో సీఐటీయూ నిరసన



**బొంరాస్ పేట, జూన్ 10 :** దళిత నాయకుల అరెస్టుపై వికారాబాద్ జిల్లా దుద్యాల మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బస్సు చంద్రయ్య నిరసన తెలిపారు. తాండూర్ మండలం బెల్కటూర్ గ్రామంలో దళిత యువకుడి పెండ్లి ఊరేగింపు అడ్డుకుని కులం పేరుతో దూషించారని, వారిని అరెస్టు చేయాలని తాండూరు డీఎస్పీ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దళిత సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి తాండూరు డీఎస్పీ అగ్రకుల పెత్తందారుల కొమ్ముకాస్తున్నారని బస్సు చంద్రయ్య విమర్శించారు. డీఎస్పీపై చర్యలు తీసుకోవాలని.. వెంటనే ఆయన్ను సస్పెండ్ చేసి, దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సొంత గ్రామంలో దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం, దళితులు పెళ్లి చేసుకొని బారాత్ నిర్వహిస్తున్న సమయంలో అగ్ర కులస్తులు అడ్డుకోవడం చాలా దుర్మార్గమని మండిపడ్డారు. నిందితులను అరెస్టు చేసేవిధంగా జిల్లా ఎస్పీకి ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ను డిమాండ్ చేశారు.

## రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో రష్యా దాడి



**కీవ్:** ఉక్రెయిన్పై మంగళవారం రష్యా దాడ చేసింది. రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో అటాక్ చేసింది. కీవ్లోని రెసిడెన్షియల్ ప్రాంతాలతో పాటు ఒడిసా నగరంలోని మెటర్నిటీ ఆస్పత్రిని టార్గెట్ చేశారు. రష్యా తన అటాక్ సమయంలో 315 షాహిద్ టైప్ యూఏవీలను, డెకాయ్ డ్రోన్లు, రెండు కేఎన్-23 బాలిస్టిక్ మిస్సైళ్లు, అయిదు ఇస్కాండర్ కే క్రూయిజ్ మిస్సై ళ్లను వాడింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్నే ప్రధానంగా టార్గెట్ చేశారు. అటాక్ తర్వాత అనేక జిల్లాల్లో ఎమర్జెన్సీ సర్వీసులు నిర్వహిస్తున్నామని కీవ్ మేయర్ విటాలీ క్లిచ్కో తెలిపారు.మంగళవారం ఉదయం కీవ్ అధికారులు స్థానిక ప్రజలకు వార్నింగ్ ఇచ్చారు. ఒడిసా పట్టణంపై కూడా మంగళవారం భీకర దాడులు జరిగాయి. రష్యాకు చెందిన వైమానిక టార్గెట్లను నిర్వీర్యం చేశామని, 322 టార్గెట్లలో 284 కూల్చినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొన్నది.

## జీవామృతం వాడితే తక్కువ ఖర్చుతో అధిక పంటల దిగుబడి : వ్యవసాయ శాస్త్రవేత్తలు

**రామాయంపేట, జూన్ 10 :** రైతులు వ్యవసాయంలో ఆధునిక పరిజానాన్ని అలవర్చుకోవాలని వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు డా. ప్రతాప్‌రెడ్డి, డా.భాస్కర్, డా.గౌతమిలు పేర్కొన్నారు. మంగళవారం రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామానికి విచ్చేసిన కృషి విజాన కేంద్రం తునికి శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ పంటల దిగుబడిపై అవగాహన చేపట్టారు.రైతులు ముందుగా తన వ్యవసాయ పొలాన్ని దుక్కి దున్ని సారవంతం చేసి జీవన ఎరువులైన పచ్చిరొట్ట, జీలుగ, జనుము విత్తనాలను విత్తుకోవాలన్నారు శాస్త్రవేత్తలు.వ్యవసాయశాఖ అనంతరం విత్తనాలు కొనే ముందు జాగ్రత్తలు వహించాలన్నారు. అనంతరం శాస్త్రవేత్తలు కేంద్రప్రభుత్వం రైతుల కోసం నూతన పద్ధతులను ప్రవేశ పెట్టిందని వాటిని రైతులకు వివరించారు. వ్యవసాయశాఖ డివిజన్ ఇంచార్జి సహాయ సంచాలకులు రాజ్‌నారాయణ, అంతర్జాతీయ సంస్థ ప్రతినిధులు మధు మంజరి, ఏఈవోలు ప్రవీణ్, సాయికృష్ణ కోనాపూర్ రైతులు కరికె విద్యాసాగర్, మామిడి సిద్దిరాములు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రానున్న మూడు రోజులు తీవ్ర వేడి గాలులు

# ఢిల్లీకి ఐఎండీ రెడ్ అలర్ట్



**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ కి వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న మూడు రోజులు రాజధానిలో ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపింది. గురువారం వరకూ వేడిగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని హెచ్చరించింది. ఉష్ణోగ్రతలు 44 నుంచి 45 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. అయితే, సాయంత్రం సమయంలో వాతావరణం చల్లబడుతుందని తెలిపింది. వారాంతంలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది.కాగా, సోమవారం ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. సఫ్దర్‌జంగ్‌లో 43.4 డిగ్రీల సెల్సియస్, పాలెంలో 44.3 డిగ్రీల సెల్సియస్, లోధి రోడ్డులో 43.3 డిగ్రీల సెల్సియస్, రిడ్జ్‌లో 44.9 డిగ్రీలు, అయా నగర్‌లో 45.3 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో నిన్న రాజధానిలో ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# కేటీఆర్ నివాసంలో రావుల చంద్రశేఖర్ రెడ్డి బర్త్ డే వేడుకలు



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ రావుల చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు బంజారాహిల్స్ నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేటీఆర్ నివాసంలో రావుల చంద్రశేఖర్ రెడ్డి బర్త్ డే కేక్ కట్ చేశారు. అనంతరం రావులకు కేటీఆర్ బర్త్ డే విషెష్ చెప్పారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆయురారోగ్యాలతో ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్కూటీని ఢీ కొట్టిన లారీ




**పెద్దపల్లి** ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థినిలు గాయప డిన సంఘటన పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. మంగళవారం పెద్దపల్లికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని ఓమసియా, భోజన్నపేటకు చెందిన విద్యార్థిని అక్షయ స్కూటీపై ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్తుండగా లారీ ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థినిలు గాయపడగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స ప్రారంభించారు.


## కంపెనీని తొలగించాలి.. గ్రామస్తుల ధర్నా



**ధారూర్, జూన్10:** దోర్నాల గ్రామ సమీపంలో సీడ్స్ కంపెనీని వెంటనే తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. 2014 సంవత్సరంలో ప్రారంభమైన ఈ కంపెనీ నుంచి వెలువడే దుర్వాసన వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా దీనిపై జిల్లా అదికారుల దృష్టికి తీసుకెళ్లామని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గత రాత్రి సమయంలో సీడ్స్ కంపెనీ నుంచి దుర్వాసన రావడంతో పశువుల కళేబరాలు తీసుకుని వస్తున్నారన్న సమాచారం తెలుసుకుని దోర్నాల గ్రామ ప్రజలు వాహనాలను అడ్డుకొని గ్రామంలోకి తీసుకునివచ్చారు.రాత్రి నుంచి వాహనాలను వదిలిపెట్టకుండా ఉదయం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఇవాళ వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు తహశీల్దార్ సాజిదాబేగం ఘటనా స్థలానికి చేరుకుని గ్రామ ప్రజలతో మాట్లాడే ప్రయత్నం చేశారు. అయితే వెంటనే ఆ సీడ్స్ కంపెనీని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# రాజస్థాన్‌లో విషాదం..

## నదిలో మునిగి ఎనిమిది మంది మృతి



**రాజస్థాన్** విషాదం చోటు చేసుకుంది. టోంక్ జిల్లాలోని బనసా నది లో ఈతకు వెళ్లి ఎనిమిది మంది యువత ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురిని స్థానికులు రక్షించారు.టోంక్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వికాస్ సంగ్వాన్ తెలిపిన వివరాల ప్రకారం.. 25 నుంచి 30 ఏండ్ల మధ్య వయసున్న 11 మంది యువత మంగళవారం ఈత కొట్టేందుకు బనసా నదికి వెళ్లారు. అక్కడ నదిలోకి దిగి స్విమ్ చేస్తూ గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన టోంక్ పోలీసులు.. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సాయంతో నదిలో మునిగిపోయిన వారిని రక్షించేందుకు ప్రయత్నించారు.

# భూములు అప్పగించే వరకు నిరంతర పోరాటం

# రెండో రోజు కొనసాగిన ఆదివాసీల ఆందోళన



**అశ్వారావుపేట, జూన్ 10 :** తమ భూములు సర్వే చేసి అప్పగించే వరకు నిరవధిక నిరాహార దీక్ష విరమించేది లేదని ఆదివాసులు స్పష్టం చేశారు. అశ్వారావుపేట మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీలు సర్వేనెంబర్ 30, 36, 39 లలో రెవిన్యూ శాఖ తమకు పట్టాలి ఇచ్చిన భూమిని అటవీ శాఖ అధికారులు ఆక్రమించుకున్నారని, వెంటనే వాటిని అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీలు అశ్వరావుపేట తాసిల్దార్, అటవీశాఖ కార్యాలయల ఎదుట చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలు మంగళవారం రెండో రోజు చేరాయి. ఈ సందర్భంగా ఆదివాసీలు నల్ల రిబ్బన్లతో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు.కొన్నేళ్లుగా భూముల కోసం ఉద్యమాలు చేస్తున్నామని అయినా అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆదివాసీ నాయకులు మనకు నాగేశ్వరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే హైకోర్టు, జిల్లా కలెక్టర్ భూములు సర్వే చేసి అప్పగించాలని ఆదేశించిన అధికారులలో చలనం కనిపించడం లేదని మండిపడ్డారు. గతంలో పాదయాత్ర చేపట్టినప్పుడు అధికారులు భూములు అప్పగిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.కొన్ని నెలలపాటు వేచి చూసిన అధికారులు సమస్య పరిష్కరించటం లేదని, దీనిపై మరోసారి ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుని ఈనెల 5వ తేదీని అధికారులకు వినతి పత్రం ఇచ్చామని వివరించారు. 8వ తారీకు దాకా గడువు ఇచ్చామని, 9వ తేదీన సమస్య పరిష్కారం కాకుంటే ఆందోళన చేపడతామని వినతి పత్రంలో స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. అధికారుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో మా భూముల కోసం నిరోధక నిరాహారదీక్ష చేపట్టినట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు.. బడిబాటలో ఉపాధ్యాయులు



**మెదక్,** పభుత్వ పాఠశాలల్లో అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన చేయడం జరుగుతుందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ బడిబాటను నిర్వహిస్తున్నారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా టేక్మాల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోమవారం బడిబాటను నిర్వహించారు. టేక్మాల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరుతున్నారు. ప్రైవేటు పాఠశాలలో కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో అర్హత కలిగిన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని.. ఉచితంగా పాఠ్యపుస్తకాలతోపాటు రెండు జతల యూనిఫామ్స్, నోట్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అలాగే ప్రభుత్వ స్కూళ్లలో సన్నబియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుజాత, ఉపాధ్యాయులు అమిరోద్దీన్, మాధవీలత, రమాదేవీ, గౌతమి శైల,సింధూర,అశోక్,లావణ్య, అస్ర ఉన్నారు.

# మళ్లీ చురుకుగా నైరుతి రుతు పవనాలు



**హైదరాబాద్ :** నైరుతి రుతుపవనాలు మళ్లీ చురుకుగా మారాయి. వీటితో పాటు బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనాల ప్రభావంతో భారీ వర్షాలు కురువనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వర్షాలు మొదలవగా ఇవి మరింత జోరందుకోనున్నాయని వాతావరణ విభాగం హెచ్చరించింది.జూన్ 11న బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక జూన్ 14న మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. వీటికి రుతుపవనాలు తోడవనున్నాయి. దీంతో ఏపీలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో దక్షిణాది రాష్ట్రాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకా శాలున్నాయని ఐఎండి హెచ్చరించింది. కర్ణాటకలో జూన్ 12 నుండి 15 వరకు కుండపోత వర్షాలు కురుస్తాయని%% దీంతో వరదలు సంభవిస్తాయని తెలిపారు.ఇక మంగళవారం నుండి 13వ తేదీ మధ్య రాయలసీమలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. జూన్ 12న తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేరళ, కర్ణాటక, తమిళనాడు, గోవా రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. దీంతో ఆయా రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాలకు రెడ్ అలర్ట్, మరికొన్ని ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.

## తల్లిదండ్రులు పిల్లలకు మొక్కలను నాటే విధంగా ప్రేరేపించాలి: భద్రాద్రి డీఎఫ్‌వో



**చుంచుపల్లి:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా తల్లిదండ్రులు పిల్లలకు మొక్కలు నాటే విధంగా ప్రేరేపించాలని డీఎఫ్‌వో కృష్ణ గౌడ్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం తనవంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో గత మూడేండ్లుగా ప్రతిరోజు మొక్కలు నాటుతూ కృషి చేస్తున్న చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ అభినందించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచన మేరకు గత నలభై ఏళ్లుగా ప్రకృతికి విశేష సేవలు అందిస్తున్న మొక్కల వెంకటయ్య, గత 15 ఏండ్లుగా గింజలు సేకరిస్తూ సీడ్‌మాన్‌గా పేరొందిన హరినాథ్, విశ్వామిత్ర చౌహాన్ కలిసి వాక్ ఫర్ ట్రీస్ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో అడవుల నుంచి వివిధ వృక్ష జాతికి చెందిన గింజలను సేకరించారు. వాటిని మంగళవారం నాడు నిర్వహించిన కార్యక్రమంలో డీఎఫ్‌వో కృష్ణ గౌడ్‌కు అందజేశారు. వారి సిబ్బందితో అడవిలో చల్లించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్ ప్రకృతికి చేస్తున్న సేవలకు గానూ ప్రశంసిస్తూ శాలువతో సన్మానించారు. తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ తమ చిన్నారులు మొక్కలు నాటే విధంగా ప్రేరేపించాలని, మొక్కల పట్ల అవగాహన కల్పించాలని, విశ్వమిత్ర చౌహాన్‌లా తమ పిల్లలను తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం వన విహార్ ఆవరణలో జిల్లా అటవీ శాఖ అధికారులతో కలిసి మొక్కలు నాటారు.అటవీ శాఖ అధికారికి అందజేసిన విత్తనాల్లో ఇప్ప గింజలు, మామిడి గింజలు, ఇరికి గింజలు, పొగడ గింజలు, రుద్రాక్ష గింజలు, సింధూరం గింజలు, సపోట గింజలు, జీడీమామిడి గింజలు, నేరేడు గింజలు, కుంకుడు గింజలు, చింత గింజలు, మారేడు గింజలు, వేగిసా గింజలు, ఎర్రచందనం గింజలు, బాదం గింజలు, అడవి బాదం గింజలు, మునగ గింజలు, తాని గింజలు, కరక గింజలు, ఈత గింజలు, రేలా గింజలు.. ఇలా దాదాపుగా రెండు లక్షలకు పైగా గింజలు ఉన్నాయి

# జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్



**జోగులాంబ గద్వాల** శ్రీ జోగులాంబ అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలు తొలగి, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రభుత్వానికి శక్తి, సామర్థ్యం కలగాలని ప్రార్థించినట్లు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు.మంగళవారం చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, కుశ్రం నీలా దేవి, రాంబాబు నాయక్, రెణికుంట్ల ప్రవీణ్‌లతో కలిసి అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర పూజ కూడా నిర్వహించారు. అనంతరం శ్రీ జోగులాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు అమ్మవారి ప్రసాదం శేష వస్త్రం బహుకరించి ఆశీస్సులు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. భారతదే శంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ జోగులాంబ అమ్మవా రిని దర్శించుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమై, అందరూ సుఖసంతోషాలతో జీవించాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడేవిధంగా అను కూల పరిస్థితులు ఏర్పడాలని, అన్ని సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులకు సమర్థ ంగా చేరేలా ప్రభుత్వం ధృడనిశ్చయంతో ఈ కార్య్ర కమంలో ఆర్డిఓ అలివేలు, డిఎస్పీ మొగల య్య, ఈవో స్థానికఅధికారులు,పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి: టీకే శ్రీదేవి



**కొడంగల్, జూన్ 10:** ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పురపాలక పరిపాలన కమిషనర్, డైరెక్టర్ టీకే. శ్రీదేవి తెలిపారు. మంగళవారం కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, తడి, పొడి చెత్త విభజనపై ఇంటింటికి అవగాహన, ఆరోగ్య శిబిరాల నిర్వహణ, మురుగు కాలువల్లో పూడికతీత పనులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి సీడీఎంఏ డైరెక్టర్ టీకే శ్రీదేవి తన కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించలేకపోతున్నామని తెలిపారు. మహిళా స్వయం సంఘాల సభ్యులచే టెంట్ హౌస్ లను ఏర్పాటు చేసి ప్లాస్టిక్ సంబంధించిన సామాగ్రి సరఫరా లేకుండా శుభకార్యాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. దేశవ్యాప్తంగా పర్యావరణాన్ని కాపాడటానికి ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వాడాల్సిన వస్తువులపై కూడా ప్రజలకు తెలియజేయాలని ఆమె తెలిపారు.మురుగు కాలువల్లోఎప్పటికప్పుడు పూడిక తీసివేసి శుభ్రంగా ఉండేలా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. దోమల బెడద నివారించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక శిబిరాల నిర్వహించాలన్నారు. కొడంగల్‌ను సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దే దిశగా ఇప్పటికే ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మంజూరైన పనులను ఇలాంటి జాప్యం లేకుండా పురోగతి దిశగా పనులను చేపట్టాలని అధికారులకు సూచించారు. శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి
### ప్రభుత్వానికి విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి




**ఖైరతాబాద్, జూన్ 10:** దేశ సుభిక్షం కోసం భావిభారత సైనికులను అందించేందుకు రాష్ట్రంలోనూ సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ విద్యార్థులు ప్రస్తుత ఏపీలోని కోరుకొండ, కలికిరి సైనిక్ స్కూళ్లలో విద్యార్థులు ప్రైవేట్‌గా అడ్మిషన్లు పొంది చదువును పూర్తి చేస్తున్నారని తెలిపారు.తెలంగాణ ప్రాంతానికి చెందిన విద్యార్థులను ఇటీవల నాన్‌లోకల్‌గా పేర్కొంటూ సైనిక్ సకూల్ సర్క్యులర్ జారీ చేజయడంతో ఇక్కడి విద్యార్థుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని డాక్టర్ కృష్ణా రెడ్డి అన్నారు. అందుకే రాష్ట్రంలోనూ సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేసినట్లయితే వారి కష్టాలు తీరి కలలు సాకరమవుతాయని పేర్కొన్నారు. గతంలోనూ అప్పటి బీఆర్ఎస్ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం సైనిక్ స్కూల్ ప్రస్తావన తీసుకువచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి సైనిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ సైనిక పాఠశాల పేరెంట్స్ అసోసియేసన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాము సాగర్, ఐలయ్య, పోచయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజా ఫోన్ పనిచేస్తోందా..'
## అత్త ప్రశ్నకు కోడలు సోనమ్ ఏం చెప్పిందంటే

**మధ్యప్రదేశ్ :** మేఘాలయ మధ్యప్రదేశ్ కు చెందిన రాజా రఘువంశీ హత్య దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. భర్తను హనీమూన్ కు తీసుకెళ్లి భార్యే కిరాయి హంతకులతో హత్య చేయించిందని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. దాంతో దేశంలో ఈ హత్య విషయం చర్చనీయాంశంగా మారింది.ఈ క్రమంలో కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న సోనమ్ రఘువంశీ చివరిసారిగా తన అత్తతో మాట్లాడిన ఫోన్ కాల్ వివరాలు బయటికి వచ్చాయి. రాజా రఘువంశీ తల్లి ఉమా రఘువంశీ తన కోడలు సోనమ్ రఘువంశీతో ఫోన్‌లో మాట్లాడింది. ముందుగా 'రాజా ఫోన్ పనిచేస్తోందా..' అని ఉమా రఘువంశీ ప్రశ్నించింది.అందుకు సోనమ్ రఘువంశీ పొంతన లేని సమాధానం చెప్పింది. 'మేం ఇప్పుడు ఎత్తైన కొండ ఎక్కుతున్నాం. పైకి చేరుకున్న తర్వాత మళ్లీ ఫోన్ చేస్తాం' అని సమాధానం ఇచ్చింది. అయితే ఆ తర్వాత వాళ్లు ఉమా రఘువంశీకి ఫోన్ చేశారా లేదా అనేది తెలియదు. అయితే సోనమే ఈ హత్య చేయించిందని నిరూపించడానికి ఈ ఫోన్ కాల్‌లో రెండు క్లూస్ ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు.'రాజా ఫోన్ పని చేస్తోందా' అని అతడి తల్లి అడిగిన దానికి సోనమ్ నేరుగా సమాధానం చెప్పకపోవడం మొదటి క్లూ అని, కొడుకు



ఫోన్ కలవకపోవడంతో అతడితో మాట్లాడేందుకు తల్లి కోడలుకు ఫోన్ చేసినా.. కోడలు సోనమ్.. భర్తకు ఫోన్ ఇవ్వకుండా మళ్లీ ఫోన్ చేస్తామని చెప్పడం రెండో క్లూ అని పోలీసులు చెబుతున్నారు. అయితే ఆ ఫోన్ మాట్లాడే సమయానికే రాజా రఘువంశీ హత్య జరిగిందా.. లేదంటే ఆ తర్వాత జరిగిందా అనేది తెలియాల్సి ఉందన్నారు.ఆ ఫోన్ కాల్‌లో 'ఈ రోజు నీకు ఉపవాసం కదా.. ఏమైనా తిన్నావా..?' అని అత్త ప్రశ్నించగా 'లేదు ప్రయాణం కారణంగా ఏమీ తినలేకపోయాను' అని సోనమ్ బదులిచ్చింది. ఇప్పటికైనా ఏమైనా తినమని అత్త సూచించగా.. ఇక్కడ ఏమీ దొరకవని సోనమ్ చెప్పింది. సోనమ్ ఎగపోస్తున్నట్లు గమనించిన అత్త ఏమైందని ఆరా తీయగా పెద్ద కొండ ఎక్కుతున్నామని కోడలు జవాబిచ్చింది.'దాంతో అంత పెద్ద కొండపైకి ఎందుకు వెళ్తున్నారు..? దూరం నుంచి చూడొచ్చుగా..' అని ఉమా రఘువంశీ అడుగగా.. 'మేం వాటర్ ఫాల్ చూడటానికి వెళ్లాం. నేను కూడా వద్దని చెప్పాను. కానీ ఆయనే వినలేదు' అని సోనమ్ బదులిచ్చింది. ఆ తర్వాత ఉమా రఘువంశీ ఎంత ప్రయత్నించినా ఇద్దరి ఫోన్‌లు కలవలేదు. జూన్ 2న ఓ లోతైన లోయలో రాజా రఘువంశీ మృతదేహం లభ్యమైంది జూన్ 9న సోనమ్ రఘువంశీ ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లో పోలీసులకు లొంగిపోయింది. ఇదే కేసులో ఆమెతోపాటు మరో నలుగురు నిందితులను పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. సోనమ్ రఘువంశీ తన ప్రియుడు రాజ్ కుశ్వాహతో కలిసి భర్తను హత్య చేయించిందని, అందుకోసం ముగ్గురు కిరాయి హంతకులకు సుపారీ ఇచ్చిందని పోలీసులు అనుమానిస్తున్నారు. దర్యాప్తులో నిజనిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## జంతువులపై హింస ఆపండి :
### పెటా ఇండియా ప్రతినిధి డాక్టర్ అంజనా ఆగర్వాల్

**ఖైరతాబాద్, జూన్ 10:** రాష్ట్రంలో జంతువులపై జరుగుతున్న హింసను నిలువరించాలని శాస్త్రవేత్త, పరిశోధన విధాన సలహాదారు (పెటా ఇండియా ప్రతినిధి)డాక్టర్ అంజనా అగర్వాల్ కోరారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. కొత్త బ్రీడ్ తయారు చేసేందుకు నిర్వహకులు జంతువులపై హింసాపూరితమైన చర్యలకు పాల్పడుతున్నారని.. ఫలితంగా పెద్ద సంఖ్యలో అవి మృత్యువాత పడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని ఓ బయోసైన్స్ ల్యాబ్‌లో నిర్వహకులు వికృత చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. స్టెరాయిడ్స్ లాంటివి వాడుతూ వాటి ప్రాణాలను హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త మందులను ఆమాయక జంతువులపై విచ్చలవిడిగా ప్రయోగిస్తున్నారని, అడవుల నుంచి అక్రమంగా కోతులను తీసుకువచ్చి వాటిపై ప్రయోగాలు జరుపుతున్నారని మండిపడ్డారు. దీనిపై ఇప్పటికే కమిటీ ఫర్ కంట్రోల్ అండ్ సస్పీషియస్ ఫర్ ఎక్స్పరిమెంటేషన్ ఆన్ ఎనిమల్స్ (సీసీఎస్ఈఏ), సెంట్రల్ డ్రగ్స్ స్టాండార్డ్ కంట్రోల్ ఆర్గనేజేషన్ (సీడీఎవస్ సీ వో), నేషనల్ గుడ్ ల్యాబరేటరీ ప్రాక్టీస్ కంప్లియన్స్ మానిటరింగ్ అథారిటీ (ఎన్ జీసీఎంఏ) లకు ఫిర్యాదు చేశామని తెలిపారు. తక్షణమే సదరు బయోసైన్స్ ల్యాబ్ లైసెన్సును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## కెమెరాకు చిక్కిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల వసూళ్ల దందా
# లిక్కర్ సిండికేట్‌తో మందుల సామేల్ బేరాలు



**సూర్యాపేట, :** ' గత ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి గెలిచాను.. నేను మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు.. నా డబ్బులు నేను రాబట్టుకోవాల్సిందే.. ఎవ్వరు డబ్బులు ఇవ్వకున్నా వాడిని ఇడిశేదే లేదు' అంటూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలతో కూడిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ హల్‌చల్ చేస్తుంది.ఇప్పటికే సొంత పార్టీ నేతలతో పొసగక నెలకు ఒకసారి ఎమ్మెల్యేను సొంత పార్టీ నేతలు తూర్పారబట్టడం..గత ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి గెలిచాను.. నేను మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు.. నా డబ్బులు నేను రాబట్టుకోవాల్సిందే.. ఎవ్వరు డబ్బులు ఇవ్వకున్నా వాడిని ఇడిశేదే లేదు' అంటూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలతో కూడిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ హల్‌చల్ చేస్తుంది. ఇసుక, కాంట్రాక్టులన్నీ ఎమ్మెల్యే కుటుంబమే చేసుకుంటూ పార్టీ కోసం కష్టపడిన వారిని కనీసం పట్టించుకోవడం లేదంటూ రోడ్డెక్కి మరీ ఆరోపణలు చేస్తుండగా తాజాగా మరో వివాదంలో ఎమ్మెల్యే సామేల్ ఇరుక్కున్నారు. లిక్కర్ సిండికేట్ నిర్వాహకుల నుంచి ఎమ్మెల్యే మామూళ్లు అంటూ ఓ వీడియో వైరల్ అవుతున్నది. వైన్స్ యజమానులతో ఎమ్మెల్యే డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆ వీడియో చూస్తే అర్థం అవుతుంది. ఎమ్మెల్యే సామేల్‌తో బేరసారాలాడుతూ లిక్కర్ మాఫియా స్టింగ్ ఆపరేషన్ చేసినట్లు సమాచారం. ఎమ్మెల్యే మామూళ్ల వ్యవహారం బయటపెట్టాలనే ఉద్దేశంతోనే సీక్రెట్ కెమెరాతో సిండికేట్ మాఫియా ఆపరేషన్ చేసిందని ప్రచారం జరుగుతోంది.ఎన్నికల్లో కోట్లు ఖర్చు పెట్టా రికవరీ కావాలి. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానో లేదో తెలియదు. డీజిల్‌కు కూడా డబ్బులు లేవు.. ప్రభుత్వం ఇచ్చే జీతం కొసరు అవుతలేదు మీరిచ్చే మామూలు నాకు టీ ఖర్చులకు కూడా సరిపోవు.. అంటూ తన మాట వినని వాళ్ల సంగతి చూస్తానని వైరల్ అవుతున్న వీడియోలో ఎమ్మెల్యే సామేల్ వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి

## బండరాయితో ముఖంపై కొట్టి
## నిజామాబాద్‌లో వ్యక్తి దారుణ హత్య




**వినాయక నగర్, జూన్ 10:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దారుణ హత్య జరిగింది. ముఖం గుర్తుపట్టరాకుండా బండరాయితో కొట్టి దుండగులు చంపేశారు. పాంగ్ర బోర్గం బ్రిడ్జి పక్కన ఖాళీ స్థలంలో రక్తపు మడుగులో మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.సమాచారం అందుకున్న నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, నగర సీఐ శ్రీనివాస్‌రాజ్ ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. సోమవారం రాత్రి సమయంలో హత్య జరిగినట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. మృతునికి సంబంధించిన ఎలాంటి ఆనవాళ్లు లభించలేదు. దీంతో మృతుని వివరాల కోసం పోలీసు బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి. మృతదేహం కుడి చేతిపై సింహం గుర్తులో పట్టబొట్టు ఉండటంతో దాని ద్వారా వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.ఘటనాస్థలిక కొద్దిదూరంలోనే కల్లుబట్టి ఉండటంతో సోమవారం రాత్రి అక్కడకు వచ్చిన వ్యక్తుల మధ్య ఏదైనా ఘర్షణ జరిగి అది కాస్త మర్డర్‌కు దారితీసి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై ఎస్సై శ్రీకాంత్ నమోదు చేసుకుని మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. హంతకులను గుర్తించేందుకు పరిసరాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

# రేపు రోదసి యాత్రకు శుభాంశు శుక్లా
## ఆల్‌ది బెస్ట్ చెప్పిన ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్

**ఢిల్లీ :** భారత్‌కు చెందిన ప్రముఖ వ్యోమగామి రాకేశ్ శర్మ రోదసి యాత్ర చేసిన నాలుగు దశాబ్దాల (1984) తర్వాత భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు సిద్ధమైన విషయం తెలిసిందే. అమెరికా ప్రైవేట్ స్పేస్ సంస్థ 'యాక్సియమ్' చేపడుతున్న మానవ సహిత అంతరిక్ష ప్రయోగం 'ఏఎక్స్-4' మిషన్‌లో భాగంగా రేపు ఆయన నింగిలోకి దూసుకెళ్లనున్నారు. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లనున్నారు. తద్వారా రోదసి యాత్ర చేపట్టిన రెండో భారతీయుడిగా రికార్డు సృష్టించనున్నారు.ఈనేపథ్యంలో ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్‌శుభాంశుతో వీడియో కాల్‌లో



మాట్లాడారు. రోదసి యాత్రకు వెళ్తున్న శుభాంశుకు ఆల్‌ది బెస్ట్ చెప్పారు. అంతరిక్ష యాత్ర సురక్షితంగా, విజయవంతంగా పూర్తికావాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. భారత అంతరిక్ష చరిత్రలో శుభాంశు కొత్త అధ్యాయం లిఖించాలని ఆకాంక్షించారు. వీరి మధ్య జరిగిన వీడియో కాల్ సంభాషణకు సంబంధించిన ఫొటోని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (%×ూఖీ%) సోషల్ మీడియాలో షేర్ చేసింది. రోదసియాత్రకు సిద్ధమవుతున్న గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతోపాటు అతడి బృందానికి శుభాకాంక్షలు

## ఆన్‌గోయింగ్ పనులు తప్ప కరీంనగర్‌కు చిల్లిగవ్వ అయినా తెచ్చావా? ప్రశ్నించిన బీఆర్ఎస్ లీడర్

**కరీంనగర్** పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి వచ్చే ఆన్‌గోయింగ్ పనులు తప్ప ప్రత్యేకంగా కేంద్రమంత్రి బండి సంజయ్ చిల్లిగవ్వ తీసుకురాలేదని బీఆర్ఎస్ కరీంనగర్ అధ్యక్షుడు చల్లా హరిశంకర్ విమర్శించారు. నగర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రమంత్రిగా బండి సంజయ్ సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ నాయకులు సంబరాలు చేసుకోవడంపై ప్రజలు ఆశ్చర్యపోతున్నారని అన్నారు. ఈ సంబరాలు ఎందుకు చేసుకుంటున్నారో చెప్పాలని బీజేపీ నాయకులను డిమాండ్ చేశారు.కరీంనగర్ ఎంపీగా ఉన్న ఆరేండ్లలో నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క ప్రత్యేక పని తీసుకురాలేని స్వార్థ రాజకీయ నాయకుడు బండి సంజయ్ అని చల్లా హరిశంకర్ మండిపడ్డారు. ప్రభుత్వం చేపట్టిన ఆన్ గోయింగ్ పనులను



తాను చేపట్టినట్లు ప్రచారం చేసుకోవడం వారికే చెల్లిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా వందకు పైగా రైల్వే స్టేషన్లను అమృత్ కింద కేంద్ర అభివృద్ధి చేసిందని దానిలో కరీంనగర్ ఎంపిక కావడంలో సంజయ్ పాత్ర ఏముందని ప్రశ్నించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా నాలుగు జిల్లాలుగా మారిందని చిత్తశుద్ధి ఉంటే నాలుగు నవోదయ కేంద్రాలు తీసుకురావాలని, సైనిక్ స్కూల్‌ను తీసుకురావాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతి రోజూ రైలు నడిచేలా చూడాలని అన్నారు.బీజేపీ నాయకులు చేసే తప్పుడు ప్రచారాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని చల్లా హరిశంకర్ స్పష్టం చేశారు. గత రెండు ఎన్నికల్లోనూ బీజేపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేసి బీఆర్ఎస్‌ను విమర్శించి గెలిచారని అన్నారు. బండి సంజయ్ ఆది నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వంపై, కేసీఆర్‌పై విమర్శలు చేయడం తప్ప అభివృద్ధి ప్రజల సంక్షేమం మాట లేదని విమర్శించారు. ఇప్పటికైనా బండి సంజయ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తీసుకువచ్చేందుకు పని చేయాలని సూచించారు.

## రబ్బర్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం
## ఎగసిపడుతున్న మంటలు



**ఢిల్లీ** వరుస ఆగ్నిప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇవాళ ఉదయం ద్వారకా ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనలో తండ్రి, ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా ఢిల్లీలోని మరో ప్రాంతంలోనూ ప్రమాదం చోటు చేసుకుంది. మంగోల్‌పురి ఇండస్ట్రియల్ ప్రాంతం లోని రబ్బర్ ఫ్యాక్టరీలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని 12 ఫైర్‌ఇంజన్లతో మంటలను అదుపు చేశారు.ఇవాళ ఉదయం 9:58 గంటల ప్రాంతంలో ద్వారకా సెక్టార్-13 లోని శపథ సొసైటీలో అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. అపార్ట్‌మెంట్‌లోని ఎనిమిది, తొమ్మిది అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడ్డాయి. దీంతో అప్రమత్తమైన నివాసితులు ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో భవనంపై నుంచి కిందకు దూకేశారు. అలా ప్రాణాలను కాపాడుకునే క్రమంలో తండ్రి, ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు.ముందుగా పదేళ్ల ఇద్దరు చిన్నారులు ప్రమాదం నుంచి బయటపడేందుకు బాల్కనీ నుంచి కిందుకు దూకేశారు. పిల్లల తండ్రి 35 ఏళ్ల యష్ యాదవ్ కూడా కిందకు దూకాడు. దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. అధికారులు వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించగా.. అప్పటికే వారు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధరించారు.

## అగ్నికి ఆహుతై కుప్పకూలిపోయిన వందేళ్ల భారీ వృక్షం

**నర్సాపూర్:** 100 ఏళ్లకు పైబడిన చరిత్ర గలిగిన ఓ భారీ వృక్షం అగ్నికి ఆహుతైన ఘటన మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బ్రాహ్మణపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద వంద సంవత్సరాలు పైబడిన ఓ వేప చెట్టు ఉంది. అయితే సోమవారం సాయంత్రం సమయంలో అనుమానాస్పద స్థితిలో అగ్ని మంటలు చెలరేగడంతో భారీ వృక్షానికి మంటలు అంటుకుంటున్నాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. గ్రామస్తులు మంటలు ఆర్పడానికి ప్రయత్నించినా లాభం లేకుండా పోయింది.వెంటనే గ్రామస్తులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో ఘటనాస్థలానికి ఫైర్ ఇంజన్ చేరుకుంది. అయితే చెట్టు వద్దకు రోడ్డు సరిగ్గా లేకపోవడంతో ఫైర్ ఇంజన్ ఆలస్యంగా వెళ్లడంతో చెట్టు పూర్తిగా దగ్ధమైంది. ఎట్టకేలకు ఫైర్ సిబ్బంది చెట్టు వద్దకు చేరుకొని మంటలను అదుపు చేశారు. ఇదిలా ఉండగా అదే రోజు రాత్రి విపరీతమైన గాలి వీయడంతో కాలిపోయిన చెట్టు కాస్త కూలిపోవడం



జరిగింది. గ్రామంలో ఉన్న వృద్ధులను వేప చెట్టు గురించి అడిగితే.. సోమవారం సాయంత్రం సమయంలో అనుమానాస్పద స్థితిలో భారీ వేప చెట్టుఓ మంటలు అంటుకుంటున్నాయి. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. గ్రామస్తులు మంటలు ఆర్పడానికి ప్రయత్నించినా లాభం లేకుండా పోయింది.'మా చిన్నప్పటి నుండే ఆ చెట్టు అలానే ఉందని' చెప్పడం ఆ చెట్టుకు గల చరిత్రను తెలియజేస్తుంది.ఆ వేప చెట్టును 150 సంవత్సరాల క్రితమే అక్కడ పూర్వికులు నాటి ఉండవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఆంజనేయస్వామి విగ్రహం వద్దనే ఆ చెట్టు ఉండడంతో చెట్టును కూడా ఓ దైవంగా భావించామని గ్రామస్తులు తెలియజేశారు. భారీ వృక్షం అగ్నికి ఆహుతై కూలిపోవడంతో గ్రామానికి ఏమైనా అరిష్టం జరుగుతుందా అని..? గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఆస్ట్రియా స్కూల్‌లో కాల్పులు.. 8 మంది మృతి



**వియన్నా:** ఆస్ట్రియాలోని గ్రాజ్ సిటీలో ఉన్న లెండ్ ప్రాంతంలోని స్కూల్‌లో షూటింగ్ ఘటన చోటుచేసు కున్నది. ఆ కాల్పుల్లో ఎనిమిది మంది మృతిచెందారు. షూటింగ్ ఘటనకు ధీటుగా పోలీసులు స్పందిస్తున్నారు. ఆ ప్రాంతాన్ని సీజ్ చేశారు. బాధితుల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. కాల్పుల్లో అనేక మంది గాయపడ్డారు. దీంట్లో విద్యార్థులు, టీచర్లు ఉన్నట్లు కూడా తెలిసింది. ఓ వీధిలో పోలీసులు సెర్చ్ ఆపరేషన్ మొదలు పెట్టారు. ఆ ప్రాంతంలో సెకండరీ స్కూల్ ఉన్నట్లు తెలుస్తోంది. అధికారులు దీనిపై పూర్తి వివరణ ఇవ్వలేదు.

## బాలికల నమోదు లక్ష్యంగా
## గ్రామాల్లో కొనసాగుతున్న బడిబాట




**బొంరాస్ పేట/కొడంగల్, జూన్ 10:** ప్రభుత్వ పాఠశాలలో బాలికల నమోదు లక్ష్యంగా గ్రామ గ్రామాన పర్యటిస్తుస్తూ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వికారాబాద్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయులు తిరుమలేశ్ తెలిపారు. మంగళవారం పట్టణ పరిధిలో బడిబాట కార్యక్రమంలో భాగంగా వినూత్నంగా పప్పెట్ షో ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సాయంత్రం రాగిజావ అందిస్తున్నామని తెలిపారు. భోజన సదుపాయంతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, నోట్ బుక్స్ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా అన్నింటా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉండటంవల్ల నాణ్యమైన విద్యాబోధన అందుకోవచ్చని తెలిపారు. విశాలమైన తరగతి గదులు, క్రీడా మైదానాలతోపాటు క్రీడా వస్తువులు, ఆహ్లాదకరమైన పాఠశాల వాతావరణం ఉంటుందని అన్నారు. కాబట్టి విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే చిన్నారులకు భవిష్యత్తును అందించాలని కోరారు.

## ప్రజాసంఘాల నాయకుల అరెస్టుపై
## దుద్యాలలో సీఐటీయూ నిరసన



**బొంరాస్ పేట, జూన్ 10 :** దళిత నాయకుల అరెస్టుపై వికారాబాద్ జిల్లా దుద్యాల మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బస్సు చంద్రయ్య నిరసన తెలిపారు. తాండూర్ మండలం బెల్కటూర్ గ్రామంలో దళిత యువకుడి పెండ్లి ఊరేగింపు అడ్డుకుని కులం పేరుతో దూషించారని, వారిని అరెస్టు చేయాలని తాండూరు డీఎస్పీ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దళిత సంఘాల నాయకులను అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి తాండూరు డీఎస్పీ అగ్రకుల పెత్తందారుల కొమ్ముకాస్తున్నారని బస్సు చంద్రయ్య విమర్శించారు. డీఎస్పీపై చర్యలు తీసుకోవాలని.. వెంటనే ఆయన్ను సస్పెండ్ చేసి, దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సొంత గ్రామంలో దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం, దళితులు పెళ్లి చేసుకొని బారాత్ నిర్వహిస్తున్న సమయంలో అగ్ర కులస్తులు అడ్డుకోవడం చాలా దుర్మార్గమని మండిపడ్డారు. నిందితులను అరెస్టు చేసేవిధంగా జిల్లా ఎస్పీకి ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌ను డిమాండ్ చేశారు.

## రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో రష్యా దాడి



**కీవ్:** ఉక్రెయిన్‌పై మంగళవారం రష్యా దాడ చేసింది. రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో అటాక్ చేసింది. కీవ్‌లోని రెసిడెన్షియల్ ప్రాంతాలతో పాటు ఒడిసా నగరంలోని మెటర్నిటీ ఆస్పత్రిని టార్గెట్ చేశారు. రష్యా తన అటాక్ సమయంలో 315 షాహిద్ టైప్ యూఏవీలను, డెకాయ్ డ్రోన్లు, రెండు కేఎన్-23 బాలిస్టిక్ మిస్సైళ్లు, అయిదు ఇస్కాండర్ కే క్రూయిజ్ మిస్సైళ్లను వాడింది. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌నే ప్రధానంగా టార్గెట్ చేశారు. అటాక్ తర్వాత అనేక జిల్లాల్లో ఎమర్జెన్సీ సర్వీసులు నిర్వహిస్తున్నామని కీవ్ మేయర్ విటాలీ క్లిచ్‌కో తెలిపారు.మంగళవారం ఉదయం కీవ్ అధికారులు స్థానిక ప్రజలకు వార్నింగ్ ఇచ్చారు. ఒడిసా పట్టణంపై కూడా మంగళవారం భీకర దాడులు జరిగాయి. రష్యాకు చెందిన వైమానిక టార్గెట్లను నిర్వీర్యం చేశామని, 322 టార్గెట్లలో 284 కూల్చినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొన్నది. కీవ్, ఒడిసా, డిన్‌ప్రో, చెర్నిహైవ్ ప్రాంతాలపై అతిపెద్ద దాడి జరిగినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు.

## జీవామృతం వాడితే తక్కువ ఖర్చుతో అధిక
## పంటల దిగుబడి : వ్యవసాయ శాస్త్రవేత్తలు

**రామాయంపేట, జూన్ 10 :** రైతులు వ్యవసాయంలో ఆధునిక పరిజానాన్ని అలవర్చుకోవాలని వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు డా. ప్రతాప్‌రెడ్డి, డా.భాస్కర్, డా.గౌతమిలు పేర్కొన్నారు. మంగళవారం రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామానికి విచ్చేసిన కృషి విజాన కేంద్రం తునికి శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ పంటల దిగుబడిపై అవగాహన చేపట్టారు.రైతులు ముందుగా తన వ్యవసాయ పొలాన్ని దుక్కి దున్ని సారవంతం చేసి జీవన ఎరువులైన పచ్చిరొట్ట, జీలుగ, జనుము విత్తనాలను విత్తుకోవాలన్నారు శాస్త్రవేత్తలు.వ్యవసాయశాఖ అనంతరం ం పంటలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ప్రతి రైతు పంటలో విత్తనాలు విత్తుకునే ముందు దుక్కిని కలియ దున్నితే దిగుబడి బాగుంటుందన్నారు. పంటలకు సేంద్రీయ ఎరువులైన జీవామృతం వాడితే తక్కువ ఖర్చుతో పంటల దిగుబడి అధిక సంఖ్యలో వస్తుందన్నారు.రైతులు విత్తనాలు కొనే ముందు జాగ్రత్తలు వహించాలన్నారు. అనంతరం శాస్త్రవేత్తలు కేంద్రప్రభుత్వం రైతుల కోసం నూతన పద్దతులను ప్రవేశ పెట్టిందని వాటిని రైతులకు వివరించారు. వ్యవసాయశాఖ డివిజన్ ఇంచార్జి సహాయ సంచాలకులు రాజ్‌నారాయణ, అంతర్జాతీయ సంస్థ ప్రతినిధులు మధు మంజరి, ఏఈవోలు ప్రవీణ్, సాయికృష్ణ కోనాపూర్ రైతులు కరికె విద్యాసాగర్, మామిడి సిద్దిరాములు పాల్గొన్నారు.

# హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలి
# వంగలపూడి అనితపై రోజా ఫైర్

**అమరావతి :** ఏపీలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దాడులపై మాజీ మంత్రి ఆర్కే రోజా తీవ్రంగా స్పందించారు. కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆడబిడ్డలపై ఇన్ని అరాచకాలు జరుగుతుంటే హోంమంత్రి వంగలపూడి అనితకు చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. మహిళా హోం మంత్రి ఉన్న రాష్ట్రంలో ఆడబిడ్డలపై దారుణాలు జరగడం సిగ్గుచేటు అని అన్నారు. మహిళలను కాపాడలేని పరిస్థితిలో ఉన్న అనిత.. హోంమంత్రి పదవి ఎందుకు చేపట్టారని ప్రశ్నించారు. మహిళలపై జరుగుతున్న దాడులను పట్టించుకోకుండా.. జగన్, భారతిలను విమర్శించేందుకే ఆ పదవిని తీసుకున్నారా అంటూ నిలదీశారు. నా చేతిలో గన్ ఉందా, నాకు పవర్ ఉందా అంటూ చేతగాని మాటలు మాట్లాడుతూ ఉంటే రాజీనామా చేయాలని అనితను డిమాండ్ చేశారు.నగరి నియోజకవర్గంలో మైనర్ బాలికపై అత్యాచారం జరిగినా.. అనంతపురం జిల్లాలో ఇంటర్ విద్యార్థిని కనిపించకపోయినా పట్టించుకోలేదని రోజా విమర్శించారు.



పరిటాల సునీత నియోజకవర్గంలో 14 మంది టీడీపీ నేతలు అత్యాచారానికి పాల్పడ్డారని.. ఈ అమానవీయ ఘటనకు కూటమి ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రాష్ట్రంలో ఇన్ని అఘాయిత్యాలు జరుగుతున్న ప్రభుత్వం చొరవ చూపడం లేదని.. బాధితులకు న్యాయం జరగడం లేదని అన్నారు. రాష్ట్రంలో జరగుతున్న అత్యాచారాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ స్పందించకపోవడాన్ని రోజా తప్పుబట్టారు. మహిళలపై హింస పెరిగినా పవన్ కల్యాణ్ స్పందిచడం లేదని.. చంద్రబాబు, లోకేశ్, పవన్ ముగ్గురూ మహిళలపై స్పందించకుండానే నిద్రపోతున్నారని విమర్శించారు.సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం దారుణమని రోజా అన్నారు. జగన్, భారతి క్షమాపణలు చెప్పాలని కూటమి నేతలు డిమాండ్ చేయడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. క్షమాపణ అంటూ చెప్పాల్సి వస్తే ఆడబిడ్డ పుట్టుక గురించి తప్పుగా మాట్లాడిన చంద్రబాబు క్షమాపణ చెప్పాలని అన్నారు. ఆడపిల్ల కనిపిస్తే ముద్దు పెట్టాలి.. లేదంటే కడుపు చేయాలని మాట్లాడిన బాలకృష్ణపై కేసులు పెట్టాలని తెలిపారు. జగన్ లండన్‌కు వెళ్తే తప్పుడు వ్యాఖ్యలు చేసిన నారా లోకేశ్‌పై కేసు పెట్టాలన్నారు. జగన్‌ను రేణుకా చౌదరి దారుణంగా దూషించారని.. వారిపై ఎందుకు కేసు పెట్టలేదని ప్రశ్నించారు. తనను బండారు సత్యనారాయణ బూతులు తిట్టారని.. ఆయనపై ఎందుకు కేసులు పెట్టలేదని నిలదీశారు.

# ఢిల్లీలో ఘోర అగ్ని ప్రమాదం
## బాల్కనీ నుంచి దూకి తండ్రి, ఇద్దరు పిల్లలు మృతి

**ఢిల్లీ** ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ద్వారకా ప్రాంతం లోని ఓ అపార్ట్‌మెంట్‌లో మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు.ద్వారకా సెక్టార్-13 లోని శపథ సొసైటీలో మంగళవారం ఉదయం 9:58 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అపార్ట్‌మెంట్‌లోని ఎనిమిది, తొమ్మిది అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడ్డాయి. దీంతో అప్రమత్తమైన నివాసితులు ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో భవనంపై నుంచి కిందకు దూకేశారు. అలా ప్రాణాలను కాపాడుకునే క్రమంలో తండ్రి, ఇద్దరు పిల్లలు ప్రాణాలు



కోల్పోయారు.ముందుగా పదేళ్ల ఇద్దరు చిన్నారులు ప్రమాదం నుంచి బయటపడేందుకు బాల్కనీ నుంచి కిందకు దూకేశారు. పిల్లల తండ్రి 35 ఏళ్ల యష్ యాదవ్ కూడా కిందకు దూకాడు. దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. అధికారులు వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించగా.. అప్పటికే వారు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధరించారు.పలువురు నివాసితులు ఈ మంటల్లో చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు వెంటనే ఘటనా స్థలికి చేరుకొని ఎనిమిది ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పివేస్తున్నారు. భవనంలో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# కొమ్మినేని శ్రీనివాసరావుకు 14 రోజుల రిమాండ్



**హైదరాబాద్, జూన్ 10, :** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుకు గుంటూరు జిల్లాలోని మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం ఆయన్ను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఏపీ రాజధాని అమరావతిని కించపరిచారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదైంది.ఇదిలా ఉంటే అమరావతి మహిళలను ఉద్దేశించి జర్నలిస్టు కృష్ణంరాజు చేసిన అసభ్యకర వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర డీజీపీకి ఎన్‌సీడబ్ల్యూ చైర్‌పర్సన్ విజయ రహత్కర్ లేఖ రాశారు. ఈ వ్యవహారంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.అసలేం జరిగిందంటే. .ఓ టీవీ ఛానల్‌లో నిర్వహించిన చర్చ సందర్భంగా అమరావతి రాజధానిపై జర్నలిస్టు కృష్ణంరాజు అసభ్య వ్యాఖ్యలు చేశారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలతో ఏపీవ్యాప్తంగా నిరసనలు చెలరేగాయి. ఈ క్రమంలో రాజధాని రైతులు, మహిళలు,కించపరిచారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ ఏపీ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డైరెక్టర్ కంభంపాటి కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు ఏపీ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. కొమ్మినేనితో పాటు, జర్నలిస్టు కృష్ణంరాజు, సాక్షి టీవీ యాజమాన్యంపైనా కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం హైదరాబాద్ జర్నలిస్ట్ కాలనీలోని కొమ్మినేని నివాసానికి వెళ్లి ఆయన్ను ఏపీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# బస్సులు పెంచమంటే.. పాస్ ధరలు పెంచేశారు!

### -24 శాతం నుంచి 50 శాతానికి పెంపు

**హైదరాబాద్, :** తాంబూలం ఇచ్చేశాం తన్నుకు చావండి అన్న చందంగా ఆర్టీసీ అధికారుల తీరు ఉంది. వాస్తవ పరిస్థితులు, క్షేత్రస్థాయిలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న కష్టాలను అర్థం చేసుకోకుండా బస్సు పాస్ ధరలను ఇష్టానుసారంగా పెంచేశారు. ఏకంగా 24 శాతం నుంచి 50 శాతం వరకు బస్ పాస్‌ల ధరలు పెంచుతూ సామాన్య ప్రయాణికులపై కాంగ్రెస్ ప్రభుత్వం భారం వేసింది. రద్దీ అధికంగా ఉంటుందని ప్రయాణికులకు ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో బస్సు పాస్ ధరలు పెంచుతున్నట్టు ఆర్టీసీ ప్రకటించింది.రద్దీ అధికంగా ఉంటే బస్సుల సంఖ్య పెంచాల్సింది పోయి బస్సు పాస్ ధరలు పెంచి మరో బస్సులో కూడా ప్రయాణించొచ్చని ఆర్టీసీ చిలకపలుకులు పలికడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బస్సుపాస్‌లను నమ్ముకొని విద్యాసంస్థలు, కార్యాలయాలకు



చేరుకుంటున్న వారిని నట్టేట ముంచేలా వివిధ రకాల బస్‌పాస్‌లపై 24 నుంచి 50 శాతం వరకు ధరలు పెంచింది. గ్రేటర్‌లో సుమారు 3.12లక్షల బస్‌పాస్‌లు ఉన్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు, టూరిస్టులు, రోజువారి ప్రయాణికులు ఆర్టీసీ బస్ పాస్‌లను తీసుకుంటారు. నెలవారీ, త్రైమాసిక ఇలా పాస్‌లను పొందుతారు. అయితే బస్ పాస్ ధరలను పెంచడంపై ప్రయాణికులు, విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇదేం తరీఖా..?బస్సులు విద్యార్థుల ప్రయాణం కారణంగా రద్దీని తలపిస్తున్నాయంట. అందుకోసం వారికి బస్సు పాస్ ధరలు ఆర్టీసీ పెంచింది. అయితే పెంచిన ధరతో ఆర్డినరీ బస్సుతో పాటు మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో కూడా ఎక్కొచ్చని ఉచిత సలహా ఇచ్చింది. కానీ మహాలక్ష్మి ఉచిత పథకం మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో కూడా వర్తిస్తుందని.. ఆ బస్సులన్నీ రద్దీని తలపిస్తున్న విషయం ఆర్టీసీ ఉన్నతాధికారులకు తెలియకపోవడం బాధకరం. మహాలక్ష్మి ఉచిత పథకం నష్టాన్ని విద్యార్థులపై ప్రభుత్వం మోపిందని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు. మరో రెండు రోజుల్లో పాఠశాలలు, 20 రోజుల్లో కాలేజీలు ప్రారంభం కానున్నాయి.

# ముడా కేసులో రూ.100కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

**మైసూరు** అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్థలాల కేటాయింపులో జరిగిన భారీ కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.100 కోట్ల మార్కెట్ విలువైన 92 ఆస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది. ఇప్పటి వరకు రూ.400కోట్ల విలువైన ఆస్తులు ఈ కేసులో జప్తు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తులు సహకార సంఘాల పేరుతో నమోదయ్యాయని.. ముడా అధికారులతో సహా పలువురు బడా వ్యక్తులకు బినామీలుగా ఉన్న వ్యక్తులపై ఈ ఆస్తులు ఉన్నాయని ఏజెన్సీ ఆరోపించింది. ఇప్పటివరకు తాత్కాలికంగా స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ మార్కెట్ ప్రకారంగా రూ.400కోట్లుగా ఉంటుందని పేర్కొంది.ప్రస్తుత కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఇతరులపై 1860 నాటి భారత శిక్షాస్మృతి, 1988 నాటి అవినీతి నిరోధక చట్టంలోని వివిధ సెక్షన్ల కింద మైసూర్‌లోని లోకాయుక్త పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ముడా స్థలాల కేటాయింపులో భారీ కుంభకోణం జరిగినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. జీటీ దినేష్ కుమార్ సహా మాజీ ముడా కమిషనర్ల పాత్ర అనర్హమైన సంస్థలు, వ్యక్తులకు పరిహారంగా స్థలాలు కేటాయించడంలో కీలక పాత్ర పోషించినట్లుగా ఈడీ వర్గాలు తెలిపాయి. అక్రమ లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను సైతం కేంద్ర దర్యాప్తు సంస్థ సేకరించినట్లుగా సమాచారం.కేసు విషయానికి మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి చెందిన 3.2 ఎకరాల భూమి విషయంలో




కుంభకోణానికి సంబంధించింది. అయితే, వాస్తవానికి సతీమణి పార్వతికి 2010లో ఆమె సోదరుడు మల్లికార్జున స్వామి కేసరే గ్రామంలోని 3.2 ఎకరాల భూమిని గిఫ్ట్‌గా ఇచ్చారు. ఈ భూమిని ముడా సేకరించింది. ఆ భూమికి పరిహారం ఇవ్వాలని పార్వతి డిమాండ్ చేయడంతో ముడా ఆమెకు దక్షిణ మైసూర్‌లోని విజయనగర్‌లో 14 ప్లాట్లను కేటాయించింది. ఈ ప్లాట్ల ధర.. ప్రస్తుత కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఇతరులపై 1860 నాటి భారత శిక్షాస్మృతి, 1988 నాటి అవినీతి నిరోధక చట్టంలోని వివిధ సెక్షన్ల కింద మైసూర్‌లోని లోకాయుక్త పోలీసులు దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ముడా స్థలాల కేటాయింపులో భారీ కుంభకోణం జరిగినట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. జీటీ దినేష్ కుమార్ సహా మాజీ ముడా కమిషనర్ల పాత్ర అనర్హమైన సంస్థలు, వ్యక్తులకు పరిహారంగా స్థలాలు కేటాయించడంలో కీలక పాత్ర పోషించినట్లుగా ఈడీ వర్గాలు తెలిపాయి. ఆమె ఇచ్చిన భూమి ధర కంటే ఎంతో విలువైందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు కేటాయించారని మండిపడుతున్నాయి. ఈ భూ కుంభకోణం విలువ రూ.3వేలకోట్ల నుంచి రూ.4వేల కోట్ల వరకు ఉంటుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

## వర్షాకాలంలో ఇసుక సేకరణ నిషేధం: అల్లూరి కలెక్టర్



**అడ్డతీగల పతినిధి :11.**గోదావరి ఇసుక రీచ్ ల వర్షాకాలంలో ఇసుక సేకరణ నిషేధిస్తున్నామని కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. పాడేరు కలెక్టరేట్ లో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. జూన్ 1 నుంచి అక్టోబర్ 15 వ తేదీ వరకు రుతుపవన కాలంలో గోదావరి పరివాహక ప్రాంతంలో రీచ్ ల నుంచి ఇసుకను సేకరించడాని నిలిపి వేస్తున్నామన్నారు. స్థానిక అవసరాలకు స్థానికంగా ఉన్న జలపాతాలు వాగుల నుంచి ఇసుక సేకరించవచ్చునన్నారు

## అల్లూరి జిల్లా: అడ్డతీగల మండలంలో జరుగుతున్న ఉపాధి కూలీల ఫారం పండు పనులు



**అడ్డతీగల ప్రతినిధి :11:**అడ్డతీగల మండలం నాయుడు పాకుల గ్రామంలో సప్ప నాగేశ్వరరావు, నామాల సత్య నారాయణ అనే రైతుల పంట భూములో పారం పండు పనిని ఉపాధి హామీ కూలీలు ఈ వారం చేపట్టడం జరిగినది

## అల్లూరి జిల్లా: అడ్డతీగల మండలంలో జరుగుతున్న గుబ్బలమ్మ తల్లి జాతర



**అడ్డతీగల 11** అడ్డతీగల మండలం మట్లపాడు గ్రామంలో ఇలవేల్పు అయినటువంటి గుబ్బలమ్మ తల్లి జాతర సోమవారం నుండి బుధవారం వరకు ఈ మూడు రోజులు జరుగునున్నది. ఈ జాతర లో గ్రామస్తులు మొత్తం పాల్గొనడం జరిగినది, భక్తుల అమ్మవారికి నీటిలో పసుపు కుంకుమలు కలిపి అభిషేకం చేస్తారు. దుష్టశక్తులు గ్రామంలోకి ప్రవేశించకుండా కాపాడాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు అమ్మ వారిని వేడుకుంటూ కొన్ని దశాబ్దాలు గా ఈ పండుగ సాంప్రదాయ బద్ధకంగా, ప్రతి ఏటా చేస్తున్నామని గ్రామస్తులు తెలిపారు

## 28 ఆశ్రమ పాఠశాలకు స్టేషనరీ



**గంగవరం 1:**తమ పరిధిలో అడ్డతీగల. రాజవొమ్మంగి. వై రామవరం. గంగవరం మండలాల్లో ఆశ్రమ పాఠశాలలకు స్టేషనరీ వచ్చినట్లు అడ్డతీగల ఏటీడీ కృష్ణ మోహన్ మంగళవారం తెలిపారు. వీటిని అడ్డతీగల లో డిస్టిబ్యూషన్ పాయింట్ లో ఉంచామన్నారు నాలుగు మండలాల్లోనీ 28 పాఠశాలలకు వీటిని అందజేస్తామన్నారు వీటిలోని విద్యార్థులకు పంపిణీ చేయాల్సిన నోట్ బుక్స్. పెన్సిల్. ఫ్యాట్స్. వెన్నలు. స్కేలు మొదలగు 28 రకాల సామాగ్రి ఉన్నాయన్నారు

## ఆదోని లో స్వర్ణాంధ్ర విజన్ ఏ2047 ప్రణాళిక యూనిట్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే పార్థసారథి



**ఆదోని :** ఆదోని పట్టణంలో ఆదోని నియోజకవర్గం దార్శనిక కార్యచరణ ప్రణాళిక యూనిట్ (విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్) కార్యాల యాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఆదోని శాసన సభ్యులు డాక్టర్. పార్థ సారథి ఈ కార్యక్రమంలో నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్/ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ సావిత్రి, మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## అల్లూరి జిల్లా: వై రామవరం మండలంలో 16 నుంచి గ్రామ సభలు



**అడ్డతీగల 11:**వై రామవరం మండలంలో ఈ నెల 16 నుంచి పెనసాం గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో బాపన దొర తెలిపారు. రేషన్, ఆధార్, ఆయుష్మాన్ భవ కార్డులకై ఈ సభలో అప్లై చేసుకోవాలని సూచించారు. 16న బడ్డ గండి,పనసల పాలెం, 17న చామగడ్డ, పాతకోట 18న చవటి దిబ్బలు, 19న చింతలపూడి, వై రామవరం, 20న దాలిపాడు, 21న యార్లగడ్డ, ధారగడ్డ, 23న దేవరమడుగులు, 24న గుర్తేడు, ఎర్రం రెడ్డిపాలెం లో సభలు జరుగుతాయని తెలిపారు.

## డ్వామా ఏపీడీగా బోయ శ్రీనివాసులు



**అనంతపురం 10:**అనంతపురం జిల్లా డ్వామా ఏపీడీగా బోయ శ్రీనివాసులు (జల్లా శ్రీనివాసులు )నియమితులయ్యారు కడప జిల్లా బద్వేలు డీ.ఎల్.డీ. ఓగా పని చేస్తున్న ఆయన్ను బుక్కరాయసముద్రం క్లస్టర్ ఏపీడీగా నియమిస్తూ ప్రభుత్వం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓగా పని చేసిన బోయ శ్రీనివాసులు సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. ఆయన సేవలను గుర్తించి ఇప్పుడు కడప జిల్లా బద్వేలు నుంచి బుక్కరాయసముద్రం క్లస్టర్ కు ప్రభుత్వం బదిలీ చేసింది ఉపాధి హామీ పథకాన్ని ఆయన పరుగులు పెట్టించనున్నారు.

# పిల్లల ఆటలు ఆడే హక్కును హరిస్తున్నామా !

**(11 జూన్ "అంతర్జాతీయ ఆటల దినోత్సవం" సందర్భంగా)**

ఆటలు పిల్లల జన్మ హక్కు. బాల్యం ఆటలకు నెలవు. ఆటల్లో ఆనందాన్ని పొందడం చిన్నారులకు ఇష్టమైన ఏకైక దినచర్య. పిల్లలు, పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు, యువత తప్పక ఆటలకు కొంత సమయాన్ని కేటాయించాలి. ఆటలతో అనేక ప్రత్యక్ష ప్రయోజనాలు ఉన్నాయి. పిల్లల సర్వతోముఖాభివృద్ధికి, వ్యక్తిత్వ వికాసానికి ఆటలు దోహదపడతాయి. చిన్నారుల్లో సృజనశీలత పెంచడం, సామాజిక నైపుణ్యాలను వృద్ధి చేయడం, ప్రపంచ పోకడల గూర్చి అవగాహన పరుచుకోవడం ఆటలతో సుసాధ్యం అవుతుంది. ఆటల ద్వారా పిల్లలు తమ బావోద్వేగాలను వ్యక్తం చేయడం, నిలకడను అలవర్చుకోవడం, కొత్త విషయాలను నేర్చుకోవడం, అమిత సంతోషాలను పొందడం జరుగుతుంది. ఆటలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పిల్లల్ని ఆల్-రౌండర్లుగా తీర్చిదిద్దడంతో పాటు వారి ఉజ్వల భవితకు గట్టి పునాదులు వేయడం,ఆత్మవిశ్వాసంతో కూడిన బాధ్యతగల పౌరులుగా తయారు చేయడానికి తల్లిదండ్రులు, సంరక్షకులు, ఉపాధ్యాయులు, విద్యాలయ యాజమాన్యాలు తొలి ప్రాధాన్యం ఇవ్వాలి.

**అంతర్జాతీయ ఆటల దినోత్సవం:**

ఆటలు ఒక వినోదాన్ని అందించే వేదికలు మాత్రమే కాదని, అన్ని వర్గాల, వయస్సుల వారికి ఆటలు ఒక సార్వత్రిక భాషగా జాతీయతాభావం, సాంస్కృతిక వికాసం, సామాజిక-ఆర్థిక ప్రగతి ముడిపడి ఉంటాయి. పిల్లలకు ఆటల ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస చొరవతో ఆటల ప్రయోజనాలను తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, సంరక్షకులు, విద్యాలయ యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, పౌర సమాజానికి వివరించడానికి ప్రతి ఏట 11 జూన్ రోజున "అంతర్జాతీయ ఆటల దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ ప్లే)" పాటించడం ఆనవాయితీగా మారింది. 2025 అంతర్జాతీయ ఆటల దినం ఇతివృత్తంగా "ఆటలను ఎంచుకొండి – ప్రతి రోజు (చూజ్ టు ప్లే – ఎవ్రీ డే)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. పిల్లలకు చేరువగా ఆటలు తీసుకురావడానికి ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు, పౌర సమాజం కూడా ప్రాధాన్యతాక్రమంలో చొరవ చూపాలి. ఆటల సంస్కృతిని కాపాడడం, ప్రోత్సహించడం, అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందని తెలుసుకోవాలి.

**ఆటలతో బహుళ ప్రయోజనాలు:**

నేర్చుకోవడానికి ఓ శక్తివంతమైన వేదిక ఆట స్థలం మాత్రమే. ఆటలతో పిల్లల్లో మేధో, సామాజిక, భావోద్వేగ, ఆధ్యాత్మిక, మానసిక, శారీరక అభివృద్ధి జరుగుతుంది. ఆటల ద్వారా జట్టుతో కలిసి పని చేయడం (టీమ్ స్పిరిట్), క్రీడా స్ఫూర్తి పెంపొందించబడడం, నాయకత్వ లక్షణాలు పెరగడం, నిలకడను నేర్చుకోవడం, సామాజిక సవాళ్లను ఎదుర్కోవడం, ఓటమిని ఆకళింపు చేసుకోవడం,భయాన్ని జయించడం లాంటి ప్రయోజనాలు కలుగుతాయి. ఊహాశక్తి, సృజనశీలత, ఆవిష్కరణ ద్వారాలు తెరుచుకుంటాయి. ఆటల ద్వారా పాఠాలు సులభంగా అర్థం కావడం, సమగ్ర శ్రేయస్సు ఒనగూడడం, ఆశావహ దృక్పథం పెరగడం జరుగుతుంది. ఆటలు పిల్లల్లో మానసిక ఉత్సాహాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయి.ప్రపంచవ్యాప్తంగా కొనసాగు తున్న యుద్ధాలు, సంక్షోభాలు, విపత్తుల సమయంలో పిల్లల పరిస్థితులు దుర్భరంగా ఉంటాయి.ఇలాంటి సమయాల్లో పిల్లల్ని సంతోష పెట్టడానికి ఆటలు మాత్రమే సరైన సాధనాలుగా పని చేస్తాయి.

**ఆటల ప్రాధాన్యం తెలియని పెద్దలు :**

నేటి విద్యావిధానంలో ర్యాంకులు, మార్కులు, గ్రేడ్ల వరదల్లో తల్లిదండ్రులు కూడా కొట్టుకుపోతున్నారు. పిల్లలు ఆడు కావడానికి తల్లిదండ్రులు సరైన సమయం కూడా ఇవ్వడం లేదు. ప్రపంచవ్యాప్తంగా 78 శాతం మంది పేరెంట్స్ ఆటలు అవసరమని భావించడంతో లేదని, 73 శాతం మంది పిల్లలు తమ తల్లితండ్రులు అనుమతించడం లేదని తెలపడం విచారకరం. పేదరికం, అవిద్య, సంక్షోభాలు, విపత్తులు, వివక్ష లాంటి అంశాలు పిల్లలను ఆటలకు దూరం చేస్తున్నాయి. ఆటల రూపంలో పాఠాలు నేర్పడం ఓ మహోన్నత బోధన పద్ధతి అని నేడు ప్లే స్కూల్స్ పేరుతో పాఠశాలలు వెలుస్తున్నాయి. ఆటల ఆధార బోధనలు పిల్లలకు సంతోషాలతో కూడిన చక్కటి, సులభమైన అవగాహనను కల్పిస్తున్నాయి. ఆటల ద్వారా పిల్లలకు ఓపిక, సహనం, సామాజిక సమ్మిళిత భావనలు, సంక్షోభాల నివారణ,శాంతి స్థాపన లాంటివి ఒనగూడుతాయి.పిల్లలు ఆడు కోకవం వారి కనీస మానవ హక్కు. అలాంటి ఆడుకునే హక్కును హననం చేస్తే పిల్లల ఉజ్వల భవితకు తీవ్ర విఘాతం కలుగుతుంది. పిల్లల జీవితంలో ఆటలు ఓ చక్కటి ప్రవర్తనకు మార్గం చూపుతాయి. ప్రపంచ పోకడలను ఆకళింపు చేసుకోవడం, విశ్వ రహస్యాలను ఆవిష్కరించుకోవడం, తమ లక్ష్యాలు ధైర్యంగా చేరుకోవడం, చక్కటి సంభాషణాచాతుర్యాన్ని అలవర్చుకోవడం, భావోద్వేగాలను నియంత్రించుకోవడం, పరిపూర్ణ వ్యక్తులుగా ఎదగడం లాంటి ప్రయోజనాలు కలిగిన ఆటలను ఆడడానికి పిల్లలను ప్రోత్సహిద్దాం, వయస్సును మరిచి పిల్లలుగా మారుతూ వారితో కలిసి ఆటలు ఆడదాం. ఆటలు ఆనందాన్ని పంచే దివ్య సాధనాలని, అమూల్యమైన సంతోషాలను బహుకరించే వేదికలు ఆటలు మాత్రమే అని తెలుసుకుందాం, పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఆటలతో పునాదులు వేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఉత్తర తెలంగాణ తొలి తరం వైద్య నిపుణులు డా: వి. భూం రెడ్డి

**(91 ఏండ్ల డా: వి భూం రెడ్డి 09 జూన్ 2025 సాయంత్రం కరీంనగర్‌లో తుది శ్వాస విడిచిన సందర్భంగా అక్షర నివాళి)**



ఉత్తర తెలంగాణలో డా: భూం రెడ్డి అంటే తెలియని వారుండరు అంటే అతిశయోక్తి కాదు. కరీంనగర్ కేంద్రంగా చేసుకొని తొలితరం సివిల్ సర్జన్‌గా ఆయన చేసిన అపారమైన వైద్య సేవలు అనన్యసామాన్యం, అభినందనీయం. వైద్య రంగంలో ఉత్తర తెలంగాణ "భీష్మ పితామహుడి"గా పేరొందిన "డా: భూం రెడ్డి దవాఖానా" అంటేనే రోగులకు ఒక నమ్మకం, ప్రాణం మీద ఓ గట్టి భరోసా. గ్రామీణ మధ్య తరగతి వ్యవసాయ కుటుంబం నుంచి ఎదిగిన డా: భూం రెడ్డి జీవన ప్రస్థానం మనందరికీ, ముఖ్యంగా నేటి వైద్యులకు దారి దీపంగా నిలుస్తుంది.

**జంగంపల్లి నుంచి ఏయిమ్స్ - ఢిల్లీ వరకు విద్యా ప్రస్థానం:**

09 జూలై 1936న వి. లక్ష్మి దేవి – కిష్టారెడ్డి దంపతులకు నిజామాబాదు జిల్లా, కామారెడ్డి సమీప జంగంపల్లి గ్రామంలో జన్మించిన భూం రెడ్డి పాఠశాల విద్యను జంగంపల్లి, దోమకొండ, కామారెడ్డిల్లో పూర్తి చేసి, 1953-55లో హైదరాబాదు నిజాం కళాశాలలో పియూసి (ఇంటర్) పూర్తి చేశారు. తర్వాత ఉస్మానియా మెడికల్ కళాశాలలో 1955-60 మధ్య ఎంబిబిఎస్ పూర్తి చేశారు. అనంతరం ప్రతిష్టాత్మక "ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ లేదా ఏయిమ్స్", ఢిల్లీలో ఎం ఎస్ జనరల్ సర్జరీని 1963లో ప్రథమ స్థానంలో పూర్తి చేసి, నాటి "దేశ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ" చేతుల మీదుగా "గోల్డ్ మెడల్" సగర్వంగా అందుకున్న అత్యున్నత వైద్య నిపుణులు మన ప్రియతమ తెలంగాణ ముద్దు బిడ్డ డా: భూతం రెడ్డి. అంతే కాకుండా నెహ్రూకు అనారోగ్యం కలిగినపుడు వైద్యం కూడా చేసిన ఘనుడు మన డా: భూం రెడ్డి. ఏయిమ్స్‌లో జనరల్ సర్జరీ పూర్తి చేసిన తర్వాత అమెరికన్లు తమ దేశం రావాలని వేడుకున్నప్పటికీ తన ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఏకైక లక్ష్యంతో తెలంగాణలో స్థిరపడిన దేశ భక్తుడు మన డా: భూం రెడ్డి.

**ఉద్యోగ, వైద్య వృత్తి పర్వం:**

1963-64లో ఢిల్లీ ఏయిమ్స్‌లో రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహించిన డా: భూం రెడ్డి అనంతరం ఉస్మానియా మెడికల్ కాలేజీ, హైదరాబాదులో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేసారు. అక్టోబర్ 1964 నుంచి 1969 వరకు వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో రిజిస్ట్రార్‌గా, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ సర్జరీగా అటు బోధనలో, ఇటు వైద్య చికిత్సల్లో విస్తృత అసమాన్య సేవలు అందించారు. 1969 నుంచి 1976 వరకు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ స్థాయిల్లో విశేష వైద్య సేవలను అందించారు. తర్వాత కరీంనగర్ పట్టణంలో "డా: భూతం రెడ్డి దవాఖానా"ను ప్రారంభించి గత ఐదు దశాబ్దాలుగా శస్త్ర చికిత్స నిపుణుడిగా అవిశ్రాంత సేవలను అందించారు. పేదల పక్షపాతిగా, ప్రజా వైద్యులుగా, ప్రజలకు నమ్మకమైన వైద్యులుగా ఉత్తర తెలంగాణ ప్రజలకు ఎనలేని సేవలను అందించిన మన డా: భూతం రెడ్డి నిరాడంబరత మనందరికీ ఆదర్శం.

**బహుముఖ ప్రజ్ఞాశాలి ప్రియతమ డా: భూం రెడ్డి:**

నాటి తొలి తరం జనరల్ సర్జన్‌గా వైద్యరంగంలో అపారమైన సేవలను అందించిన డా: భూం రెడ్డి ఉత్తర తెలంగాణ పౌర సమాజానికి ఎనలేని సేవలను అందించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, ఐఎంఏ కరీంనగర్ శాఖకు జీవితకాల గౌరవ సలహాదారుగా నేటి వైద్యులకు, ఆసుపత్రులకు చక్కటి మార్గనిర్దేశనం చేస్తూ వచ్చిన డా: భూం రెడ్డి వ్యక్తిత్వం మహోన్నతం, ప్రవర్తన ప్రశంసనీయం. ఆయన సరళ జీవన విధానం, రోగుల పట్ల చూపే ప్రేమ, సమాజంతో ఎనలేని పౌర సంబంధాలు ఆయన వ్యక్తిత్వాన్ని మరింత ఇనుమడింపజేశాయి. కరీంనగర్‌లో చలిమెడ ఆనందరావు మెడికల్ కళాశాల, రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి, కరీంనగర్ ఐఎంఏ భవన నిర్మాణం, శుశ్రూత క్యాన్సర్ ఆసుపత్రి లాంటి ముఖ్య ఆసుపత్రుల స్థాపనలో ప్రధాన భూమికను నిర్వహిం చారు. ముఖ్యంగా ఆర్‌బివిఆర్ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం- కరీంనగర్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఆయన చూపిన చొరవ, చేసిన కృషి నేటికీ అందరి మనస్సుల్లో నాటుకొని పోవడం హర్షదాయకం.

**వైద్యోనారాయనోహరి:**

డా: భూం రెడ్డి అతి సాధారణంగా కనిపించే అపర మేధావి. ఎన్నడూ నేల విడిచి సాము చేయని మహామనీషి. మానవీయతకు చిరునామా, మనుషుల్లో దేవుడు, వైద్యోనారాయనోహరి. సరోజినీ దేవిని వివాహమాడిన డా: వి భూం రెడ్డికి సుపుత్రుడు ప్రముఖ వైద్యులు డా: వి. సూర్యనారాయణ రెడ్డి, ముగ్గురు యోగ్యులైన కుమార్తెలు ఉన్నారు. నేడు డా: వి. భూం రెడ్డి కుటుంబంలో పలువురు వైద్య నిపుణులు ఉండడం, వారు ప్రజా సేవలో పునీతులు కావడం ఉత్తర తెలంగాణ ప్రజలు చేసుకున్న పుణ్యంగా భావిస్తారు. డా: భూం రెడ్డి చేయి పడితేనే రోగులకు ఉపశమనం కలిగేది అంటే నమ్మశక్యంగా ఉండని వాస్తవం. డా: భూం రెడ్డి విస్తృత పౌర సంబంధాలను కలిగి ఉండడం, ఆయన వైద్య చికిత్సలతో బయట పడిన రోగులు/కుటుంబాలు బోరున విలపించడం, అందరినీ ఆత్మీయంగా పలకరించడం అనుభవించిన వారందరూ నేడు అశ్రునయనాలతో ఆయనకు తుది వీడ్కోలు పలకడం జరుగుతోంది.గత కొన్ని రోజులుగా వయస్సు రీత్యా పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ, 09 జూన్ 2025 సాయంత్రం 4:40 గంటలకు తుది శ్వాస విడిచారు. అతి సాధారణ కూలీ నుంచి మంత్రుల వరకు అందరూ ఆయన చేసిన వైద్యపరమైన, ఇతర రంగాల సేవలను గుర్తు చేసుకుంటూ కంటతడి పెట్టడమే ఆయన చేసిన అమూల్య సేవలకు నిదర్శనం. ఆయన చూపిన బాటలో నేటి తరం వైద్యులు నడవాలని, ఆయన ఎదిగిన క్రమం నేటి యువతకు ప్రేరణ కావాలని, ఆయన చూపిన వాత్సల్యం నేటి పౌర సమాజానికి దారి దీపం కావాలని కోరుకుందాం, "డా: భూం రెడ్డి అమర్ రహే" అంటూ కన్నీటి నివాళులు అర్పిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం సీపీఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**అనంతపురం 10:**పుట్లూరు మండలంలోని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ బి కె ఎం యు ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపు మేరకు వెలుగు ఆఫీస్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీగా ర్యాలీ ధర్నాచేపట్టడం జరిగిందని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి పెద్దయ్యతెలిపారు ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సమస్యలను పూర్తిగా పక్కన పెట్టినది. అధికారం లోకి రాకమునకు ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అమలు చేస్తామని వాగ్దా నాన్ని చేశారని ఇంతవరకు ఆ హామీలు అమలు నోచుకోలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులు పేదల సమస్యల పక్కన పెట్టడం జరిగినదని దేశఆర్థిక అభివృద్ధికి వారి గొప్ప సహకారం ఉన్నప్పటికీ .కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల యొక్క నిర్లక్ష్యకారణంగా వారి జీవన ఇతర గ్రామీణ పేదల అభ్యున్నతి కోసం డిమాండ్ చార్టర్ ను తమరికి సమర్పిస్తున్నామని తక్షణమే ఈ క్రింది సమస్యల పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లి కృషి చేయాల్సిందిగా కోరుతున్నమన్నారు చార్టర్ ఆఫ్ డిమాండ్స్ వ్యవసాయ కార్మికులకు సాధికారత కల్పిం చడానికి, శతాబ్దాలుగా డిమాండ్ చేస్తున్న సమగ్ర కేంద్ర చట్టాన్ని అమలు చేయాలి. వారి హక్కులు మరియు ప్రయోజనాలు కాపాడాలని అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలు మరియు ఇతర గ్రామీణ కార్మికులకు రక్షణ కోసం చట్టబద్ధమైన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని దేశంలో భూమి పంపిణీ ఒక ముఖ్యమైన సమస్యగా






ఉందివ్యవసాయ కార్మికులు దేశంలో అత్యంత నిరుత్సాహానికి గురైన కార్మిక వర్గం భూ సంస్కరణలు దేశంలో సంపూర్ణంగా మిగిలి పోయాయని ప్రకటించిన మిగులు భూమి మరియు ప్రభుత్వాన్ని రకాల భూములనుభూమిలేని వారందరికీ దళితులకు వ్యవసాయ కార్మికులకు, గిరిజనులకు మరియు సన్న కారు పేద రైతులకు పంపిణీ చేయాలని కౌలు రైతుల రక్షణ మరియు భూమిలేని కుటుంబాలకు తగిన ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఐ ఎ ల్ ఓ యొక్క మంచి పని యొక్క చట్టం లో ఉపాధికి హామీ ఇవ్వాలంటే నిరంతరం ఉపాధి ఉద్యోగ భద్రత సామాజిక భద్రత మరియు సామాజిక సంభాషణ ఎంజిఎన్ఆర్ఈజిఏ కింద రెండు వందల రోజుల పని రోజువారి వేతనం ఏడు వందల రూపాయలు చట్ట ప్రకారం అమలు నిర్ధారించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పెండింగ్లో ఉన్న బకాయిలు వడ్డీతో తక్షణం చెల్లించాలని వ్యవసాయ కార్మికులకు 55 సంవత్సరాల వయసులో వారికి నెలకు పది వేలు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని ఏ డబ్ల్యూ ఏ ఎస్ యోజన కింద యూనిట్కు పది లక్షలు ఇవ్వాలని కేరళ నమూనాలో సార్వత్రిక ఆరోగ్య సంరక్ష వ్యవస్థలు అమలు చేయాలనిఎల్ కేజీ నుండి పీజీ వరకు అందరికీ ఫీజు లేని నాణ్యమైన విద్య అందించాలని ఎస్సీ ఎస్టీ ( అత్యాచారాల నిరోధక ) చట్టంలోని నిబంధనలను కఠినంగా అమలు చేయాలని వేగవంతమైన విచారణ నిర్ధారించడం అన్ని జిల్లాల్లో ప్రత్యేక కోట్లు ఏర్పాటు చేయాలని ప్రైవేటు రంగాల్లో రిజర్వేషన్లు తప్పనిసరి చేయాలని ప్రభుత్వ రంగాల్లో బ్యాక్ లాగ్ ను వెంటనే పూరించాలని ప్రమోషన్ లో రిజర్వేషన్ పునర్దిం చాలని కేంద్ర బడ్జెట్లో ఎస్సీ ఎస్టీ ప్రణాళిక కోసం కేటాయించిన నిధులను వెంటనే విడుదల చేయాలని దేశవ్యాప్తంగా కుల గణన ను సాధారణ జనాభా గణాలతో పాటు నిర్వహించాలని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తక్షణమే అమలు చేయాలని ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలు మేరకు గ్రామాలలో 3 సెంట్లు పట్టణాలలో 2 సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఓబుళపతి పెద్దన్న బాలు, వెంకట శివనారాయణ నడిపినారాయణలక్ష్మి నారాయణ రాంబాబు దేవరాజు నారాయణతదితరులుపాల్గొన్నారు

## షైనింగ్ స్టార్ అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

**అనంతపురం 10:**గార్లదిన్నె మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన ఎస్సీ విద్యార్థి జె.అమూల్య (తండ్రి బాలకృష్ణ )కేజీబీవీ గార్లదిన్నె పాఠశాల లో పదవ తరగతి మార్కుల్లో మండలంలో రెండో ర్యాంకు సాధించి కలెక్టర్ చేతుల మీదుగా సైనింగ్ స్టార్ అవార్డు ప్రశంసా పత్రం 20వేల నగదు తీసుకోవడం జరిగింది. మంచి మార్కులు సాధించి షైనింగ్ స్టార్ పత్రం పొందిన అమూల్య ను విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తరఫున ఆ విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశాము ఇంకా మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా తెలియజేశాం. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, డివిజనల్ సభ్యులు లోలూరు కుల్లాయప్ప విద్యార్థి తాత అసిత్తు, సావిత్రమ్మ,నాగేంద్ర రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వ్యవసాయ విధానంలో లోపం

**● సమగ్ర సాంకేతికతకు దూరం**

**● అనుబంధరంగాలకు దక్కని ప్రోత్సాహం**

**న్యూఢిల్లీ,జూన్10:** కేంద్రం మద్దతు ధరలు ప్రకటించి..రైతుకు అండగా ఉన్నామని చెప్పడం...అయినా రైతుల పరిస్థితి మారడం లేదు. ఇటీవలే మద్దతు ధరలను కేంద్రం సవరించింది. వరి మొదలుకుని పలు పంటలకు మద్దతు ధరలను పెంచింది. అయితే వ్యవసాయ ముఖచిత్రం మారినా...ఆర్థికంగా రైతులు, దానిని నమ్ముకున్న ఇతర పనివాళ్లు బాగు పడడం లేదు. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. నూనెల ధరలు మండుతున్నా నూనెగింజల ఉత్పత్తిని ప్రోత్సహించడం లేదు. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూసారం తగ్గుతోంది. ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం ఉన్నా..లేకున్నా ఇబ్బడి ముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. అలాగే మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. పంటల విధానంలో మార్పులు రావాలని రైతులతో పాటు, శాస్త్రవేత్తలు, నిపుణులు కూడా కోరుకుంటున్నారు. నిజానికి కార్పోరేట్ లేదా ఇతర కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం కానుంది. అయినా ఈ విషయంలో ప్రభుత్వాలది నిర్లక్ష్య ధోరణి తప్ప మరోటి కాదు. నేటికీ పంటల విధానం, కొనుగోళ్ల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. ధాన్యాగారాల్లో మగ్గుతున్న ధాన్యం దేశం దాటి పోవడం లేదు. వాటిని ఇతర దేశాలకు అమ్ముకునేలా విధానాలు అమలు కావడం లేదు. బహుళజాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయానికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకుంటే దేశంలోని సగం దరిద్రం పోతుంది. ఈ క్రమంలో సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇస్తే అంతర్జాతీయంగా మన పంటలకు డిమాండ్ కూడా పెరుగుతుంది. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయ భూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసుకుని.. అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని





రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్దికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిది. తెలంగాణలో పండే జొన్న, మక్కజొన్న,సజ్జ పంటలకు సరైన ధరలు రావడం లేదు. రైతులను ఆదుకున్నామని చెబుతున్న ప్రభుత్వాలు..క్షేత్రస్థాయిలో రైతులు ధాన్యం కొనాటంలూ ఆందోళన చేస్తున్నా పట్టించుకోని దౌర్భాగ్యం నేటికీ కనిపిస్తోంది. రైతుల గురించి మాట్లాడుతున్న పాలకులు ధాన్యం కొనుగోళ్లలో వస్తున్న ఆందోళనలను పట్టించుకోవడం లేదు. ముందుగా వానాకాలం ... తరవాత యాసంగిలో ఏ ధాన్యం వేయాలో మండలాల వారీగా నిర్ణయించి.. రైతులకు సూచనలు చేయాలి. అవసరమైతే వారినిచైతన్యం చేయాలి.కానీ అందుకు భిన్నంగా ప్రభుత్వాలు వ్యయసాయ విధానాలను కొనసాగిస్తున్నారు. నిజానికి ధాన్యం కొనుగోలు అన్నది ఒక పంటకు ముందే నిర్ణయించాలి. ఏ పంట వేయాలో ముందే చెప్పాలి. కానీ అదేమీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మీద కేంద్రం...కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వాలు దుమ్మెత్తి పోసుకోవడం సరికాదు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఒకరి మీద ఒకరు నెపం నెట్టేసుకోవడం తప్ప ధాన్యం నిల్వలను కొనేందుకు నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు రావడం లేదు.

# అక్షర సంకల్పానికి తూట్లు !

ప్రతి ఆవాసంలోనూ స్కూలు పెట్టి పిల్లలకు విద్యను చేరువ చేయాలన్న సంకల్పంతో ఏర్పాటు చేసిన ఏకోపాధ్యా పాఠశాలలు కనుమరుగు అయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలను ఓ క్రమపద్దతిలో ప్రైవేట్ పాఠశాలలు మింగేశాయి. దీంతో మారుమూల గ్రామాల ప్రజలకు ప్రైవేట్ స్కూళ్లు దిక్కయ్యాయి. వారు మెల్లగా గ్రామాలకు బస్సులను పెట్టి, మండల కేంద్రాల్లో స్కూళ్లు పెట్టి, అందమైన బొమ్మలు చూపి ముగ్గులోకి దించుతూ వచ్చారు. ఇలాగత దశాబ్దకాలంగా ప్రైవేట్ స్కూళ్ల విజృంభణతో ప్రభుత్వ పాఠశాల లు కనుమరుగు అయ్యాయి. ఉమ్మడి ఏపిలో ఇలా అనేక స్కూళ్లు మూతపడ్డాయి. రాష్ట్ర విభజన తరవాత కూడా పాలకులు ఇదే ధోరణి అవలం





బించడంతో అనేక పాఠశాలలు మూతపడ్డాయి. డిఎస్సీల గొడవ, జీతాల గొడవ లాంటివి లేకుండా చేసే కుట్రలో భాగంగా అనేక స్కూళ్లను మూసేశారు. ఘనత వహించిన తెలంగాణలో కెసిఆర్ సర్కార్ ఈ విషయంలో వడివడిగా అడుగులు వేసింది. అందుకే విద్యారంగంలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం చూపలేదు. పేదలకు విద్య అందించాలన్న ఆలోచన లేకుండా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. ఇంగ్లీష్ మీడియం ఆశ చూపి స్కూళ్ల విలీనంతో చిన్నపిల్లలు తమ సమీప స్కూళ్లకు వెళ్లే అవకాశం కోల్పోయేలా చేసిన ఘనతను నాటి సిఎం జగన్ సాధించారు. ఒకప్పుడు విద్యను గ్రామస్థాయికి తీసుకుని వెళ్లాలన్న సంకల్పంతో ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్రారంభించారు. చిన్న గ్రామానికి కూడా స్కూలు ఉండాలన్న సంకల్పం వచ్చింది. అక్కడ ఒక్కరే టీచర్‌ను నియమించి నడిపించారు. దీంతో అనేక గ్రామాల్లో ఏకోపాధ్యాయ స్కూళ్లు ఏర్పడ్డాయి. తల్లిదండ్రులు తమపిల్లలను ఉన్న ఊర్లోని స్కూలుకు పంపడం వల్ల అక్షరజ్ఞానం వచ్చింది. ఇది అక్షరాస్యతకు తోడ్పడింది. అక్షరాస్యతను పెంచే క్రమంలో ఇదో విప్లవాత్మక చర్యగా చూడాలి. ఈ లక్ష్యం దెబ్బతినకుండా ప్రభుత్వాలు మరింత పకడ్బందీగా విద్యావ్యవస్థను అమలు చేయాల్సింది పోయి వాటిని మూతేశారు. ప్రభుత్వాలు జీతాల భారం తగ్గించుకునే క్రమంలో స్కూళ్ల విలీనం చర్యలకు పూనుకున్నాయి. దీనివల్ల సామాన్యులకు ప్రభుత్వ విద్య దూరం అయ్యింది. ఇది కూడా కార్పోరేట్ కుట్రలో భాగమే అని చెప్పాలి. వారు వెనకవుండి ఆడించిన కారణంగానే ప్రభుత్వాలు ఈ చర్యలకు దిగాయి. ఈ సమస్యను అర్థం చేసుకోకుండా ప్రాథమిక పాఠశాలలను.. ప్రాథమి కోన్నత, ఉన్నత విద్యాపాఠశాలల్లో విలీనం చేసారు. గతంలో పాలించిన జగన్ నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. మా పాఠశాలను వేరే పాఠశాలలో విలీనం చేయవద్దంటూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. నిజానికి ప్రతి గ్రామానికి పాఠశాల ఉండాలన్న సంకల్పం దెబ్బతనికుండా చూడాల్సిన ప్రభుత్వం విలీనం పేరుతో ఇలా చేయడంతో సామాన్యులకు విద్యను దూరం చేశారు. అలాగే ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే తంతు కొనసాగింది. ఇలా వందలాది పాఠశాలలను మూసివేశారు. ఇదంతా కుట్రపూరితంగా జరిగిన కార్యక్రమంగా గుర్తించాలి. దీంతో ప్రైవేట్ విద్యా సంస్థలు తమ విస్తరణకు అవకాశంగా తీసుకున్నాయి. గ్రామాలకు బస్సులను నడుపుతూ, మండల కేంద్రాల్లో స్కూళ్లను పెడుతూ, వాటిని పెంచుకుంటూ వచ్చారు. దీంతో విధిలేక తల్లిదండ్రులు ఇంటిముందుకు వచ్చే బస్సులో తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. దీంతో వారిపై ఆర్థికభారం పడుతోంది. అనివార్యంగా ఇప్పుడు గ్రామాల్లో ప్రజలు తమ పిల్లను ప్రైవేట్ స్కూల్లకు బలిచేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం పెట్టాలన్న సంకల్పం మంచిదే అయినా గ్రామాలకు పాఠశాలలను దూరం చేయడం మాత్రం సరికాదు. ప్రాథమిక పాఠశాలలను విలీనం చేయడం ద్వారా తమ పిల్లలు బడులకు దూరమవుతారంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు ప్రభుత్వం వెంటనే గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. సంస్కరణల పేరుతో పాఠశాలలను మూసివేస్తామంటే ఎలాగని గతంలోనే ఎపి హైకోర్టు నిలదీసింది. జాతీయ విద్యావిధానమంటూ విద్యాహక్కు చట్టానికి విరుద్ధంగా పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఎలా చేపడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని పాటిస్తున్నట్లు కనిపించడం లేదని కూడా హైకోర్టు అభిప్రాయ పడింది. ప్రాథమిక విద్య మాతృభాషలోనే ఉండాలని విద్యా హక్కు చట్టం చెబుతోంది. సర్కారు చర్యలు విద్యా వ్యవస్థను బలపరిచేలా ఉండాలే కానీ నిర్వీర్యం చేసేలా ఉండకూడదని పాలకులగుర్తించడం లేదు. నూతన విద్యా విధానం అమలు పేరుతో పాఠశాల విద్య దెబ్బతినకుండా, పిల్లలకు పాఠశాలలు దూరం కాకుండా చూసుకోవాలి. పాఠశాలల విలీనం, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ద్వారా స్కూళ్ల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయరాదు. స్కూళ్లను పెంచి, సౌకర్యాలు కల్పించి, టీచర్లను పెంచడం ద్వారా మరింత పటిష్టంగా ప్రభుత్వ విద్య అమలయ్యేలా చూడాలి. ప్రభుత్వ అనాలోచిత చర్య కారణంగా చిన్నారులు, బాలికలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉంది.



## ఆషాఢ బోనాలకు దగ్గర పడుతున్న

# సమయం

**● ముందస్తు ఏర్పట్లో అధికార గణం**

**హైదరాబాద్,జూన్10:** మరికొన్ని రోజుల్లో ఆషాడ మాసం రానుంది. ఈ నేపద్యంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలూ బోనాల జాతరను జరుపుకునేందుకు రెడీ అవుతున్నాయి. ఈ నెల 26వ తేదీ నుంచి ఆషాడ మాసం ప్రారంభం కానుంది. అయితే మొదటి రోజే గురువారం రావడంతో జూన్ 26వ తేదీ నుంచే బోనాల సంబురాలు ప్రారంభం కానున్నాయి. జూన్ 26న ఆషాడం మాసం ప్రారంభం కానుంది. ఆరోజు గురువారం కనుక తొలి బోనం గోల్కొండ లోని అమ్మవారికి సమర్పించడంతో బోనాల సంబురాలు ప్రారంభం అవుతాయి. ఆషాఢ మాస బోనాల ఏర్పాట్ల గురించి ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు చేస్తోంది. అధికారులకు సూచనలు ఇస్తోంది. జంట నగరాల్లోని మొత్తం 28 ఆలయాల్లో ఆషాఢ బోనాల జాతర ఘనంగా జరపాలని చెప్పారు. భక్తులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు రావొద్దని.. బోనాల పండగను జరపడం కోసం ఎక్కడ లోటు- లేకుండా ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని.. ప్రభుత్వం నుంచి ఇప్పటికే రూ 20 కోట్ల మంజూరు చేశామని చెప్పారు. ఒకవేళ బోనాల ఏర్పాట్లకు ఈ డబ్బులు సరిపోలేదు ఇంకా కావాలంటే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్నీ తీసుకెళ్దామని.. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భక్తులకు ఇబ్బందులు ఎక్కడా రానివ్వకుండా ఏర్పాట్లు- చేయాలనీ అధికారులకు సూచించారు. ఆషాఢ మాస బోనాలు సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం అందరి మీద ఉండాలని.. గతంలో ఏర్పాట్లు- చేసే సమయంలో జరిగిన సమస్యలను దృష్టిలో పెట్టుకుని.. మళ్ళీ జరగకుండా ఈ ఏడాది ముందస్తు గా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎ÷-లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేసుకుని ముందుకు వెళ్ళాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. గోల్కొండ తర్వాత వరసగా బల్కంపేట, ఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజ బోనాలు ఉంటాయి. ఈ బోనాల సందర్భంలో విధులను నిర్వహించే అధికారులు.. ఉద్యోగంలా భావించకుండా.. ఒక సేవ చేస్తున్నామని భావించాలని చెప్పారు. ఎందుకంటే సాంస్కృతిక కార్యక్రమాలు దైవ చింతనతో జరగాలని అన్నారు.



# కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం

**- మాట ఇచ్చి నిలబెట్టుకున్న రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి**
**- సీఎం రేవంత్ చొరవతో బలహీన వర్గాలకు మంత్రి వర్గంలో ప్రాధాన్యం**
**- బహుజనులకు అందులో ముఖ్యంగా ముదిరాజ్ లకు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటాం**
**- స్థానిక సంస్థల ఎన్నికల్లోను అన్నివర్గాలకు ప్రాధాన్యత**
**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్**
**- రాహుల్ గాంధీ, రేవంత్, పీసీసీ చిత్రపటాలకు పాలాభిషేకం**



**పటాన్ చెరు** :కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ మంత్రి వర్గ కూర్పులో బహుజనులకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేష్ గౌడ్ చిత్రపటాలకు చిట్కుల్ లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో మహబూబ్ నగర్, కరీం నగర్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, మెదక్, జయశంకర్ భూపాల పల్లి జిల్లాల ఎన్ఎంఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధు లతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ...ఎన్నికల ముందు అన్ని వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ బహుజన రాజ్యాధికారం సాధిస్తామని ప్రకటించిన రాహుల్ గాంధీ అందుకు అనుగుణం గా నిర్ణయం తీసుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు.తెలంగాణ మంత్రివర్గం లో సామాజిక సమీకరణల ఆధారంగా బీసీ ముదిరాజ్ నుంచి వాకాటి శ్రీహరి, ఎస్సీ సామాజిక వర్గం నుంచి వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ లకు మంత్రి పదవులు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే బడుగు బలహీన వర్గాల నాయకులకు ముఖ్యంగా ముదిరాజ్ బిడ్డకు మంత్రి వర్గంలో పెద్ద పీట వేశారని కొనియాడారు. బీసీ కుల గణన చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిన రేవంత్ సర్కార్ జనాభా దామాషాను ఆచరణ లో పెట్టీ మంత్రి వర్గంలో అన్ని కులాలను భాగస్వామ్యులను చేశారని వివరించారు. బహుజనులకు పెద్ద పీట వేసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలంతా రుణపడి ఉంటామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ అన్ని కులాలకు అవకాశాలు కల్పించాలని కోరారు.

# విజయవంతంగా ముగిసిన ఎఫ్ డీపీ

**- ప్రధాన శిక్షకులుగా పాల్గొన్న ఐఐటీ మద్రాసు, మహీంద్రా విశ్వవిద్యాలయాల ఆచార్యులు**

**పటాన్ చెరు** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరా బాదులో కంప్యూటర్ ఆర్గనైజేషన్, ఆర్కిటెక్చర్ పై నిర్వహించిన వారం రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్ డీపీ) విజయవంతంగా ముగిసింది.స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని కంప్యూటర్ సైన్స్, కృత్రిమ మేధస్సు-డేటా సైన్స్ (ఏఐ&డీఎస్) విభాగాలు సంయుక్తంగా ఈ ఎఫ్డీపీని హైబ్రిడ్ విధానం (ఆన్ లైన్, ఆఫ్ లైన్)లో నిర్వహించి, గీతం మూడు ప్రాంగణాల ఆచార్యులకు తగిన మార్గనిర్ధేశనం చేశారు. ఐఐటీ మద్రాసు ప్రొఫెసర్ మధు ముత్యం, మహీంద్రా విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ భార్గవ రాజారాం, డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆలపాటి వంటి ప్రముఖ నిపుణులు (రిసోర్స్ పర్సన్లు) విస్తృత శ్రేణి అంశాలను వారికి విశదీకరించారు. వీటిలో హార్డ్ వేర్ ఫండమెంటల్స్, మెయిన్ మెమరీ ఆర్కిటెక్చర్, ఇన్ స్ట్రక్షన్-లెవల్ ప్యారలలిజం, క్యాచి మేనేజ్మెంట్, సిస్టమ్ ఆప్టిమైజేషన్ టెక్నిక్ వంటివి ఉన్నాయి. వాటిపై లోతైన అవగాహన ఏర్పడేలా అభ్యాస అనుభవాన్ని గీతం అధ్యాపకులలో వారు మెరుగుపరిచారు. స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి, సీఎస్ఈ డీన్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్, అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ శాంతి చిలుకూరి, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, ఏఐ%డ%డీఎస్ విభాగాధిపతి ప్రొఫెసర్ వి.శిరీష నేతృత్వంలో, డాక్టర్ యు. శ్రీనివాసరావు, శ్రీసౌమ్యల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు. ఈ వారం రోజుల అధ్యాపక వికాస



కార్యక్రమంలో గీతం హైదరాబాదు, బెంగళూరు, విశాఖపట్నం ప్రాంగణాలలోని 70 మంది అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది ఆయా ప్రాంగణాల మధ్య సమన్వయ సహకారాలతో పాటు విద్యాభివృద్ధిని కూడా పెంపొందించింది అనడంలో అతిశయోక్తి లేదు.

# ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వాల కనీస బాధ్యత...

**హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సందర్శనలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**

నిరుపేదలకు పూర్తిగా ఉచితంగా వైద్యం అందించడం ప్రజా స్వామిక వ్యవస్థలో ప్రభుత్వాల కనీస బాధ్యతని , ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్యం అందించినప్పుడే సర్కార్ ధావాఖానాలపై లపై నమ్మకం ఏర్పడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం రోజున హుజురాబాద్ పట్టణ బిజెపి శ్రేణులతో కలిసి స్థానిక ప్రభుత్వాసుపత్రిని గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల పై, రోగుల సమస్యల గురించి ఆయన ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది, వైద్యులను కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ప్రజల ఆరోగ్య భద్రత పట్ల నిర్లక్ష్యం చూపుతుందన్నారు. ముఖ్యంగా నిరుపేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సదుపాయాలు అందే పరిస్థితి లేదని ఆరోపించారు, పలు వైద్య విభాగాల సేవలు అరకొరగా అందే దుస్థితి లు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వాసు పత్రిలో వైద్య సేవలు సరిగా లభించకపోవడంతో, నిరుపేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వైద్యం కోసం భూములు , ఇల్లు , వాకిలి అమ్ముకునే పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రజలకు ప్రభుత్వాసుపత్రిలో, అన్ని రకాల వైద్య సేవల తో నాణ్యమైన వైద్యం అందించడానికి రాష్ట్ర



ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వా సుపత్రులలో మౌలిక వసతుల కల్పన కోసం తగిన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా హుజరాబాద్ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు లభించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ఆసుపత్రిలో రోగులు పలు వైద్య సేవల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను నమ్ముకుని వస్తున్న ప్రజలకు, రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య భద్రత కోసం పెద్దపీట వేసిందని,ఆ దిశగా రాష్ట్ర ప్రభు త్వం కూడా ఆరోగ్య భద్రత కోసం ఆలోచించి తగిన నిర్ణయాలు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి హుజురా బాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి





ప్రభాకర్ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ రావుల వేణు మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు ఓడ్నాల చంద్రిక బిజెపి సీనియర్ నాయకులు ఎంసా ని శశిధర్ తిప్పబత్తిని రాజు సబ్బని రమేష్ యల సంజీవరెడ్డి అంకతీ వాసు వడ్నాల విజయ్ గంట సంపత్ కొల్లిపాక వెంకటేష్ పోతుల సంజీవ్ బోరగాల సారయ్య వృత్తిక్ దేవేంద్ర మాధవి బూత్ అధ్యక్షులు ఆవుల సదయ్య గుడిపాటి కొండల్ రెడ్డి యాట రాజేష్ కన్నా క్యాష్ వెంకటేష్ గుర్రం సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మోడీ ఎన్నికల్లో గెలిచి ప్రధాని అయితే దేశ ప్రజల మనసు గెలుచుకున్న గొప్ప నేత ఓవైసి

**దళిత, ముస్లిం ఓట్లను చీల్చి ఎంఐఎం గెలవకుండా కుట్రలు చేసి..బిజెపికి లాభం చేస్తున్న బల్దియా అధికారులు**
**ఎంఐఎంను కరీంనగర్లో బలోపేతం చేద్దాం..బల్దియాపై పట్టు నిలుపుకుంటాం**
**మేయర్ ఎంపికలో ఎంఐఎందే కీ రోల్ ఈద్ మిలాప్ లో ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**

**కరీంనగర్, జూన్ 10:**-ఎన్నికల్లో గెలిచి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయితే దేశ ప్రజల ఆత్మాభిమానాన్ని చూడమని వారి మనసులు గెలుచుకొని చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నేత అసదుద్దీన్ ఒవైసీ అని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. సోమవారం రాత్రి ఎంఐఎం పార్టీ కార్యాలయంలో బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈద్ మిలాద్ కార్యక్రమంలో గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ కరీంనగర్ పట్టణంలో కొంతమంది మున్సిపల్ అధికారులు బిజెపి పార్టీ నాయకులకు అడుగులకు, మడుగులు ఒత్తుతూ డివిజన్ల డీలిమిటేషన్ ప్రక్రియ అశాస్త్రీయంగా చేశారని మండిపడ్డారు. ఇందులో బిజెపి నాయకులు కీలకంగా వ్యవహరించి కావాలని ఎంఐఎంపై విమర్శలు చేసి దొంగే దొంగ అన్నట్లు వారి వ్యవహార శైలిఉందని దుయ్యబట్టారు. ఎంఐఎంపై ఆరోపణలు ప్రెస్ మీట్ పెట్టి చెప్పినప్పుడే ప్రజలకు అర్థమైందన్నారు. కొంతమంది మున్సిపల్ అధికారులు దళితులు, ముస్లింల మెజారిటీ ఓట్లను చీల్చి మున్సిపల్ కార్పొరేషన్ లో ఎంఐఎం పార్టీ గెలవకుండా కుట్రలు చేశారని ఆరోపించారు. ఇదే డివిజన్ల డీలిమిటేషన్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ ఎందుకు నోరు మెదపలేకపోతుందని ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు సంబం




ధించిన అభ్యంతరాలను ఎందుకు పరిగణలోకి తీసుకోకుండా తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. డీలిమిటేషన్ ప్రక్రియను పాత పద్ధతిలో ఉంచేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దళిత, ముస్లింలను అణగదొక్కాలని ప్రయత్నం చేస్తే ఆ అధికారులకు రాబోయే రోజుల్లో భంగపాటు తప్పదన్నారు. డీ లిమిటేషన్ ప్రక్రియను అశాస్త్రీయంగా, అసంబద్ధంగా చేసిన అధికారులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని, గుర్తింపు పొందిన ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించి డీలిమిటేషన్ ప్రక్రియను తిరిగి మరొక్కసారి చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన బిజెపి రాజకీయ లబ్ధి కోసం అధికారులను మచ్చిక చేసుకొని ప్రాకులాడిన ఎంఐఎం పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి నిలుస్తుందన్నారు. బల్దియాలో తన పట్టు నిలుపుకుంటుందన్నారు. ఎంఐఎం పార్టీని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్మాణ పరంగా, సంస్థాగతంగా మరింత రెట్టింపుగా బలోపేతం చేద్దామని, కరీంనగర్ బల్దియా పై ఆకుపచ్చ జెండా ఎగురవేయడానికి యువకులు, ప్రజలు స్వచ్ఛందంగా కంకణం కట్టుకొని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా 25 స్థానాల్లో పోటీ చేయబోతుందని, మెజార్టీ స్థానాల్లో గెలిచి, మేయర్ ఎంపికలో హీరో ఎంఐఎం పార్టీ పోషించబోతుందన్నారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే నిర్ణయాత్మక శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే 2028 అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని నిర్మాణ పరంగా, సంస్థగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పనిచేస్తుందని చెప్పారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కార్పొరేటర్ టికెట్లు అధిష్టానం మాత్రమే నిర్ణయిస్తుందని వెల్లడించారు. ఎవరికి టికెట్లు వస్తాయి అనే సందేహాలు తలెత్తుతున్నాయని అందరి అనుమానాలను నివృత్తి చేయడానికి గులాం అహ్మద్ ఈ సమాధానం ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ ఎంఐఎం నాయకులు సయ్యద్ బర్కత్ అలీ, హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాదిరి యూసుఫ్, ఖమరుద్దీన్, ఆతిన, ఖాజా, ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, షర్ఫుద్దీన్, నాయకులు అలీబాబా, అజర్, అన్నేమల్ల సురేశ్, సుధాకర్, బాలరాజు, శంకర్ బాబు, సాజిద్, అసిమ్, మాజిద్ హుస్సేన్, అబ్దుల్లా ఖాన్, షాకిర్ నహ్లా, ఇంతియాజ్ సుల్తాన్ మిర్జా తదితరులు పాల్గొన్నారు.

# గంజి నీళ్లు పారబోస్తున్నారా..? ఇలా వాడితే ఒత్తైన జుట్టు మీ సొంతం..! ట్రై చేయండి..



గంజి అప్లై చేసుకుంటే జుట్టు పొడిబారకుం డా ఉంటుంది.జుట్టు చిక్కులు పడకుండా మృదువు గా ఉండేందుకు రైస్ వాటర్ ఉపయోగపడుతుంది. జుట్టు మృదువుగా మారడంతో ఈజీగా స్టైల్ చేసుకోవచ్చు. రైస్ మీ జుట్టుకు కండీషనర్లా కూడా పని చేస్తుంది. ఇది జుట్టును ఆరోగ్యాన్ని కాపాడి మృదువుగా మారుస్తుంది.అన్నం వండిన తరువాత వచ్చే గంజితో అనేక లాభాలు న్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ రైస్ వాటర్ ఆరోగ్యానికి మాత్రమే కాదు.. అందానికి, జుట్టు సంరక్షణకు కూడా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. గంజిలో అమైనో ఆమ్లాలు, విటమిన్లు అధికంగా ఉంటాయి. ఈ రైస్ వాటర్ను జుట్టుకు అప్లై చేయడం వల్ల పెరుగుదలను వేగవంతం చేస్తుంది. గంజి నీళ్లలో ఉండే యాంటీఆక్సిడెంట్లు తల చర్మాన్ని శుభ్రంగా ఉంచుతాయి. గంజి నీళ్లు స్కాల్ప్పై ఉండే మలినాలను తొలగించడంలో సమర్థవం తంగా పనిచేస్తాయి. రెగ్యులర్గా రైస్ వాటర్ను ఉపయోగించడం వల్ల జుట్టు మెరుస్తుంది. నల్లని నిగారించే జుట్టు కోసం తరుచూ గంజిని అప్లై చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు. బియ్యం నీళ్లలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు తలపై దురద, డ్రై స్కాల్ప్ సమస్యలను తగ్గిస్తాయి. దీంట్లో విటమిన్లుంటాయి. ఇవి జుట్టును మాయిశ్చరైజ్ చేస్తాయి. సిల్కీగా, ఆరోగ్యంగా తయారు చేస్తాయి. మాడు దురదతో పాటూ చుండ్రు కూడా తగ్గిస్తుంది. సీబమ్ ఉత్పత్తిని నియంత్రించి మాడు పొడిబారకుండా మరీ జిడ్డుగా కాకుండా చేస్తుంది. బియ్యం నీళ్లలో ఉండే స్టార్చ్ వల్ల పేల సమస్య కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.రైస్ వాటర్ లో ఉండే ఇనాసిటోల్ జుట్టు రాలడాన్ని తగ్గించి కుదుళ్లను బలంగా తయారు చేస్తుంది. గంజి నీళ్లు జుట్టులో తేమ పోకుండా చూసుకుంటాయి. గంజి అప్లై చేసుకుంటే జుట్టు పొడిబారకుండా ఉంటుంది. జుట్టు చిక్కులు పడకుండా మృదువుగా ఉండేందుకు రైస్ వాటర్ ఉపయోగపడు తుంది. జుట్టు మృదువుగా మారడంతో ఈజీగా స్టైల్ చేసుకోవచ్చు. రైస్ మీ జుట్టుకు కండీషనర్లా కూడా పనిచేస్తుంది. ఇది జుట్టును ఆరోగ్యాన్ని కాపాడి మృదువుగా మారుస్తుంది.

# ఆకుపచ్చ యాపిల్ తింటే శరీరానికి ఏమవుతుందో తెలుసా..?



అలాంటి సమస్యలున్న వారికి వరం!ఇవి ఊపిరితిత్తులు, ప్యాంక్రియాటిక్, కొలన్ క్యాన్సర్స్ని దూరం చేస్తాయి. ముఖ్యంగా గ్రీన్ ఆపిల్స్లోని పీల్లో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి లివర్, కొలన్ క్యాన్సర్ సెల్స్ని తగ్గిస్తాయి. గ్రీన్ యాపిల్స్ లో ఉండే పీచు ఎక్కువగా తిన్న భావనను తగ్గిస్తుంది.ఇది బరువు తగ్గడంలో సహాయ పడుతుంది. గ్రీన్ యాపిల్ రసం ఉబ్బసం వచ్చే వారికి మంచి రెమిడీ.గ్రీన్ యాపిల్ జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. పేగు కదలికలను నియంత్రిస్తుంది, జీవక్రియను పెంచుతుంది. దీని చర్మంలో చాలా ఫైబర్ ఉంటుంది. పేగులు, జీర్ణవ్యవస్థ శుభ్రం చేస్తుంది. రక్తంలో ఆక్సిజన్ స్థాయిలను పెంచుతుంది. జింక్ -రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజనల్ జబ్బులు రాకుండా కాపాడుతుంది. ఎముకలను ఇది ఆరోగ్యంగా బలపరుస్తుంది. చర్మ క్యాన్సర్ను నివారిస్తుంది, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది థైరాయిడ్ గ్రంథి పనితీరును కూడా నియం త్రిస్తుంది.గ్రీన్ యాపిల్స్ లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఇన్ఫ్లమేషన్ తగ్గించి గుండె జబ్బులు రాకుండా కాపాడతాయి. గ్రీన్ యాపిల్స్లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గ్రీన్ యాపిల్స్ లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇది మెదడు కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. జ్ఞాపకశక్తి కోల్పోవడం, చిత్తవైకల్యం ప్రమాదాన్ని తగ్గిస్తుంది.గ్రీన్ ఆపిల్స్లో ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి ఊపిరితిత్తులు, ప్యాంక్రియాటిక్, కొలన్ క్యాన్సర్స్ని దూరం చేస్తాయి. ముఖ్యంగా గ్రీన్ ఆపిల్స్లోని పీల్లో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి లివర్, కొలన్ క్యాన్సర్ సెల్స్ని తగ్గిస్తాయి. గ్రీన్ యాపిల్స్ లో ఉండే పీచు ఎక్కువగా తిన్న భావనను తగ్గిస్తుంది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. గ్రీన్ యాపిల్ రసం ఉబ్బసం వచ్చే వారికి మంచి రెమిడీ.

# పోషక ఖజానా పర్పుల్ క్యాబేజీ..పవర్ ఫుల్ ప్రయోజనాలు తెలిస్తే..



పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ మంచి కొలెస్ట్రాల్ పెంచి చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. కళ్ళ ఆరోగ్యానికి పర్పుల్ క్యాబేజీ చాలా మంచిది. కంటి చూపు మెరుగుపరచడమే కాకుండా, కంటిశుక్లం రాకుండా కూడా ఇది సహాయ పడుతుంది. విటమిన్ సి ఎక్కువగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల శరీర బరువు తగ్గించడానికి ఇది తినడం మంచిది. ఫైబర్, ప్రోటీన్, విటమిన్ సి, కె, ఎ, ఫోలేట్, పొటాషియం, కాల్షియం, ఐరన్, కార్బోహైడ్రేట్, మెగ్నీషియం వంటివి పర్పుల్ క్యాబేజీలో ఉంటాయి. పోషకాలు నిండిన పర్పుల్ క్యాబేజీలో యాంటీఆక్సిడెంట్లు, అవసరమైన విటమిన్లు ఉంటాయి. ఇది రక్తపోటును నియంత్రించి గుండె జబ్బులను తగ్గిస్తుంది.ప్రతి సీజన్లో వచ్చే ప్రత్యేక కూరగాయలలో క్యాబేజీ ఒకటి. ఇది ఆరోగ్యానికి ఔషధ నిధిలా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అయితే, దాదాపు అందరూ ఆకుపచ్చ క్యాబేజీని ఎక్కువగా తింటూ ఉంటారు. కానీ, చాలా తక్కువ మందికి మాత్రమే ఊదా రంగు క్యాబేజీ, దాని ఉపయోగాల గురించి తెలిసి ఉంటుంది. కానీ, ఇందులో పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ సి మరియు ఐరన్ వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది బరువు తగ్గడం నుండి ఆర్థరైటిస్, అల్సర్ల వరకు సమస్యలలో ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.పర్పుల్ క్యాబేజీలో ఉండే విటమిన్ సి, కె, కాల్షియం ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ మంచి కొలెస్ట్రాల్ పెంచి చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. కళ్ళ ఆరోగ్యానికి పర్పుల్ క్యాబేజీ చాలా మంచిది. కంటి చూపు మెరుగుపరచడమే కాకుండా, కంటిశుక్లం రాకుండా కూడా ఇది సహాయపడుతుంది. విటమిన్ సి ఎక్కువగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పర్పుల్ క్యాబేజీలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

# మ్యాంగో జ్యూస్ - పాలు కలిపి ఎందుకు తాగకూడదు.. అసలు కారణం ఇదే!

తాజా మామిడి పండ్లను పాలలో కలపడానికి బదులుగా, వాటిని విడిగా తాగడం మంచిది. మీరు మామిడి మిల్క్షేక్ తాగాలని కోరుకుంటే, మామిడి పండినది, తీపిగా ఉందని, పాలు ఉడకబెట్టి చల్లబరిచినట్లు లేదా బాదం లేదా వోట్ పాలు వంటివి తయారు..వేసవి కాలంలో మార్కెట్లో మామిడి షేక్ అమ్మకాలు ప్రారంభమవుతాయి. మామిడి షేక్ త్రాగడానికి చాలా రుచి కరంగా ఉంటుంది. కానీ దానిని తాగడం మీ ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. ఆయుర్వేదం ప్రకారం.. పాలు, మామిడి కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు ఆయుర్వేద నిపుణులు. మామిడి అనేది సహజ చక్కెర, ఫైబర్ కలిగిన తీపి, గుజ్జులాంటి పండు. అయితే పాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకునే జంతువుల ఆధారిత ఉత్పత్తి.కలిపి తీసు కుంటే ఈ కలయిక జీర్ణక్రియలో సమస్యలను కలిగిస్తుంది.మరి పాలు, మామిడిని ఎందుకు కలి పి తినకూడదో తెలుసుకుందాం.మామిడితో సహా కొన్ని పండ్లతో పాలు కలపడం వల్ల టాక్సిన్లు ఏర్పడతాయని ఆయుర్వేదం హెచ్చరిస్తుంది. మామిడితో సహా కొన్ని పండ్లతో పాలు కలపడం వల్ల ప్రమాదం ఏర్పడుతుందని ఆయుర్వేదం హెచ్చరిస్తుంది. శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గుతుందని,చర్మ సమస్యలు,జీవక్రియ మందగించడానికి దోహదం చేస్తుందని చెబుతున్నారు. చర్మ సమస్యలు: మామిడి, పాలు కలిపి తీసుకోవడం వల్ల చర్మ సమస్యలు వస్తాయి. మామిడి, పాలు కలిపి తీసుకోవడం వల్ల మొటిమలు, దద్దుర్లు అలెర్జీలు వంటి చర్మ సమస్యలు వస్తాయి

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కేంద్ర విద్య శాఖ మంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట ప్రతినిధి: జూన్ 10**

11 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా హైదరాబాద్ నాంపల్లి లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ విచ్చేసిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి ఆహ్వానించిన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా బిజెపి అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎంపీలు, రాష్ట్ర పదాధికారులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు



**గుర్రంపోడు :జూన్ 11,**
బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం బీసీ యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో కేక్ కట్ చేసిన అనంతరం వృద్ధులకు, యాచకులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అణగారిన వర్గాల అభివృద్ధి కోసం నిత్య శ్రామికుడై అలుపెరుగని పోరాటం చేస్తున్న బహుజన సూర్యుడు - బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కి నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరాలని మనసారా ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, పట్టణ అధ్యక్షుడు విశ్వాధుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లిటిల్ ఛాంపియన్స్ స్కూల్ ని ప్రారంభించిన ఎస్సై పసుపులేటి మధు



**గుర్రంపోడు: జూన్ 10**
:నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో నూతనంగా స్థాపించిన లిటిల్ ఛాంపియన్స్ స్కూల్ ని స్థానిక ఎస్సై పసుపులేటి మధు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలతో గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ విద్యను అందుబాటులోకి తీసుకు వస్తున్న లిటిల్ ఛాంపియన్స్ వ్యవస్థాపకులు పిల్లి శ్రీనివాస్ ను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ అనుభవం కలిగిన ఉపాధ్యాయులతో నైతిక విలువలతో ఉత్తమ విద్యను అందించడానికి సిద్ధంగా ఉన్నామని, తల్లితండ్రులు తమ పిల్లలను నమ్మకంతో మా పాఠశాలకు పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యులు స్వామి, ఉపేందర్, నవీన్, హరీష్, నరేష్, చంద్రకళ,రమాదేవి, జోష్న, మంజుల, సుభి, సాక్షి పరిమళ, జీని,గ్రామ పెద్దలు జాల యాదయ్య,తగుళ్ల యాదయ్య, కురాకుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ 11 సంవత్సరాల పరిపాలన పూర్తి చేసిన సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది



**ఓదెల: జూన్ 10** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి ఆదేశాల మేరకు, ఓదెల మండలంలోని ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, ఓదెల మండలంలో మల్లికార్జున స్వామి దేవాలయం నందు అలాగే పోచమ్మ తల్లి దేవాలయం దగ్గర మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమానికి ఇన్చార్జిగా పెద్దపల్లి బిజెపి సీనియర్ నాయకు లు క్రాంతి రావడం జరిగింది .బిజెపి బిజెవైఎం నాయకులు పాల్గొనడం జరిగింది. బీజేవైఎం పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్, దాత రాకేష్,అనిల్ రావు, కుమార్ స్వామి, కారంగుల నవీన్,ఆది సతీష్, బిక్షపతి,తుడిరాజేందర్, సత్యనారాయణ,ముత్యాల సంతోష్, లింగాల గోపాల్ రెడ్డి, చర్లపల్లి రాజు,రామినేని రాజేంద్రప్రసాద్,గతం సాయి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## పేకాట సావరం పై దాడి

**8 మందిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సిర్పూర్ (టి)ఎస్.ఐ కమలాకర్**



**సిర్పూర్ టౌన్:జూన్10,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో టోకిని గ్రామ శివారులో ఉన్న వ్యవ సాయ భూమిలోని షెడ్ లో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులో తీసుకున్న పోలీసులు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం పేకాట ఆడుతున్నారని అందిన పక్క సమాచారం తో పోలీస్ సిబ్బందితో కలిసి రైడ్ చేసిన ఎస్ఐ కమలాకర్. 25,100,నగదు తోపాటు 8 చరవాణులు,9 చైర్లు,వాటర్ క్యాన్,రెండు జతల ప్లే కార్డులు,నాలుగు ద్విచక్ర వాహనాలు,స్వాధీ నం చేసుకొని ఒడ్డేటి నానయ్య,సర్వజిత్ మండల్,బేతం శ్రీనివాస్,మూట తిరుపతి,కారం రాజన్న,గాడి సంతోష్,డోంగ్రి నితిన్,ఒడ్డేటి శ్రీకాంత్, అనే ఎనిమిది మంది పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కమలాకర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్సై కమలాకర్ తో పాటు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి మహిళ వృద్ధురాలు మృతి



**కల్వకుర్తి:జూన్10,** కల్వకుర్తి పట్టణంలోని 08వ వార్డు సుభాష్ నగర్ కాలనీ కి చెందిన రుద్రాక్ష బాలమ్మ(65) అనే మహిళా వృద్ధురాలు మంగళవారం ఉదయం ఇంటి నీటి సంపులో పడి మృతి చెందింది 20వ వార్డు లో ఉండే బాలమ్మ కూతురు ఇంటి నుండి సోమవారం సుభాష్ నగర్ లో ఉన్న ఆమె ఇంటికి చేరుకుంది. మంగళవారం ఉదయం నీళ్ల సంపు లో పడినట్లు తెలుస్తోంది. బాలమ్మ కూతురు, కొడుకు తల్లి కనిపియట్లేదు అని ఇరుగు పొరుగు వారిని అడుగుతూ,పట్టణం అంత తిరిగి వచ్చారని తెలిపారు. ఇంటి వద్ద ఉన్న సీసీ కెమెరా ను గమనించి చూడగా సంపు పక్కన తిరుగుతూ కనిపించినట్లు ఉందని, సంపులో పడి నట్లు సీసీ కెమెరాలో గుర్తించి, బాలమ్మ మృతదేహాన్ని ఉదయం 11 గంటల సమయంలో సంపులో నుంచి బయటకు తీశారు. మృతురాలి కి ముగ్గురు కొడుకులు, ముగ్గురు కూతుర్లు ఉన్నారని, అయితే ఇద్దరు కొడుకులు మృతి చెందారని స్థానికులు తెలిపారు..

# పోయిన ప్రాణాలు తెచ్చి ఇవ్వగలరా ? : శీతల రోషపతి

**హుజుర్నగర్ : జూన్ 10,** :క్రికెట్ మ్యాచ్ లు, బోలె బాబాల ప్రదర్శనలు, సినిమా వేడుకలు ఇలాంటి ఎన్నో సందర్భాలలో మన భారతదేశంలో జనం భారీగా కదలిక వచ్చే ప్రదేశాలకు చట్టపరంగా అనుమతులు ఇవ్వడం ప్రభుత్వ అధికారుల బాధ్యత. ప్రాణాలు పోయిన తర్వాత హడావుడి చేసే ప్రభుత్వాలు ప్రాణాలను తెచ్చి ఇవ్వగలదా? అని టిఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ఆవేదన వ్యక్తం చేశారు. హుజూర్నగర్ లో గ్రామీణ హామాలీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరం జూలై నెలలో బోలె బాబా ఆయన తొక్కిన మట్టి కోసం ఆయన పాదం తాకిన దూళి కోసం భక్తులు ఆరాటపడుతూ తొక్కిసలాటలో దాదాపు 121 మంది మృతి చెందిన బాబా అడ్రస్ లేదు ఆయనకి క్లీన్ చిట్టి ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం పనికిరాని బోలె బాబా ఒక్కరికైన ప్రాణంపోయగలడా? అని ప్రాణాలు కోల్పోయిన కుటుంబ



సభ్యులు అడుగుతున్నారని అన్నారు. క్రికెటర్ లోని క్రికెటర్ ఆటగాళ్లని సినిమా హీరోలని బాబాల్ని కాపాడే ప్రభుత్వాలు ప్రజలకి ప్రాణం పోయగలరా?ఒకసారి ఆలోచించాలని, ఇప్పటికైనా చట్టపరంగా పర్మిషన్ ఇచ్చే పోలీస్ వ్యవస్థ పై ప్రభుత్వం ఎలాంటి ఒత్తిడి తెచ్చిన పర్మిషన్ ఇవ్వకుండా సామర్థ్యం గుర్తించి పరిమిషన్ ఇవ్వాలని ప్రజల ప్రాణాలను కాపాడాలని ఇలాంటి దుర్ఘటనలు భవిష్యత్తులో జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ హమాలీల కు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని వీరికి 55 సంవత్సరాల దాటిన ప్రతి ఒక్కరికి నెలకి ?5000/- పెన్షన్ ఇవ్వాలని, అర్హులైన హమాలీలకి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటిని ఇవ్వాలని ప్రభుత్వ అన్ని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జరిగే జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నాయకుడు గుండె బోయిన వెంకన్న యాదవ్, హమాలి యూనియన్ నాయకులు శంభయ్య,మట్టయ్య రామయ్య, వెంకటేశ్వర్లు, సైదులు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ పొందిన కమలాకర్ కు సన్మానం

**సిర్పూర్ (టి) జూన్ 10,**
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పుర్ (టి) మండల కేంద్రంలో ఇటీవలే గౌరవ డాక్టరేట్ పొందిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ ను ఆర్టీఐ,లైవ్ న్యూస్, సమాచార హక్కు రక్షణ చట్టం- 2005 సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా అధ్యక్షులు కబీర్, జిల్లా కోశాధికారి ఖుర్షీద్ హుస్సేన్ మాట్లాడుతూ సామాజిక రంగంలో గౌరవ డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. సమాజానికి సేవ చేయడం ద్వారా గుర్తింపు దానంతట అదే వస్తుంది అనడానికి కమలాకర్ నిదర్శనం అని అన్నారు. నిరంతరం గ్రామస్థాయి వరకు కమలాకర్ సమాచార హక్కు చట్టంపై, మానవ హక్కుల పై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, చట్టాలపై మరియు సైబర్ మోసాలపై నిరంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. నేటి యువకులకు విద్యార్థులకు సేవా కార్యక్రమాలు ఆదర్శమని అన్నారు. సమాజం కొరకు కష్టపడే వ్యక్తికి సరియైన గుర్తింపు డాక్టరేట్తో రావడం జిల్లా కమిటీ సభ్యులందరికీ సంతోషకరమని అన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ ముబారక్ హుస్సేన్, అవినాష్, జియా హుస్సేన్, తబారక్ హుస్సేన్, సజ్జద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సిద్ధి వినాయక క్లినిక్ తడ్కల్ లో సంతాన సాఫల్యత ఉచిత వైద్య శిబిరం

**డాక్టర్ ఆదుముల్లా శృతి సింధనూరి**

**సంగారెడ్డి,కంగ్టి,జున్ 10** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలోని శ్రీ సిద్ధి వినాయక క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్యత శిబిరాన్ని డాక్టర్ అదుముల్లా శృతి సిందునూరిమంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మహిళలలో అధికంగా పీరియడ్స్ ప్రాబ్లం, పౌష్టిక ఆహారాన్ని తీసుకోకపోవడం, అధికంగా బరువు ఎత్తడం వల్ల సంతానం కాకపోవడానికి ముఖ్య కారణాలని అన్నారు. పురుషులు అధికంగా మందు పిచికారి



చేయడం వల్ల మందు చల్లడం వల్ల, శుక్రకణాల లోపం వల్ల లైంగిక సంబంధాన్ని సరియైన కలవవలసిన రోజుల్లో కలవక పోవడంతో సంతాన సాఫల్యత సాధించకపోవడానికి ముఖ్య కారణాలని అన్నారు. సంతాన సాఫల్యత చేకూరాలంటే స్త్రీ పురుషులు వైద్య పరీక్షలు చేయించుకోవలసి వస్తుందని అన్నారు. పరీక్షలు నిర్వహించిన పిమ్మట వైద్యుల సలహాలు సూచనలతో మందు మాత్రలు స్వీకరించినట్లయితే సంతాన సాఫల్యత పొందవచ్చని అన్నారు. సంతాన సాఫల్యత అవగాహన కోసం ప్రతి 3 నెలలకి ఒకసారి ఉచిత వైద్య శిబిరం శ్రీ సిద్ధి వినాయక క్లినిక్ నందు నిర్వహిస్తామని అన్నారు వారితో పాటు క్లినిక్ యాజమాన్యం, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు

# శరీర దారుఢ్యానికి, మానసికోల్లాసానికి కరాటే శిక్షణ అవసరం: రాజ్ కుమార్ రెడ్డి

**విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి కరాటే, కిక్ బాక్సింగ్ విద్యార్థులకు బెల్టులు, మెడల్స్, షీల్డుల అందజేత**

**ఎల్బీనగర్:10 జూన్** శరీర దారుఢ్యానికి, మానసికో ల్లాసానికి కరాటే శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. యొద్ద గోజురియు స్పోర్ట్స్ కరాటే డు ఆర్గనైజేషన్ ఇండియా మాస్టర్ తీగల శ్రీనివాస్, కిక్ బాక్సింగ్ కోచ్ అరుణ్ సింగ్ ఆధ్వర్యంలో కరాటే, కిక్ బాక్సింగ్ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం ఉదయం హైదరాబాద్ ఎల్బీనగర్ లో బెల్టుల ప్రదానోత్సవాన్ని ఏర్పాటు చేశారు. బెల్టుల ప్రదానోత్సవానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బెల్టుల ప్రదానం చేయడంతో పాటు మెడల్స్, షీల్డ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కరాటే, కిక్ బాక్సింగ్ విభాగాల్లో విద్యార్థినీ విద్యార్థులకు మాస్టర్లు మంచి తర్ఫీదును ఇస్తున్నారని మాసర్ శ్రీనివాస్, కోచ్ అరుణ్ సింగ్ లను అభినందించారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డిని మాస్టర్లు శాలువలతో సత్కరించి, షీల్డ్ ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కోచ్



కార్తీక్, కిక్ బాక్సింగ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దేవేందర్, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మాస్టర్లు పాల్గొన్నారు.

# 7వ రోజు కు చేరుకున్న ధర్నా.. దిందా రైతులకు మద్దతుగా జర్నలిస్ట్ సూరన్న...

**రైతులు సాగు చేస్తున్న భూములు ఫారెస్ట్ అధికారులు తప్పుడు నివేదికలతోస్వాధీనంచేసుకుంటమంటువేధింపులు.. ఫారెస్ట్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు వెంటనే పోడు భూముల సమస్య పరిస్కారం చేయాలని డిమాండ్,, సూరన్న..**

**చింతల మానేపల్లి:జూన్ 10** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లి మండలపరిధిలోని దిందా గ్రామ రైతులు గత 3నెలల నుండి ఫారెస్ట్ అధికారులు రైతులు 40సంవత్సరాలనుండి సాగుచేస్తున్న భూములు స్వాధీనం చేసుకుంటా మంటు తీవ్ర ఇబ్బందులు, వేధింపులకు గురిచేస్తునందున, రైతులందరు ఐక్యతతో గత 7రోజులనుండి దిందా గ్రామసమీపన కోనప్ప నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తా మన్న హామీ తుంగలో తొక్కి బ్రిడ్జి పూర్తి చేయని బ్రిడ్జి వద్ద ధర్నా, నిరసన కార్యక్రమం చేస్తున్నాము. ఇట్టి రైతుల సమస్య సమాచారం తెలుసుకొని హుటాహుటిన హైదరాబాద్ నుండి దిందా రైతుల ధర్నా వద్దకు వచ్చి జర్నలిస్ట్ సూరన్న



రైతులకు దైర్యం ఇచ్చారు. అధైర్యాపడకండి, నేనున్నానని, భూముల సమస్య పరిస్కారం అయ్యేంత వరకు పోరాడి హక్కులు సాధించుకుందామని భరోసా ఇచ్చారు. అనం తరం వారు మాట్లాడుతూ ఇది ప్రభుత్వం ప్రజా పాలన ప్రజల వద్దకు పాలన అంటూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సభలలో సాగుచేసే భూములలో ఫారెస్ట్ అధికారులు వెళ్లి రైతులను ఇబ్బందులు పెట్టద్దు అంటూ ఒక పక్కా ఫారెస్ట్ అధికారులు రాత్రింబవాళ్ళు భూముల చుట్టూ కంచెవేసి వేసి కాపు కాస్తూ సాగు చేసే భూములలో ట్రాక్టర్ నాగళ్ళు లతో వెళ్తే అడ్డుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు మాట్లాడుతూ అధికారు లకు, ప్రజా ప్రతినిధులకు, మంత్రులకు, చెప్పిన పట్టించుకోవడం లేదని కంటి తడి పెడుతూ వాపోయారు. 2014వరకు పోడు భూములు మాత్రమే సాగుచేస్తామని,తర్వాత పొడుకోట్టిన భూములు వదిలి పెడతమని తేల్చి చెప్పారు. ప్రాణా లైనా అర్పిస్తాం, భూములు ఎట్టి పరిస్థితిలో వదలం అంటూ నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. సమస్య పరిస్కారం కానీ యెడల ఆందోళన కార్యక్రమం ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులు న్యాయం చేయాలని, ధర్నా నిరసన కార్యక్రమం రాత్రింబవాళ్ళు వంట వార్పు పోడు భూములలో చేస్తూ ఉంటున్నమని రాత్రి వేళలో అనుకోని ప్రమాదం ప్రాణ నష్టం జరిగిన ఫారెస్ట్ అధికారులు, ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాకు అవమానం

**కల్వకుర్తి:జూన్ 10,**
ల్వకుర్తి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాకు అవమానం జరిగింది. జాతీయ జెండా లో ఉన్న మూడు రంగుల త్రివర్ణ పతాకం చివరలో చినిగిపోయి ఉన్న కానీ అధికారులు మాత్రం జెండా వైపు కన్నెత్తి చూసే పరిస్థితి కనిపించడం లేదంటున్నారు పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి రోజు అధికారులు, సిబ్బంది తరుచూ వస్తుంటారు.. అయితే రోజు జాతీయ జెండా రేప రేపలాడుతున్న తీరును చూస్తున్నారు కానీ, జెండా చినిగిపోయి ఉన్నదా లేదా అని మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. జాతీయ జెండా అని ఆగస్ట్ 15, జనవరి 26 నాడు గౌరవించడం కాదు అని, భారత జాతీయ జెండాను ప్రతీ రోజు గౌరవించుకోవాలని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. దేశ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా జాతీయ పతాకానికి విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొందరు



# విపత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మన్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్.**

**పార్వతీపురం మన్యం జిల్లా : జూన్ 10, :** పార్వతీపురం మన్యం జిల్లా, విపత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ తెలియజేశారు. విపత్తులు కారణంగా ప్రజలకు ఇటువంటి అవంతినియ్య సంఘ టనలు, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా, ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నైరుతి రుతుపవనాలు రాక నేపథ్యంలో భారీ వర్షాలు, వరదలు సంభవిస్తే తక్షణమే రక్షణ చర్యలు తీసుకోవాలని , అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని, రెడ్ క్రాస్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, విఏఓలు, అధికారులందరూ అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.



# బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్..

## • 18 మంది సభ్యులతో భారత జట్టు

టీం ఇండియా ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. అక్కడ బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత, భారత జట్టు వైట్ బాల్ క్రికెట్‌లోకి తిరిగి వస్తుంది. ఆగస్టులో, నీలిరంగు జెర్సీలో ఉన్న జట్టు బంగ్లాదేశ్‌తో పరిమిత ఓవర్ల క్రికెట్ సిరీస్ కోసం పొరుగు దేశంలో పర్యటిస్తుంది. ఈ సమయంలో, భారత్ వర్సెస్ బంగ్లాదేశ మధ్య 3 వన్డేలతోపాటు టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడడనుంది. టీ20 సిరీస్‌లో ఎవరికి అవకాశం లభిస్తుందో అందరూ గమనిస్తూ ఉన్నారు. అందువల్ల బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ ముఖ్యమైనది. ఆ తర్వాత, భారత జట్టు ఆసియా కప్ ఆడాల్సి ఉంది. ఇది సెప్టెంబర్‌లో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో, ఆసియా కప్‌నకు సన్నాహాలను పరిగణనలోకి తీసుకుంటే, జస్ప్రీత్ బుమ్రా కూడా బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో చోటు దక్కించుకోవచ్చు. బుమ్రాకు తరచుగా అగ్రశ్రేణి జట్లతో జరిగే మ్యాచ్‌లకు విశ్రాంతి ఇస్తారని తెలిసింది. కానీ, ఆసియా ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుంటే, అతనిని ఖచ్చితంగా పరిశీలిస్తారు. అయితే, ఆసియా కప్ నిర్వహణ ఇంకా సందిగ్ధంలో ఉంది. కానీ, టోర్నమెంట్ జరిగితే బుమ్రా ఆడగలడు. జస్ప్రీత్ బుమ్రాతో పాటు, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ కూడా స్థానం దక్కించుకుంటారు. ఎందుకంటే వారిద్దరూ సీనియర్ ఆటగాళ్ళు. వీరితో పాటు, తిలక్ వర్మ కూడా చోటు దక్కించుకుంటాడు . దీంతో పాటు, యువ ఫాస్ట్ బౌలర్ అశ్విని కుమార్‌కు అవకాశం లభిస్తుంది. తరచుగా ఐపీఎల్‌లో బాగా రాణిస్తున్న ఆటగాళ్లకు మాత్రమే అవకాశం లభిస్తుందనే విషయం తెలిసిందే. ఈ కారణంగా, అశ్విని కూడా చోటు సంపాదించుకోవచ్చు. అతనితో పాటు, కరణ్ శర్మ కూడా అవకాశం పొందవచ్చు. ఐపీఎల్‌లో ఆడే ముంబై ఇండియన్స్ జట్టులో మొత్తం



ఆరుగురు ఆటగాళ్ళు వీరే. మిగిలిన ఆటగాళ్ల గురించి చెప్పాలంటే, బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్ లో కేఎల్ రాహుల్ కూడా తిరిగి జట్టులోకి రావచ్చు. 2025ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత అతను తిరిగి వస్తాడని మీడియా నివేదికలు పేర్కొన్నాయి. ఈ సీజన్‌లో అతను బ్యాటింగ్‌తో మంచి ఫామ్‌ను ప్రదర్శించాడు. అతను చివరిసారిగా 2022లో ఆడటం కనిపించింది. **టీం ఇండియా ప్రాబబుల్ స్క్వాడ్..** అభిషేక్ శర్మ, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), సంజూ శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, అవేష్ ఖాన్, రవి, సింఘ్‌దీప్, అశ్వినీ కుమార్, అశ్వినీ కుమార్.

# అశ్విన్‌కు భారీ ఫైన్



చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్?కు షాక్ తగిలింది. అంపైర్?పై కోపం ప్రదర్శించినందుకు అతడికి మ్యాచ్ రిఫరీ భారీ జరిమానా విధించారు. ఏంటీ ఐపీఎల్ టోర్నీ ముగిసింది కదా, మరి ఫైన్ ఎలా పడింది అనుకుంటున్నారా? మరి ఇది ఏ మ్యాచ్?లో జరిగిందంటే??అశ్విన్ ప్రస్తుతం 2025 తమిళనాడు ప్రీమియర్ లీగ్ టోర్నీలో ఆధుతున్నాడు. ఇందులో అశ్విన్ దుండిగల్ డ్రాగన్స్? జట్టుకు కెప్టెన్?గా వ్యవహరిస్తున్నారు. టోర్నీలో భాగంగా సోమవారం దుండిగల్ డ్రాగన్స్ - ఐడ్రీమ్ తిరుప్పూర్ తమిజాన్స్ మధ్య మ్యాచ్ జరిగింది. మ్యాచ్?లో సాయి కిషోర్ బంతిని స్వీప్ ఆడబోయిన అశ్విన్?ను అంపైర్ ఎల్?బీడబ్ల్యూగా ఔటిచ్చాడు. 5వ ఓవర్లో ఐదో బంతిని అశ్విన్ ప్యాడల్ స్వీప్ ఆడగా, బాల్ ప్యాడ్లను తాకింది. అశ్విన్ సింగిల్ కోసం పరుగెత్తగా, బౌలర్ అప్పీల్ చేశాడు. ఫీల్డ్ అంపైర్ కృతిక వెంటనే ఔటిచ్చింది. లెగ్ స్టంప్ ఆవల బంతి పిచ్ అయినట్లు రిప్లేలో స్పష్టంగా కనిపించింది. అయితే అశ్విన్, శివమ్ సింగ్ తొలి ఓవర్లోనే రెండు రివ్యూలు వాడేయడంతో, సమీక్ష తీసుకోడానికి ఛాన్స్ లేకుండా పోయింది. దీంతో తనను ఔటివ్వడంతో అశ్విన్‌కు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అంపైర్ వద్ద వాదించినా ఫలితం లేకపోయింది. మైదానాన్ని వీడుతూ సహనం కోల్పోయిన అశ్విన్, బ్యాట్?ను బలంగా తన ప్యాడ్లపై కొట్టుకున్నాడు. బౌండరీ లైన్ దగ్గరికి రాగానే గ్యాలరీలోకి గ్లోవ్‌ను విసిరికొట్టాడు. అశ్విన్ దురుసు ప్రవర్తనపై టీఎన్‌పీఎల్ తాజాగా చర్యలు తీసుకుంది. మ్యాచ్ ఫీజులో 30 శాతం జరిమానా విధించింది. ఇందులో 10 శాతం అంపైర్?పై ఆగ్రహం వ్యక్తం చేసినందుకు, 20 శాతం పరికరాలు ధ్వంసం చేసినందుకు ఫైన్ పడింది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన నికోలస్ పూరన్



వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ అంతర్జాతీయ క్రికెట్?కు వీడ్కోలు పలికాడు. కేవలం 29 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ షాక్?కు గురిచేశాడు. ఇది ఎంతో కఠినమైన నిర్ణయమని తన ఇన్‌స్టా ఖాతాలో పేర్కొన్నాడు. తనపై ఎంతో ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపాడు. విండీస్? టీమ్?లో నికోలస్ పూరన్?ను ముద్దుగా నిక్కీ పీ అని పిలుస్తుంటారు. విండీస్ తరఫున నికోలస్ పూరన్? 61- వన్డేలు, 106- టీ20లు ఆడాడు. అంతేకాదు టీ20లో విండీస్? జట్టుకు కెప్టెన్?గానూ వ్యవహరించాడు. ఈ ఐపీఎల్ సీజన్‌లో లఖ్‌నవూ తరఫున ఆడి భారీ ఇన్నింగ్స్‌లతో క్రికెట్ అభిమానులను ఆకట్టుకున్నాడు. మొత్తంగా చూసుకుంటే, నికోలస్ పూరన్ వన్డేల్లో 1,983 పరుగులు, టీ20ల్లో 2,275 పరుగులు చేశాడు. క్రికెట్ వెస్టిండీస్? నికోలస్ పూరన్?ను 'గేమ్-ఛేంజర్?' అని ప్రశంసించింది. క్రికెట్?కు, వెస్టిండీస్? జట్టుకు కోసం చేసిన అత్యుత్తమ కృషికి కృతజ్ఞతలు తెలిపింది. 'డియర్ ఫ్యాన్స్.. చాలా ఆలోచనలు, పరిశీలనల తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలని నిర్ణయించుకున్నాను. ఈ ఆట నాకెంతో ఇచ్చింది. ఇంకా ఇస్తూనే ఉంటుంది. ఈ ప్రయాణంలో ఎంతో ఆనందం, ఎన్నో మరుపురాని జ్ఞాపకాలు ఉన్నాయి. వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహించడాన్ని గర్వంగా భావిస్తున్నా. మెరూన్ జెర్సీని ధరించడం, మైదానంలో నిలబడి జాతీయ గీతం ఆలపించడం.. జట్టు కోసం సాయశక్తులా కృషి చేయడం.. ఇవన్ని నాకు ఎంత ముఖ్యమో మాటల్లో చెప్పలేను. వెస్టిండీస్ జట్టుకు సారథ్యం వహించడం ఎప్పటికీ మరిచిపోలేను. అత్యంత అరుదైన గౌరవంగా భావిస్తాను. నాపై ప్రేమను చూపించిన అభిమానులకు కృతజ్ఞతలు. కష్ట సమయాల్లో అండగా నిలిచారు. నా సక్సెస్‌ను సెలెబ్రేట్ చేసుకున్నారు. నా కుటుంబం, స్నేహితులు, నా సతీమణితో పాటు నా ఈ ప్రయాణంలో నాతో నడిచిన మీకు ధన్యవాదాలు. మీ మద్దతు, నమ్మకం నన్ను నిలబెట్టాయి. నా కెరీర్‌లో అంతర్జాతీయ అధ్యాయం ముగిసినప్పటికీ.. వెస్టిండీస్ క్రికెట్‌పై నాకున్న ప్రేమ ఎప్పటికీ చెక్కు చెదరదు. వెస్టిండీస్ జట్టు మరింత బలంగా మారడంతో పాటు అద్భుతమై విజయాలు అందుకోవాలని కోరుకుంటా.'అని నికోలస్ పూరన్ తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. నికోలస్ పూరన్ ఫ్రాంచైజీ క్రికెట్‌లో మాత్రమే ఆడనున్నాడు. 2016లో పాకిస్థాన్‌తో దుబాయ్ వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన నికోలస్ పూరన్ 106 మ్యాచ్‌లు ఆడి 2275 పరుగులు చేశాడు. ఇందులో 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 2019లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ వన్డేల్లోకి అడుగుపెట్టిన నికోలస్ పూరన్.. 61 మ్యాచ్‌ల్లో 1983 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలతో పాటు 11 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టెస్ట్ క్రికెట్ ఆడకుండానే నికోలస్ పూరన్ 9 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్ ముగిసింది. 2019 వన్డే ప్రపంచ కప్‌లో నికోలస్ పూరన్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. 9 మ్యాచ్‌ల్లో 367 పరుగులు చేసి విండీస్ తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ టోర్నీలో శ్రీలంకపై తొలి సెంచరీ సాధించిన పూరన్.. నెదర్లాండ్స్, నేపాల్‌పై మరో రెండు శతకాలు నమోదు చేశాడు. ఈ టోర్నీలో పూరన్ కనబర్చిన అత్యుత్తమ ప్రదర్శనకు ఐసీసీ రైజింగ్ స్టార్ అని పేర్కొంటూ అభినందించింది. టీ20ల్లో వెస్టిండీస్ తరఫున అత్యధిక పరుగులు (2275) సాధించిన ఆటగాడి పూరన్ నిలిచాడు. ఈ క్రమంలో అతను క్రిస్ గేల్ రికార్డును అధిగమించాడు. భారీ సిక్స్‌లు బాదడం.. తన విధ్వంసకర బ్యాటింగ్‌తో క్షణాల్లో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయడం పూరన్ నైజం. 2024 టీ20 ప్రపంచ కప్ 2024లో పూరన్ 113 మీటర్ల భారీ సిక్సర్ కొట్టాడు. నిక్కీపీ అని ముద్దుగా పిలుచుకునే పూరన్.. టీ20ల్లో వెస్టిండీస్‌కు సారథ్యం కూడా వహించాడు. జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుండగా.. పూరన్ రిటైర్మెంట్ ప్రకటించడం అభిమానులను షాక్‌కు గురి చేసింది.



# ఆర్సీబీకి కర్ణాటక హైకోర్టులో దక్కని ఊరట

బెంగళూరు చిన్నస్వామి తొక్కిసలాట కేసులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కి కర్ణాటక హైకోర్టులో ఊరట దక్కలేదు. ఈ కేసులో అరెస్ట్ అయిన ఆర్సీబీ మేనేజర్‌కు బెయిల్ ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన తీర్పును బుధవారం (జూన్ 11వ తేదీకి) రిజర్వ్ చేసింది. చిన్నస్వామి తొక్కిసలాట ఘటనపై తదుపరి విచారణ జూన్ 12న జరగనుంది. కర్ణాటక హైకోర్టు మంగళవారం నాడు (జూన్ 10న) మార్కెటింగ్ అండ్ రెవెన్యూ హెడ్ నిఖిల్ సోస్లేకు మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. జూన్ 11 వరకు రిజర్వ్ చేయాలని కోర్టు సూచించింది. జూన్ 6న పోలీసులు సోస్లేను అరెస్టు చేశారని తెలిసిందేఆర్సీబీ మార్కెటింగ్ అండ్ రెవెన్యూ హెడ్ నిఖిల్ సోస్లే తనను అరెస్ట్ చేయడంపై హైకోర్టును ఆశ్రయించారు. కానీ ఆర్సీబీ మేనేజర్ సోస్టేకు కోర్టులో ఊరట దక్కలేదు. ఇప్పుడు ఈ కేసులో తదుపరి విచారణ జూన్ 12న జరగనుంది. సోస్లే తన అరెస్టు చట్టవిరుద్ధమని మధ్యంతర బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజకీయ ఆదేశాల ద్వారా పోలీసులు ప్రభావితమై అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కర్ణాటక హైకోర్టు సోస్లేకు బెయిల్ నిరాకరించింది. %=జదీ% ఐపీఎల్ 2025 టైటిల్‌ను గెలిచింది. ఐపీఎల్ చరిత్రలో అది వారికి తొలి ఐపీఎల్ ట్రోఫీ. మరుసటి రోజు (జూన్ 4న) విన్నింగ్ సెలబ్రేషన్ చేయాలని ఆర్సీబీ నిర్ణయం తీసుకుంది. దాంతో ట్రోఫీని చూడటానికి, ఆర్సీబీ జట్టు విక్టరీ వేడుకలో భాగం కావాలనుకున్నారు. చిన్నస్వామి స్టేడియం వద్దకు ఫ్యాన్స్ పెద్ద ఎత్తున రావడంతో పోలీసులు వారిని అదుపు చేయడానికి లాఠీఛార్జ్ చేశారు. ఈ క్రమంలో స్టేడియం వ్ద తొక్కిసలాట జరగడంతో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలలో భాగంగా పలువురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసింది. తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షలు ఇస్తామని కర్ణాటక ప్రభుత్వం ప్రకటించింది. అయితే నష్టపరిహారం పెంచారు. రాష్ట్ర ప్రభుత్వం మరణించిన వారికి రూ. 25 లక్షలు నష్టపరిహారంగా అందజేస్తుంది. ఫ్రాంచైజీ %=జదీ% కూడా మరణించిన వారికి రూ. 10 లక్షలు ఇవ్వాలని ప్రకటించింది.

# ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్ జాబితాలో ధోనికి చోటు

మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని ప్రతిష్టాత్మక ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లోకి చేరాడు, ఇది అతని అద్భుతమైన క్రికెట్ కెరీర్‌లో మరో అద్భుతమైన అధ్యాయాన్ని సూచిస్తుంది. ఈ సంవత్సరం ఈ హోదా అందుకున్న ఏడుగురు క్రికెటర్లలో ఎంఎస్ ధోని కూడా ఉన్నారని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సోమవారం ప్రకటించింది. వీరిలో మాథ్యూ హెడెన్ (ఆస్ట్రేలియా), హషీమ్ ఆమ్లా (దక్షిణాఫ్రికా) వంటి గొప్పవారు ఉన్నారు. ఈ గౌరవం అందుకున్న తర్వాత ఎంఎస్ ధోని మాట్లాడుతూ, "ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ తరాల క్రికెటర్ల సహకారాన్ని గుర్తించే ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్‌లో నా పేరు రావడం గౌరవంగా ఉంది. అలాంటి ఆల్ టైమ్ గ్రేట్స్‌తోపాటు నా పేరును చూడటం అద్భుతమైన అనుభూతి. " అని ధోని అన్నారు . ఒత్తిడిలో ధోని సహనం, సాటిలేని నైపుణ్యాలతోపాటు, చిన్న ఫార్మాట్లలో అతని మార్గదర్శక నైపుణ్యాలతో, ఎంఎస్ ధోని ఆటలో గొప్ప ఫినిషర్లు, నాయకులు, వికెట్ కీపర్లలో ఒకరిగా పేరు పొందారని చెప్పుకొచ్చింది. అటువంటి పరిస్థితిలో, ఐసీసీ క్రికెట్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చేర్చడం ద్వారా అతన్ని గౌరవించింది. "భారతదేశం తరఫున ధోని 17,266 అంతర్జాతీయ పరుగులు, 829 వికెట్లు(వికెట్ల వెనకాల), వివిధ ఫార్మాట్లలో 538 మ్యాచ్‌ల గణాంకాలు అతని ప్రతిభను మాత్రమే కాకుండా అసాధారణమైన స్థిరత్వం, ఫిట్‌నెస్‌ను ప్రతిబింబిస్తాయి" అని ఐసిసి ఒక ప్రకటనలో తెలిపింది. భారత క్రికెట్ సంధి దశలో ఉన్నప్పుడు అద్భుతమైన కెప్టెన్ గా రాణించడాని ఐసీసీ కొనియాడింది. ముఖ్యంగా 2004లో అరంగేట్రం చేసిన ధోనీ.. తన రాకను ప్రపంచానికి చాటాడు. ఆ తర్వాత 2007 వన్డే ప్రపంచకప్ లీగ్ దశలో భారత్ ఇంటిముఖం పట్టడంతో తీవ్రమైన నిరాశ స్థితిలో ఉన్నప్పుడు ధోనీ టీ20 జట్టు పగ్గాలు చేపట్టాడు. తొలిసారిగా నిర్వహించిన ఆ టోర్నీలో అద్భుత ప్రదర్శనతో టైటిల్ ను భారత్ నెగ్గింది. 1983లో వన్డే ప్రపంచకప్ గెలిచాక, మళ్లీ 28 ఏళ్ల తర్వాత టీమిండియా ఆ ట్రోఫీని ధోనీ సారథ్యంలోనే గెలుచుకుంది. ఆ తర్వాత రెండేళ్లకు 2013 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ధోనీ సారథ్యంలో ఎంతోమంది మెరికల్లాంటి క్రికెటర్లు వెలుగులోకి వచ్చారు. రోహిత్ శర్మ, ఆర్పీ సింగ్, రాబిన్ ఉతప్ప, దినేశ్ కార్తీక్ లాంటి వాళ్లు సత్తా చాటారు. ఇక 2019లో అంతర్జాతీయ కెరీర్ కు వీడ్కోలు ప్రకటించాక, ప్రస్తుతం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు.



# నా జిడ్డు బ్యాటింగ్ వల్లే పంజాబ్‌కు ఓటమి

## • యువ బ్యాటర్ నెహాల్ వధేరా

ఐపీఎల్ 2025 ఫైనల్లో పంజాబ్ కింగ్స్ ఓటమికి తన బ్యాటింగ్ వైఫల్యమే ప్రధాన కారణమని యువ బ్యాటర్ నెహాల్ వధేరా అన్నాడు. తాను ఇంకాస్త మెరుగ్గా ఆడి ఉంటే పంజాబ్ విజయం సాధించేదని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన పంజాబ్ కింగ్స్.. 11 ఏళ్ల తర్వాత ఫైనల్ చేరింది. కానీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్లో 6 పరుగుల తేడాతో ఓటమిపాలై తృటిలో టైటిల్ చేజార్చుకుంది. 191 పరుగుల లక్ష్యచేధనలో 18 బంతులాడిన నెహాల్ వధేరా 15 పరుగులు మాత్రమే చేసి వెనుదిరిగాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్(1) కూడా తీవ్రంగా నిరాశపర్చాడు. దాంతో శశాంక్ సింగ్(30 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 61) ఒంటరి పోరాటం చేసినా ఫలితం దక్కలేదు. తాజాగా ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఫైనల్ మ్యాచ్‌పై స్పందించిన నెహాల్ వధేరా.. తమ ఓటమికి పిచ్ కండిషన్స్‌ను సాకుగా చూపించలేనని స్పష్టం చేశాడు. కొన్ని రోజులు మన ఆటకు అనుకూలించవు. ఆ రోజు కూడా నాకు కలిసి రాలేదు. ఇందుకు నాకు ఎలాంటి పశ్చాతాపం లేదు. వికెట్లు పడుతున్నా.. ఆటను చివరి వరకు తీసుకెళ్లే ప్రయత్నం చేశాను. కానీ నేను ఇంకొంచెం వేగంగా ఆడాల్సింది. ఈ ఓటమి ద్వారా నేను నేర్చుకున్న విషయం ఇదే. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితుల్లో వేగంగా ఆడే ప్రయత్నం చేస్తాను. రెండో మ్యాచ్‌లోనే నాకు ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడే అవకాశం దక్కుతుందని అస్సలు ఊహించలేదు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మాల్దీవులకి గ్లోబల్ బ్రాండ్

## అంబాసిడర్‌గా ఎంపికైన కత్రినా కైఫ్




పర్యాటకులకి మాల్దీవ్స్ ఎంతటి ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తుందనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. నీలి రంగు సముద్రం చూస్తుంటేనే మనసు పులకరించిపోతుంది. అయితే మాల్దీవ్స్ జీవితంలో ఒక్కసారైన చూడాలని చాలా మందికి కల ఉంటుంది. ఆ కలని కొందరు సాకారం చేసుకుంటున్నారు. అయితే ఇప్పుడు మాల్దీవులకి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా కత్రినా కైఫ్ ఎంపికయింది. మాల్దీవులను ప్రముఖ పర్యాటక గమ్యంగా పరిచయం చేయడంలో భాగంగా కత్రినాని అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్టు మాల్దీవుల టూరిజం ప్రమోషన్ సంస్థ అయిన మాల్దీవ్స్ మార్కెటింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ కార్పొరేషన్ (%వీపీ=జ%) తాజాగా ప్రకటించింది. కత్రినా కైఫ్ రాయబారిగా ఎంపిక కావడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ.. మాల్దీవులు అనేవి సహజసిద్ధమైన అందం, ఎంతో ప్రశాంతంగా ఉండే ప్రదేశం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పర్యాటకులని పెంచేందుకు, వారికి అత్యుత్తమ అనుభవాలను అందించేందుకు నా వంతు కృషి చేస్తానని కత్రినా స్పష్టం చేశారు. మరోవైపు, మాల్దీవ్స్ రాజకీయంగా కూడా భారత్ సంబంధాలు మెరుగుపరచుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తుంది. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముఇజ్జు ఇచ్చిన ఆహ్వానానికి సానుకూలంగా స్పందించిన , భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై నెలలో మాల్దీవులకు వెళ్లే అవకాశముందంటూ నెట్టింట ప్రచారం జరుగుతుంది. ఇదే నిజమైతే ముఇజ్జు అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధాని మోదీ మొదటి పర్యటన అవుతుంది. కత్రినా కైఫ్ గ్లోబల్ అంబాసడర్‌గా, మరోవైపు ప్రధాని మోదీ పర్యటన ..ఈ రెండు సంఘటనలూ మాల్దీవులను ఒక ప్రపంచ చేయడం ఖాయం అని నెటిజన్స్ అంటున్నారు. కాగా, ఆ మధ్య ప్రధాని మోదీపై మాల్దీవులకు చెందిన ముగ్గురు మంత్రులు మరియం షియూనా, మాల్షా షరీఫ్, మజూమ్ మాజిద్.. చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన తర్వాత భారతీయులంతా మాల్దీవులను బహిష్కరించారు. ఈ క్రమంలో భారతీయులని ఆకర్షించే ప్రయత్నం చేస్తుంది. అందుకే కత్రినాని అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్టు తెలుస్తుంది.


# ‘ది ఢిల్లీ ఫైల్స్’కి బదులుగా ‘ది బెంగాల్ ఫైల్స్’

## సినిమా టైటిల్ మార్చిన దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి




ది కశ్మీర్ ఫైల్స్’, ‘ది తాష్కెంట్ ఫైల్స్’ వంటి సంచలన చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి తన తదుపరి చిత్రం ‘ది ఢిల్లీ ఫైల్స్’ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను ‘ది కశ్మీర్ ఫైల్స్’ నిర్మించిన టాలీవుడ్ బ్యానర్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 5 2025న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ చిత్ర టైటిల్‌పై సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఈ సినిమా టైటిల్‌ను ‘ది ఢిల్లీ ఫైల్స్ నుంచి ‘ది బెంగాల్ ఫైల్స్: రైట్ టు లైఫ్ అని మార్చినట్లుగా ప్రకటించాడు. దీంతో ఈ చిత్రం ది బెంగాల్ ఫైల్స్ అంటూ ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా టీజర్‌ను జూన్ 12న విడుదల చేయనున్నారు అభిషేక్ అగర్వాల్, పల్లవి జోషి సహనిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, గోవింద్ నామ్‌దేవ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రం అగ్నిహోత్రి ‘ఫైల్స్’ ట్రయాలజీలో మూడవ భాగం, దీనిలో ‘ది తాష్కెంట్ ఫైల్స్’ (2019) మరియు ‘ది కశ్మీర్ ఫైల్స్’ (2022) కూడా ఉన్నాయి.

# మళ్లీ తెరపైకి షారుఖ్ ఖాన్ సుకుమార్ కాంబో



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ మరోసారి సౌత్ దర్శకుడితో చేతులు కలపబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. పుష్ప ది రూల్ సినిమాతో నేషన్ వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్న దర్శకుడు సుకుమార్ తో కలిసి షారుఖ్ తన తదుపరి ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు చాలా రోజులుగా వార్తలు ప్రచారంలో ఉన్నాయి. అయితే ఈ కాంబో మళ్లీ తెరపైకి రాగా.. ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మించబోతుందని వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా బడ్జెట్ దాదాపు రూ.200 నుంచి రూ.300 కోట్లు ఉండబోతుందని సమాచారం. అలాగే ఈ సినిమాకు షారుఖ్‌తో పాటు సుకుమార్ భారీ పారితోషికం ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఇప్పటివరకు ఈ మెగా ప్రాజెక్ట్‌పై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. షారుఖ్ ఖాన్ ప్రస్తుతం తన ‘కింగ్’, ‘పఠాన్ 2’ వంటి ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. సుకుమార్ కూడా ప్రస్తుతం తన తర్వాతి ప్రాజెక్ట్ కోసం సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# పెద్ది’ సినిమా షూటింగ్ నుంచి లీకైన కేక్ కటింగ్ ఫొటో!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న ‘పెద్ది’ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ భారీ సెట్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఈ షెడ్యూల్‌లో భాగంగా భారీ పోరాట సన్నివేశాలతో పాటు, చిత్రంలోని ముఖ్య తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. ఇదిలావుంటే, తాజాగా ఈ మూవీ సెట్స్ నుంచి ఒక ఫోటో బయటకు వచ్చింది. ‘పెద్ది’ చిత్రయూనిట్‌లోని ఒక సభ్యుడి పుట్టినరోజు సందర్భంగా టీమ్ సభ్యులు అతడి బర్త్‌డేని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేశారు. రామ్ చరణ్‌తో పాటు జాన్వీ కపూర్ దగ్గరుండి అతడితో కేక్ కట్ చేయించారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండగా, రత్నవేలు సినిమాటోగ్రఫీ, కొల్లా అవినాష్ ఆర్ట్ డైరెక్షన్, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జగపతిబాబు, దివ్యేందు భట్టాచార్య వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

# పవన్ కళ్యాణ్, బాలయ్య మధ్య బిగ్ ఫైట్

## నటసింహం బర్త్‌డే రోజు పవర్ స్టార్ ఆసక్తికర ట్వీట్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, నందమూరి నటసింహం బాలయ్య ప్రస్తుతం సినిమాలతో పాటు రాజకీయాలలో యాక్టివ్‌గా ఉన్నారు. ఈ ఇద్దరు హీరోలు 2025లో బిగ్గెస్ట్ వార్‌కి తెరలేపనున్నట్టు అర్థమవుతుంది. దసరా పండుగని టార్గెట్ చేసుకొని ఈ ఇద్దరు హీరోలు పోటీ పడేందుకు సిద్ధమైనట్టు తెలుస్తుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఓజీ చిత్రానికి సుజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో ప్రియాంక అరుళ్ మోహన్ కథనాయికగా నటిస్తుండగా, శ్రియా రెడ్డి కీలక పాత్రను పోషిస్తుంది. ఈ చిత్రానికి తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. డివివి ఎంటర్‌టైన్మెంట్స్ పై దానయ్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మూవీ షూటింగ్ పూర్తైనట్టు తెలుస్తుండగా, ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు మేకర్స్ పోస్టర్ ద్వారా తెలియజేశారు. మరోవైపు అఖండ చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతున్న అఖండ 2 చిత్రంతో బాలయ్య సందడి చేసేందుకు సిద్ధమయ్యారు. బాలయ్య, బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రూపొందుతున్న అఖండ 2 జరుపుకుంటుంది. ఇందులో సంయుక్త హీరోయిన్‌గా నటిస్తోంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపిచంద్ ఆచంటలు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా నందమూరి తేజస్విని సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి కూడా తమన్ సంగీతాన్ని అందిస్తున్నాడు. రీసెంట్‌గా చిత్ర టీజర్ విడుదల చేస్తూ మూవీని సెప్టెంబర్ 25న విడుదల చేయబోతున్నట్టు ప్రకటించారు. ఈ రెండు సినిమాలు కూడా దసరా హాలీడేస్‌ను క్యాష్ చేసుకోవాలని భావించి ఒకే రోజు విడుదల కాబోతున్నాయి. దీంతో పవన్ , బాలయ్య సినిమాల మధ్య బిగ్ ఫైట్ అయితే ఉంటుంది. ఇక ఈ రోజు బాలయ్య బర్త్ డే సందర్భంగా పవన్ కళ్యాణ్ తన సోషల్ మీడియా ద్వారా విషెస్ చెప్పడం ప్రాధాన్యత సంతరించుకుంది. శతాధిక చిత్రాల కథానాయకుడు, హిందూపురం శాసన సభ్యులు, నందమూరి బాలకృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు. చారిత్రక, జానపద, పౌరాణిక పాత్రలు పోషించి మెప్పు పొందిన కథానాయకుడు. ప్రజాల జీవితంలో భాగంగా హిందూపురం ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం, సుఖ సంతోషాలు అందించాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను అని పవన్ తన ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఈ పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది.

# యోగా.. ప్రపంచానికి భారత్ ఇచ్చిన పెద్ద గిఫ్ట్




యోగానుఉద్దేశించి అగ్ర కథానాయకుడు చిరంజీవి తన అభిప్రాయాన్ని తెలిపారు. ప్రపంచానికి భారత్ ఇచ్చిన బహుమతి అని ఆయన అన్నారు. జూన్ 21న యోగా దినోత్సవాన్ని అందరూ కలిసి సెలబ్రేట్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. దీని గురించి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. “ఫోకస్ వల్ల ఫిట్‌నెస్ పెరుగుతుంది. యోగా చేస్తే ఈ రెండూ వస్తాయి. యెగా డేను సెలబ్రేట్ చేసుకుందాం.. ప్రపంచానికి మన దేశం ఇచ్చిన బహుమతి యోగా. సరిహద్దులు దాటి దీన్ని సెలబ్రేట్ చేసుకుందాం” అని ట్వీట్‌లో పేర్కొన్నారు. యోగాకు మరింత ప్రాచుర్యం కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ యోగా మాసోత్సవాలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాల్లో యోగా డేను నిర్వహిస్తున్నారు. దీనిపై ప్రధాని మోదీ కూడా హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో యోగా దినోత్సవంపై ప్రజల్లో ఉత్సాహాన్ని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని, ఏపీ ప్రజలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. జూన్ 21న ఏపీలో యోగా దినోత్సవం నిర్వహించుకునేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

# ఓటీటీలోకి సంతానం హారర్ కామెడీ..స్ట్రీమింగ్ ఎక్కడంటే!




ఎ ప్రముఖ తమిళ నటుడు సంతానం నటించిన హారర్ కామెడీ చిత్రం ‘డీడీ నెక్ట్స్ లెవెల్’. తమిళ హారర్ కామెడీ ఫ్రాంచైజీ డీడీ నుంచి వచ్చిన నాలుగో చిత్రమిది. ఈ సినిమాకు ఎస్. ప్రేమ్ ఆనంద్ దర్శకత్వం వహించగా.. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్, ది షో పీపుల్ బ్యానర్‌లపై వెంకట్ బోయనపల్లి, ఆర్య సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. సంతానంతో పాటు గౌతం వాసుదేవ్ మీనన్, సెల్వరాఘవన్, నిజల్గల్ రవి, గీతికా తివారీ, మొట్ట రాజేంద్రన్, యషికా ఆనంద్, కస్తూరి శంకర్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. మే 16న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఇదే చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక జీ5లో తెలుగులో జూన్ 13 నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది. ఈ సినిమా కథ కృష్ణమూర్తి (సంతానం) అనే సినీ విమర్శకుడు, యూట్యూబర్ చుట్టూ తిరుగుతుంది. తన జెన్యూన్ రివ్యూలతో కృష్ణమూర్తి యూట్యూబ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకోవడంతో పాటు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంటాడు. అయితే ఒకరోజు కృష్ణమూర్తికి హిచ్‌కాక్ ఇరుదరాజ్ (సెల్వరాఘవన్) అనే దర్శకుడు తీసిన ‘డీడీ నెక్ట్స్ లెవెల్’ అనే సినిమా స్క్రీనింగ్‌కు హాజరుకావాలని ప్రత్యేక ఆహ్వానం వస్తుంది. దీంతో అతను తన కుటుంబంతో కలిసి ఆ సినిమా చూడడానికి వెళ్తాడు. అయితే తాను వెళ్లింది ఒక దెయ్యాల థియేటర్ అని, అక్కడికి వెళ్తే బయటకు రావడం అసాధ్యమని కృష్ణమూర్తికి తెలుస్తుంది. ఎ ప్రముఖ తమిళ నటుడు సంతానం నటించిన హారర్ కామెడీ చిత్రం ‘డీడీ నెక్ట్స్ లెవెల్’. తమిళ హారర్ కామెడీ ఫ్రాంచైజీ డీడీ నుంచి వచ్చిన నాలుగో చిత్రమిది. గతంలో తాను రివ్యూ ఇచ్చిన ఒక సినిమా నిర్మాత తనపై పగ తీర్చుకోవడానికే ఇలా చేశాడని గ్రహిస్తాడు. దీంతో ఆ థియేటర్ నుంచి ఎలాగైనా బయటపడాలని కృష్ణమూర్తి ప్రయత్నిస్తాడు. అయితే ఆ థియేటర్ నుంచి కృష్ణమూర్తి ఎలా బయటపడ్డాడు. అసలు కృష్ణమూర్తిని టార్గెట్ చేసిందేవరు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిం

# మరింత వెనక్కి దేవరకొండ సినిమా!




ఇవాళ భారీ తెలుగు సినిమాలన్నీ విఎఫ్ఎక్స్‌మీదనే ఎక్కువగా డిపెండ్ అవుతున్నాయి. ఆ వర్క్ కాస్తంత ఆలస్యమైనా... పోస్ట్ ప్రొడక్షన్ లో ఊహకందని జాప్యం ఏర్పడుతోంది. దాంతో సినిమాలను ముందు ప్రకటించిన తేదీకి విడుదల చేయలేని నిస్సహాయ స్థితిలోకి నిర్మాతలు జారిపోతున్నారు. పవన్ కళ్యాణ్ (%ఖ్రుఋఅ కారణంగానే ‘హరిహర వీరమల్లు’ సినిమా పూర్తి కావడం లేట్ అయ్యిందన్నది వాస్తవం. అయితే... పవన్ కళ్యాణ్ డేట్స్ ఇచ్చి, షూటింగ్ పూర్తి చేసినా... విడుదల మరోసారి వాయిదా పడింది. ఇప్పుడు దానికి కారణం సకాలంలో కాని వీఎఫ్ఎక్స్ పనులు. జూన్ 12న జనం ముందుకు రావాల్సిన ఈ మూవీ ఇప్పుడు వాయిదా పడింది. ఎప్పుడు వస్తోందో మేకర్స్ ఇంకా చెప్పలేకపోతున్నారు. ఇదిలా ఉంటే... విఎఫ్ఎక్స్ కారణంగానే పలుమార్లు వాయిదా పడిన ‘కన్నప్ప’సినిమా ఎట్టకేలకు ఈ నెల 27న విడుదల అవుతోంది. అలానే అనేక సార్లు పోస్ట్ పోన్ అయిన నితిన్ ‘తమ్ముడు’ సినిమాను జూలై 4న విడుదల చేస్తున్నారు. నిజానికి ఇదే తేదీన విజయ్ దేవరకొండ ‘కింగ్ డమ్’ సైతం రావాల్సి ఉంది. కానీ ఇప్పుడు ఆ తేదీన అది రావడం లేదని, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చాలా బాలెన్స్ ఉందని తెలుస్తోంది. ఇప్పటి నుండి నాన్ స్టాప్ గా టీమ్ వర్క్ చేస్తే... జూలై 25న ఈ సినిమాను విడుదల చేసే ఆస్కారం ఉందట. మొదట్లో జూలై 24న చిరంజీవి ‘విశ్వంభర’ విడుదల కావచ్చుననే వార్తలు వచ్చాయి. కానీ ఆ సినిమా విఎఫ్ఎక్స్ కూడా ఆశించిన స్థాయిలో రాకపోవడంతో మళ్ళీ చేస్తున్నారు. సో... అవి ఒక కొలిక్కి వచ్చే వరకూ ‘విశ్వంభర’ రిలీజ్ డేట్ గురించి ఆలోచించవద్దని చిరంజీవే స్వయంగా చెప్పాడని అంటున్నారు. దాంతో జూలై 25వ తేదీ స్లాట్ దాదాపుగా ఖాళీ ఉన్నట్టే! కేవలం హొంబలే ఫిల్మ్స్ ‘మహావతార్ నరసింహా’ అనే పాన్ ఇండియా మూవీ మాత్రం ఆ రోజున వస్తుందని

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861